

ఆంధ్ర సచిత్ర
19-7-68

బలము మరియు శక్తి కోసం — బోర్న్‌విటా!



3276A-TL

బోర్న్‌విటా రుచి సాటిలేనిది..




ఇందుకు కిటుకు — కోకో!

కోకో, పాలు, పంచదార మరియు మాల్ట్‌తో నిర్దేశితమైన పద్ధతి ప్రకారం మిశ్రణము చేసిన ఫలితము అధిక శక్తి నిచ్చే పానీయము-బోర్న్‌విటా! బోర్న్‌విటాను వేడి పాలలో కలపండి. ఈ రుచికరమైన పానీయము వలన శక్తి మరియు బలము పొందండి.

బలము, శక్తి మరియు రుచి కోసం

క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా


తప్పక చూడండి!
జయంతి పిక్చర్స్
భాగ్యచక్రము
దర్శకత్వం.. కె. వి. రెడ్డి. (B.Sc.-HONS) నిర్మాత పి. యస్. రెడ్డి. BAR-AT-LAW
VIJAYA



ఇక బిన్నీ ప్రతిపాదన
వైకింగ్ & వైకౌంట్

-రెండు విశిష్టకరమగు సున్నితమైన టస్సూరులు

'బిన్నీ - దేశంలో సున్నితమైన సూటింగులను తయారుచేయువారు ఇప్పుడు వైకింగ్ & వైకౌంట్‌ను ప్రతిపాదిస్తున్నారు - ఇవి వారి అజేయమైన టస్సూరు శ్రేణికి చేరిన మడతలుపోని అంటీక్రీజ్ ఫినిష్ 'బకోలిన్' జత.

వైకింగ్ తెలుపుచేసినదేగాక అందమైన వర్ణ శ్రేణిలోకూడా లభిస్తుంది.

వైకౌంట్ ప్రత్యేకంగా వేయబడ్డ రిబ్డ్ డిజైన్. ఆకర్షవంతమైన విస్తృత వర్ణశ్రేణిలో లభిస్తుంది.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS

ఈ 'సైన్ బోర్డు'ను ప్రదర్శించే బిన్నీ అధికారపు స్టాకిస్టుల వద్ద నుంచి మీ అవసరాలు తెప్పించుకోండి.

బిన్నీ - బట్టలకు పెట్టినది పేరు

BY/4616

ఉత్తరాలు వ్రాసేవారికి మనవి: ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒకవయిపునవే వ్రాసి ఉండాలి రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే రాయాలి. 'వీలయినంత దాకా ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

ఉత్తరాలు

కథలు

ది 5—7—68 సంచికలో ప్రచురితమైన కథ 'మరళ్ళరాని కథ'లోని అమ్మాయి పేరు "పద్మ". కథలో రెండుచోట్ల 'సునీత'గా పొరపాటున ప్రచురణ అయింది. సహృదయ పాఠకులు గ్రహించ కోర్తాము.

—విజయమారుతి (మచిలీపట్టణం).

సీరియల్స్

'హృదయవిగిర్చింది' సీరియల్ చాలా బాగుంది. కాని చాలా తొందరగా ముగిసినందుకు విచారిస్తున్నాను. 'చీకటికడుపున కాంతి' సీరియల్ కూడా త్వరలో ముగిసినందుకు చింతిస్తున్నాము. కథలు కూడా చాలా బాగుంటున్నవి. కొత్త సీరియల్స్ 'మొగలిపొదలు', 'రాగమయి' కూడా చాలా బాగున్నాయి.

సి. జానకి (రాజమండ్రి).

* * *

21—6—1968 పత్రిక ముఖచిత్రం ఎంతో ఆనందాన్ని కల్గించేస్తుంది. మ్యాడర్నీలేఖ చక్కగా యుంది. "రాగమయి" సీరియల్ ఎంతో పట్టుగా గంభీరంగా సాగుతుంది. "భానుమతి" లాటి యువతి భార్యగా లభించటం నిజంగా కృష్ణమోహన్ అదృష్టం. అసూయ కల్గుతోంది.

సుధాకర్, (వెంకటాపురం).

* * *

ఈవారం 5—7—68 సంచికపై ముఖచిత్రం (రమాప్రభ) ఎంతో ఆకర్షణీయంగా యున్నది. "రాగమయి" సీరియల్ ఈవారం ఎంతో బాగుంది. భానుమతికి అన్యాయం జరిగిందేమో అని సీరియల్ చదివిన మొదట్లో ఎంతో బాధ వద్దాను. కృష్ణమోహన్‌కు మరల చూపు రావటంతో సీరియల్ సంతృప్తికరంగా వున్నది. ఇక ముందు ఏమిజరుగుతుందో అని పత్రిక కోసం ఎదురు చూస్తూవున్నాను.

శ్రీమతి కె. వి. యస్. విమలా శ్రీనివాస్, (న్యూఢిల్లీ)

కార్టూన్

5—7—68 సంచికలోని 31వ పేజీలో జయదేవ్‌గారి కార్టూన్ చాలా విమర్శనాత్మకంగా ఉన్నది. జయదేవ్ గారిదృష్టిలో "పద్మశ్రీ"బిరుదు కూరగాయల్లా చౌగ్గా దొరికేవనా? ఒకానొక ప్రత్యేక వైపుణ్యంలో ఆరితేరినవారికి ఇచ్చే "పద్మశ్రీ" బిరుదుపై ఇటువంటి కార్టూన్ వేయటం నా దృష్టిలో ఉచితంకాదు.

రాయప్రోలు నరసింహమూర్తి (కాకినాడ)

పాఠకులకు మనవి

కొన్ని అనివార్య కారణాలవల్ల ఈవారం 'మీరు పుట్టిన ఇంగ్లీషుతేదీ ననుసరించి మీ స్వభావం? మీ మిత్రులు' ప్రచురించ లేక పోతున్నాము. —సం॥

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 19—7—'68

కీలకనామ సం॥ ఆషాఢ మాసం బహుళ నవమి

సంపుటము: 60 సంచిక: 46

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'ముత్యాలకొలువు'లో జయంతి.



మావో మనిషి
మధ్యప్రదేశ్ రాజకీయాలు
నీ అదుపాజ్ఞల్లో ఉండి అలసిపోయాను
జి. యన్. సింగ్
రాజమాత
నాక్-అవుట్
డెంకానాల్ ఉపఎన్నికలలో పాఠం
పదవీ వ్యామోహం విడిచి పార్టీ బలాన్ని కాపాడండి!

పరిస్థితులనిపట్టి విధానాలు సవరించటం అవసరం

అధికారం పోయినతర్వాత ఎందరో కాంగ్రెసువారికి జ్ఞానోదయం అవుతుంది. దేశ ఉద్యోగం, కొంతకాలం తాత్కాలిక ప్రధానమంత్రి పదవి తర్వాత లాలాగుల్జారీ లాల్ నందాకి కాంగ్రెసుపార్టీలో డబ్బున్న వారి సంఖ్య అధికం అని తెలిసి వచ్చింది. మళ్ళీ ఈ లాలాగారే, తాము ఆంతరంగిక వ్యవహారాల మంత్రిగా ఉన్నప్పుడు, బాబూ సత్యనారాయణ సిన్హాతో కలకత్తాకి పరిగెత్తి వెళ్ళారు—శ్రీ టి. టి. కృష్ణమాచారి (అప్పటి ఆర్థికమంత్రి)గారి విధానాలనిచూసి భయపడ నక్కరలేదని 'పెద్ద వ్యాపార' వర్గాలవారికి అభయం ఇవ్వటానికి.

ఉద్యోగం లేకుండాఉన్న పండిత కె. డి. మాలవీయాగారికి తాము ఒకప్పుడు నడిపిన పెట్రోలియమ్, కెమికల్స్ శాఖ పని ఏ మాత్రం బాగా లేదని తెలిసింది.

హెచ్చరికలు

శ్రీ టి ఎస్. సింగ్ ఉద్యోగం పోవటానికి వారి నియోజక వర్గమే కారణం; ఆయన ప్రస్తుతం విదేశ ప్రమాదాలని గురించి ప్రజలకీ, ప్రభుత్వానికీ హెచ్చరికలు ఇస్తున్నారు ఈ విదేశ ప్రమాదాలు క్రమంగా మనదేశాన్ని శక్తిరహితం చేస్తున్నాయిట. ఆయన మొదట ప్లానింగ్ కమిషన్‌లో పారిశ్రామిక సభ్యులుగా పనిచేశారు. తర్వాత కేంద్రమంత్రిగా పనిచేశారు. ఈ కాలంలో తాము ఈ ప్రమాదాలని ఎంత గానో అరికట్టారు?

ఆగస్టు 15, 1947 తర్వాత ఈ దేశంలో బయలుదేరిన ఋషి కీ. శే. లాల్ బహదూర్ శాస్త్రి ఒకరేనని ఆయన అంటున్నారు. తాష్కెంట్ ఒప్పందం ఫలితాలు ఎలా ఉంటాయో భవిష్యత్తే చెప్పగలదు.

పారిశ్రామిక విధాన తీర్మానం మను ధర్మ శాస్త్రంలోని వున్నట్లు మాట్లాడుతారు శ్రీ సింగ్. దానిని శాశ్వతంగా అలాగే ఉంచెయ్యాలన్న మాట. ఉదాహరణకి ఎరువులసంగతి తీసుకోండి. భారత దేశంలో ఎప్పుడూ రసాయనికమయిన ఎరువులు ఉండేవా ఏమిటి? అంతా ఈ బ్రిటిషు దుష్టులు చేసిన పనికదా! లేకపోతే సింద్రీ ఎరువుల కర్మాగారాన్ని మన తలమీద ఎందుకు రుద్దుతారు? ఇది బొగ్గుమీద ఆధారపడే ఫాక్టరీ.

కోర్బా, కొత్తగూడెం కర్మాగారాలు కూడా బొగ్గుమీద ఆధారపడేవే. భారత దేశానికి ఎక్కువఖర్చులయ్యే ఎరువు ఫాక్టరీలు కావాలంటే ఎవరు కాదంటారు?

శ్రీ సింగ్ ఆర్థిక విధానం గురించే కాదు, భద్రతనిగురించి కూడా మాట్లాడ గలరు. వెయ్యవలసిన ఎత్తులను గురించి చెప్పగలరు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సృష్టించిన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని మార్చటమే తప్పు, రేవులవద్ద తొందరపడి ముఖ్యమయిన ఎరువు ఫాక్టరీలు కట్టటం అంతకన్నా తప్పు వాటికి ఎన్నో ఏళ్ళు దిగుమతి అయిన సరుకు కావాలి కదా! సముద్ర తీరాలవద్ద కట్టిన ఎరువు ఫాక్టరీలు దురాక్రమణదారుల చేతులలో పడటం తేలిక అని మనం గుర్తు ఉంచుకోనటం మంచిది, అన్నారు ఆయన.

అణుపరిశోధన కేంద్రం

సరే బాగానే ఉంది. భారతదేశం నిర్మించిన అణు పరిశోధన కేంద్రం ఎక్కడ వుంది? బొంబాయి అనే సముద్ర తీరం మీద ఉన్న నగరం దగ్గరే కదా? అదీ కాక, ఎరువు కర్మాగారాలు నూనె పరిశుద్ధి కర్మాగారాలకన్నా ఎక్కువ దెబ్బతింటాయా? పెట్రోలు నూనె కర్మాగారాలలో పెద్దవి రెండూ బొంబాయివద్దా, మరొకటి విశాఖపట్నం వద్దా, కట్టబోతున్న — కడుతున్న మరి రెండు కొచ్చిన్, మద్రాసులలో ఉన్నట్లు వింటాము. హాల్దియా కూడా రేవుపట్నమే. అక్కడా ఒక పరిశుద్ధి కర్మాగారం కడుతున్నారుట. భారతదేశం నావిక దళ స్థావరాలు ఎక్కడ వున్నాయి? వీటిని నయినిటాల్ సరస్సుదగ్గర కట్టడం తేలిక కాదు కాబట్టి సముద్రతీరంవద్ద ఉన్నాయి.

కమ్యూనిస్టు వర్గాలవారు భారత దేశం ప్రియమిత్రులు. శ్రీ సింగ్ వారిని విదేశీయులుగా పరిగణించరు. అందుకనే సున్మతి కర్మాగారం వద్ద రుమానియన్లు; బరవుని కోయాలీ, బొకారో, రాంచీ, డూన్ లోయలలో రష్యన్లు ఉండటం ఆయనకి ప్రమాదకరంగా తోచలేదు.

రుమేనియన్ల బదిలీ

అయితే, 1962 చెయినా దురాక్రమణ సందర్భంలో, మన ప్రభుత్వంవారు రుమానియన్లని అస్సాం ప్రాంతం నుంచి బదిలీ చేశారు. ఎందుకో?

మరొక ఆహ్లాదకరమయిన వార్త: రష్యన్లు ఇప్పుడు పారిశ్రామిక ప్రాంతాలలో బాగా స్థిరపడిపోయారు. అక్కడి కార్మికుల విద్యా వికాసానికి బాగా తోడ్పడుతున్నారు. 1961 లో మన 'చెయినా — భాయిల' లాగే వారు చక్కగా హిందీలో మాట్లాడుతారు.

1857 దాకా బ్రిటిషువారు హిందీ—రష్యా భాయిలని మించిపోయేట్లు ప్రవర్తించేవారు. నేలమీద కూర్చునేవారు, హుక్కాలు కాల్చేవారు, జనానాని పరదాలో ఉంచేవారు, తలపాగాలు చుట్టేవారు—కొందరు బ్రిటిషు పెద్దమనుషులు మనని జయించగానే 'తెల్లదొరలు' అయిపోయారు. హిందీ-రష్యా భాయిలు ప్రస్తుతం విచ్చేసిన మొదటి మెట్టుమీద ఉన్నారు. త్రిమూర్తులు ముగ్గురూ — శ్రీమతి గాంధీ, రాజా దినేష్‌సింగ్, మియాన్ ఫక్రుద్దీన్ అలీ మహమ్మద్‌లు వారి పక్షం ఉండటంతో రష్యన్లు అందరికీ మంచివారే.

మనం ఇప్పుడు ఆలోచించవలసిన విషయం — అక్కడా ఇక్కడా వున్న కొందరు అమెరికన్లు మనకి ఎక్కువ ప్రమాదమా, మన పారిశ్రామికప్రాంతాలలో బాగా పాతుకు

పోయిన కమ్యూనిస్టు పర్గాలవారు ఎక్కువ ప్రమాదమా ? అంతేకాదు. ఇక్కడ ఉండే అమెరికన్, బ్రిటిషు, ఫ్రెంచి, జర్మన్, ఇటాలియన్‌లలో అధిక సంఖ్యాకులు ప్రయివేటు రంగంలోనివారు. ఉదాహరణకి, అమెరికన్ ఇంటర్నేషనల్ ఆయిల్ కంపెనీ (మదరాసులో కర్మాగారం కడుతున్న సంస్థ) కాల్టెక్స్. ఎస్సో, ఫిలిప్స్ ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. కమ్యూనిస్టు దేశాల నుంచి వచ్చే విదేశనిపుణులు వగయిరా, అందరూ తమ దేశాల ప్రభుత్వోద్యోగులు. మన దేశంమీద మరొకదేశం దాడిచేస్తే ఆ దేశం ప్రభుత్వోద్యోగులు ఎక్కువ హానికరమయిన వారా, అక్కడా ఇక్కడా ఉన్న ప్రయివేటురంగం వ్యక్తులు హానికరమయిన వారా ?

బాయిలర్ల కథ

ఇటీవలే శ్రీమతి గాంధీ ముఖావారు ఇద్దరు దక్షిణాదిలో ఒక తమాషా చేశారు. మదరాసు ఎరువు ఫాక్టరీకి కొన్ని అమెరికన్ బాయిలర్లు దిగుమతి చేసుకునే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందాన్ని పెట్రోలియమ్, ఆర్థికశాఖ మంత్రులు ఇద్దరూ ఆమోదించారు. కాని, పయిన చెప్పిన ఇద్దరు వీరులూ—రాజా దినేష్‌సింగ్, మియాన్ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ — ఈ బాయిలర్ల దిగుమతిని ఆపి భారత దేశంలో తయారయిన బాయిలర్లనే వాడాలన్నారు. దీనితో ప్రాజక్టు 18 నెలలు వెనుకబడింది. సుమారు రు. 68 కోట్ల రూపాయల ఎరువుల దిగుమతి అవసరం అయింది. (భారత దేశంలో తయారయ్యే బాయిలర్ల ఖరీదు అమెరికన్ బాయిలర్ల ఖరీదుకన్నా రెండున్నర రెట్లు ఎక్కువ; వాటి నాణ్యత ఇంకా ఎవరికీ ఎటువంటిదో తెలియదు.)

అమెరికా, బ్రిటన్‌లలో ప్రతి ఉక్కు మిల్లు, లేక నూనె పరిశుద్ధి కర్మాగారానికీ అనుబంధంగా ఒక ఎరువు కర్మాగారం ఉంటుంది. రష్యాలో ఈ ఏర్పాటు లేదు. దీనిని గురించి శ్రీ టి. ఎన్. సింగ్ అభిప్రాయం ఏమిటి ?


* * *

మహానాయకుడు శ్రీ జె. జె. సింగ్ తిరిగి వార్తల కారకుడయ్యారు. శ్రీనగర్ సుందర వాతావరణంలో ఆయన యిలా అన్నారు—షేక్ అబ్దుల్లాతో 'సంభాషణ' మొదలుపెట్టి కాశ్మీరుని భారత దేశం రాజ్యాంగంలో ఇమిడ్చే ఏర్పాటు చేసుకోవచ్చు నన్నారు. షేక్ అబ్దుల్లాతో 'సంభాషణ' భారత ప్రభుత్వం మొదలుపెట్టాలని శ్రీ సింగ్ అభిప్రాయం.

అసలు ఈ జె. జె. సింగ్ ఎవరు ? ఆయన ఢిల్లీలో శ్రీ జయప్రకాశ నారాయణకి ఆతిథ్యం వహిస్తారు; అంతే ఆయన గొప్పతనం. షేక్ అబ్దుల్లా పేరులేనివారు కారు. ఆయన సంభాషణకి శ్రీ సింగ్ ప్రమేయం అక్కర్లేదు. ఒకవేళ ఉన్నా షేక్ అబ్దుల్లా భారతదేశ వీరుడు కాదు. ఆయనతో సంభాషణ దేనికి ? ఆయనని అసలు గమనించక పోవటమే మంచిది. ●

పాడి పంటల ఎడారి

మోషె ఎప్‌స్టెయిన్



నెగేవ్ ఎడారి ప్రాంతంలో విలాసయాత్రికులు.

'నెగేవ్' వైశాల్యం సుమారు 4700 చదరపు మైళ్ళు ఉంటుంది. ఇది ఇస్రాయిల్ దక్షిణాన ఉన్న ఎడారి ప్రాంతం. అయితే నెగేవ్ సమతల ప్రదేశం కాదు ఎంతో ఎగుడు దిగుడుగా ఉంటుంది. కొన్నెప్పుడు ఇది చంద్రమండలం మీది పర్వత ప్రదేశాలని స్ఫురింప చేస్తుంది.

ఈ ఎడారి మానవ నివాసానికి బాగా అగేట్లు చెయ్యటం, ఎండు భూమిని తిరిగి పండేట్లు చెయ్యటం ఇస్రాయల్ ప్రధాన ధ్యేయాలలో ఒకటి ఇక్కడ 'తిరిగి పండేట్లు చెయ్యటం' అనే పదాలని గమనించాలి. నెగేవ్ స్వాభావికంగా ఎడారి ప్రదేశం కాదు. ఇక్కడ బయిబిలులోని వృద్ధులు తమ పశువులని తోలేవారు, అబ్రహామ్ ఇక్కడ బీర్షిబా అనే పచ్చటి 'ఒయాసిస్' (ఎడారిలో నీటిప్రావరం) వద్ద మకాము వేయించాడు, సిమియన్ ఇక్కడే స్థిరపడి పోయాడు...

సాలమన్‌రాజుకి తిమ్నావద్ద రాగిగనులు ఉండేవి. అతని ఓడలు ఎయిలాట్ రేవు (ఎర్రసముద్రం మీద) నుంచి ఆఫ్రికాకి పోతూ ఉండేవి. రోమన్లు, బయిజాంటి యన్లు కూడా ఈ ప్రాంతం సుక్షేమంగా వర్ధిల్లేది. ఆ కాలాలలో ఇక్కడ 80 నుంచి 100,000 మందిదాకా జనం ఇక్కడే నివసించేవారుట...

క్రీ. శ. 7 వ శతాబ్దంలో అరబ్బులు ఈ ప్రదేశంమీద దాడిచేశారు. అప్పటినుంచి దీని క్షీణం ప్రారంభించింది. సరయిన శ్రద్ధ తీసుకొనక పోవటంతో వృక్ష సంపద కాస్తా నశించి పోయింది. మళ్లీ 1943 లోనే నెగేవ్ పునరుద్ధరణ ప్రారంభం అయిందని చెప్పవచ్చు.

1948 లో కొందరు శాస్త్రజ్ఞులు ఇక్కడికి బదిలీ అయిపోయారు.

ముందు నీటి వసతి కల్పించాలి. జోర్డాన్ నదినుంచి నీటి సప్లయి ఏర్పాటుకి పథకాలు వేశారు. గొట్టాలు తయారుచేసి నీటిని సరఫరా చేశారు...

ఉప్పునీటిని తియ్యగా మార్చటానికి ప్రయత్నించారు...

వీటన్నిటినీ మించిన విశేషం మరొకటి ఉంది. అతి పురాతన కాలాలనుంచీ ఇక్కడ 'నాబా టెయన్లు'నే తెగవారు వ్యవసాయం చేసేవారుట. వారి వ్యవసాయం అవశేషాలు ఈ నాటికీ కనిపిస్తాయి. అయితే, వారికి నీరు ఎక్కడిది ? ఈ ప్రాంతంలో దొరికిన 'ద్రాక్షగుత్తు'లే ఈ ప్రశ్నకి సమాధానం ఇచ్చాయి! నెగేవ్‌లో అక్కడక్కడ ద్రాక్ష గుత్తులని గుర్తుకి తెప్పించే రాళ్లకుప్పలు కనిపించేవి. వాటి ప్రయోజనం ఏమిటో మొదట ప్రొఫెసర్ ఎవెనారీ ఊహించగలిగారు. కొద్దిగా పడే వానచినుకులు ఇంకగ అవకుండా ఈ రాళ్ళ కుప్పలమీదపడి ధారగా వాటి కిందుగా తయారు చేసిన 'డాబా' మళ్లమీదకి పారేవి.

ప్రొఫెసర్ ఎవెనారీ ప్రాచీన కాలంలో నబాటీయన్ల వ్యవసాయ పద్ధతులని మళ్ళీ సృష్టించి చూశారు కొత్తడాబా మళ్లని వేశారు. ఇప్పుడు అక్కడ అత్తి, బాదం, ద్రాక్ష, దానిమ్మ, పీచ్ పళ్లు దండిగా పండుతున్నాయి!

నెగేవ్ ఎడారి తిరిగి పాడిపంటలతో వర్ధిల్లే యుగం ప్రారంభం అయిందన్నా, అతిశయోక్తి లేదు. ●

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమలరామచంద్ర

హరిభూతి ఆఖ్యాయిక



వేటకు వెళ్లిన ఆదిత్యప్రభమహారాజు చాలా కాలానికి తిరిగి వచ్చాడు. వచ్చీరాగానే ఒంటరిగా రాణి కువలయావళిని చూడడానికి వెళ్లాడు. కాని, కువలయావళి అంతఃపుర దాసీజనం అతనిని చాలసేపటి వరకు లోపలికి వెళ్లనివ్వలేదు. తలుపు వద్ద ఆపివేసింది. మహారాజు తోరణగండ్ల గుండా లోపలికి తొంగి చూచాడు. కువలయావళి తల విరియబోసుకొని, దిసమొలగా కమలాకరంగా పెట్టిన ముగ్గుల యాగమండలంలో కూర్చుంది. ఒళ్లంతా రక్తచందనం అలదుకొంది. ఏదో అభిచార హోమం చేస్తున్నట్టు కనిపించింది. మహారాజు ఇక నిలువలేకపోయాడు. ఆశ్చర్యం, క్రోధం సందేహం ఆయన మనస్సును ముప్పిరిగొన్నాయి. పరిజనాన్ని తోసుకొని లోపలికి వెళ్లాడు.

కువలయావళి ఆయనను చూచి ఆశ్చర్యపడింది. ఆ ఆశ్చర్యం ఆమె చకితనేత్రాల్లో కనిపించింది. భయంతో వణికిపోయింది. పెద్ద చనుకట్టు కిందికి పైకి తరగల లాగ ఎగిసిపడింది. ఆమె మరల గుడ్డ చుట్టుకొని "దేవా, నాకు అభయమివ్వండి. సంగతి యధార్థంగా తెలియచేస్తాను." అని మహారాజును కోరింది. మహారాజు యదార్థమేమిటో తెలుసుకొందామనే జిజ్ఞాసతో ఆమెకు అభయమిచ్చాడు. ఆమె తన కథ ఇలా చెప్పసాగింది.

"దేవా నేను పుట్టినింటిలో కన్యగా వున్నప్పుడు, ఒకమారు నానాదేశాల నుంచి నా స్నేహితురాండ్రు వచ్చారు. వసంతఋతువు వచ్చింది. కోకిలలు తియ్యగా ఆలపిస్తున్నాయి. చెట్ల కొమ్మలు మొగ్గ తొడిగాయి. చంపకలు పూచాయి. వాటి పైన తుమ్మెదలు మూగాయి. ఆ తుమ్మెదలు మలయానిలానికి కదులుతున్నాయి. అలాటి వసంతంలో మన్మధునికి విలాస నిలయమయిన ఉద్యానానికి నెచ్చెలులతోపాటు వెళ్లాను.

అక్కడ నా చెల్లెలు నాతో "కువలయావళీ, ఇక్కడికి దగ్గరలోనే విఘ్నేశ్వరుని విగ్రహం వుంది. ఇతడే తపశ్చారి అయిన ఈశ్వరుని సన్నిధిలో వుండేవాడు. వివాహ సాఫల్యం కోసం విజయసిద్ధి కోసం విఘ్నేశ్వరుడిని లోకంలో పూజిస్తారు." అన్నారు. ఆ మాటలు విని నేను "విఘ్నేశ్వరునికి అంత ప్రభావం, మాహాత్మ్యం వుందా?" అని అడిగాను. వారు ఇలా చెప్పారు:

"స్నేహితురాలా, పూర్వం ఊర్ధ్వరేతస్కుడైన పశుపతి హిమాలయాలలో తపస్సు చేస్తున్నారు. గౌరీదేవి అతని నుంచి ఒక పుత్రుణ్ని పొందడం కోసం తపస్సు ప్రారంభించింది. ఆమె తపస్సుకు ఇంద్రుడు సంతోషించాడు. ఆమె కుమారుడు తను విజయలక్ష్మి కారణమవుతాడని. ఇంద్రుడు ఈ విధంగా భావించి పంచబాణుని వసంతునితో సహా శివుని మనస్సు మార్చడానికి పంపాడు.

"అక్షయ బాణుడయిన పంచబాణుడు ఇంద్రుని ఆదేశంపై శంభుని తపోవనానికి వెళ్లి, తపోవనంలో అకాలంలోనే వసంతఋతువు ఆవిర్భవించేట్టు చేశాడు. మన్మధుని ప్రభావానికి అకస్మాత్తుగా లొద్దుగలు, అశోకాలు, కేసరాలు,

త్రిలోచనుణ్ని ఉన్మాదపరిచే బాణంతో కొట్టాడు. త్రిలోచనునికి మనస్సు వికారమైంది. దీనికి కారణమేమిటా అని ఆతడు పరికించి చూచాడు. మన్మథుడు కనిపించాడు. శివుడు రుద్రుడయి పోయాడు. ఆ రుద్రుని ఫాలలోచనం నుంచి అగ్ని వెలువడింది. దానితో మన్మథుడు భస్మమై పోయి, నిష్ప్రతిశేషుడయ్యాడు.

"మన్మథుడు మరణించినందుకు గౌరీదేవి చాల దుఃఖించింది. ఆమె కన్నులలో నీరు నిండింది. శివుడు పుత్రార్థిని అయిన ఆమెను చూచాడు. 'దేవీ, నీవు పుత్రులను కోరే దానివి, పుత్రుల కోసం విఘ్ననాయకుణ్ని పూజించలేదు. కనుక నీ కోరిక సఫలం కాలేదు.'' అని అన్నాడు.

"ఆ సమయంలోనే దేవతలు తారకాసుర బాధితులై తమను రక్షించగల ఒక కుమారుడికి పార్వతీదేవి యందు జన్మ కలిగించాలని ప్రార్థించారు. దేవతల ప్రార్థనలు విన్న మహాదేవుడు మన్మథునికి రెట్టించిన ఉత్సాహానికి దర్పణంగా మనస్సులోనే పుట్టుక అనుగ్రహించాడు. తర్వాత గౌరీదేవిని అనుగ్రహించి ఆమెతో క్రీడించడం ప్రారంభించాడు.

ఈ విధంగా వేయి దివ్య సంవత్సరాలు గడిచాయి. పర్వతాలు దొర్లి సముద్రాలలో పడ్డాయి. సముద్రాలు ఆ దెబ్బకు ఆకాశానికి లేచాయి. ఆ రెండింటి ఆఘాతానికి భూమి చలించింది. దేవతలు భయపడిపోయి, బ్రహ్మ వద్దకు వెళ్లారు. బ్రహ్మ అగ్నిదేవు డెక్కడవున్నాడో తెలుసుకొని రండని ఆజ్ఞాపించాడు. అగ్నిదేవుడెక్కడో దాక్కున్నాడు. దేవతలు వెదికారు, ఎక్కడా దొరకలేదు. అగ్ని ఎక్కడ వున్నదీ చిలుకలకు, కప్పలకు, ఏనుగలకూ తెలుసు. అవి అతడు దాక్కున్న స్థలం ఆనవాలు చెప్పాయి. అగ్నికి చాల కోపం వచ్చింది. 'మీ నాలుకలు వెనక్కు తిరిగి పోను!' అని వాటికి శాపం పెట్టాడు.

"అగ్నిదేవుడు కనిపించిన తర్వాత, ఇంద్రుడు ఆయనను ప్రార్థించాడు, వెళ్లి పార్వతీ శివుల క్రీడలకు విఘ్నం కలిగించవలసిందని. అగ్ని అంగీకరించి సూక్ష్మవేషంతో పార్వతీ పరమేశ్వరులున్న ఏకాంత స్థలానికి వెళ్లి వారి క్రీడలకు విఘ్నం కలిగించాడు. శివుడు క్రీడ విరమించి, తన తేజస్సును అగ్ని ముఖం మీదికి విసిరి వేశాడు. మహేశ్వరుని తేజస్సును అగ్ని తప్ప ఎవరు ధరించగలరు? గిరిసుతకు దేవతల ఈ అసభ్య ప్రవర్తనకు చాల కోపం వచ్చింది. "మీ కెవ్వరికీ సమాన జాతి సంసర్గం వల్ల పుత్రులు కలుగకుండా పోను!'' అని శాపం ఇచ్చింది దేవతలకు. అప్పుడు మళ్లీ ఈశ్వరుడు జ్ఞాపకపరిచాడు. 'దేవీ, నీవు పుత్రుల కోసం విఘ్నరాజును పూజించలేదు' అని. గౌరీదేవి అప్పుడు మళ్లీ కలిగిన విఘ్నాన్ని పోగొట్టుకొనడానికి విఘ్నరాజును అర్చించింది.

"శివుని తేజస్సును అగ్ని వేయి సంవత్సరాలు ధరించాడు. అలసి పోయాడు. ఇక భరించలేక పోయాడు. ఆ తేజస్సును గంగలో వదిలాడు. గంగ నురుడుకి గంగ భయపడింది. శంభువు కూడా దానిని వదలి పెట్టమని చెప్పాడు. అందువల్ల గంగ ఆ తేజస్సును, సూర్యునిలాగ వెలిగిపోతున్న దానిని సుమేరు పర్వతం దక్షిణ భాగంలో వదలి పెట్టింది. దానిని హరుని కింకరులు రక్షించారు. కృత్తికలు పోషించారు. ఆ తేజస్సు ఆరు ముఖాలుగా పెరిగి, దిక్కులకు తన కంటి జ్వాలను కటలలాగ అల్లుకొనేట్టు చేసింది.

"కలహశనుడైన నారదుడు మహాప్రభావంతుడైన ఆ షణ్ముఖ బాలకుడిని చూచి 'నీ కెవ్వడో శత్రువు పుట్టాడు' అని ఇంద్రుణ్ని రెచ్చగొట్టాడు. ఇంద్రుడు నారదుని మాటలు నమ్మి అతనిపై వజ్రాయుధాన్ని పలుమారు ప్రయోగించాడు. ఆ వజ్రాయుధం దెబ్బలకు కార్తికేయుని దేహం నుంచి గోఖుడు, విశాఖుడు, సుముఖుడు అనే ముగ్గురు కుమారులు పుట్టారు. సమర దుర్మదుడైన కార్తికేయ కుమారుడు కూడ లేచి నిలబడ్డాడు. ఐరావతం యుద్ధరంగం నుంచి పరిగెత్తింది. ఇంద్రుడు దాని తొండం గట్టిగా పట్టుకొన్నాడు.

"అప్పుడు ఈశ్వరుడు ఇంద్రునిపై దయ దలచి అక్కడ ప్రత్యక్షమై కార్తికేయుణ్ని సమాధానపరిచాడు. ఈశ్వరుని వెంట పార్వతి కూడ వచ్చి కార్తికేయునికి నచ్చచెప్పింది. అప్పుడు, కార్తికేయునికి ఇంద్రునికి ప్రీతివిశ్వాసాలు కలిగాయి.

"ఇంద్రుడు తారకాసుర సంహారం కోసం కార్తికేయుని దేవ సేనాపతిగా పట్టాభిషేకం చేయ దలచాడు. ఏర్పాట్లన్నీ జరిగాయి. కాని, ఇంద్రుడు అతనికి సేనాపతి పట్టాభిషేకం చేయడానికి సుగంధ జలకలశం ఎత్తగా, చేయి, కలశంతో పాటు స్తంభించి పోయింది. అది చూచి గౌరీపతి "ఇంద్రా నీవు ప్రారంభంలో విఘ్నపతిని పూజించడం మరచావు. అందువల్ల ఇది ఏర్పడింది. కనుక అతనిని పూజించు.'' అన్నాడు. ఇంద్రుడు, అతని మాటలపై గణనాయకుని పూజించాడు. దానితో విఘ్నం తొలగింది. ఆకుని చేయి, కొయ్యబారిపోవడం మాని యథాపూర్వ స్థితికి వచ్చింది.

"ఇంద్రుడు తర్వాత కార్తికేయుణ్ని నిర్విఘ్నంగా దేవసేనకు అధిపతిని చేశాడు. ఆ మహాసేనుడు దివ్యకాంతితో తర్వాత యుద్ధంలో తారకాసురుణ్ని సంహరించాడు. ఈ విఘ్ననాయకుడు ఇంతటి ప్రభావం కలవాడు. అందువల్ల పూజింపదగినవాడు.''

"నెచ్చెలుల మాటతో నేను నేను సంతోషంతో ఆ విఘ్నరాజమూర్తి వద్దకు వెళ్లాము. ఆమూర్తి అశ్వత్థ వృక్షమూలంలో వుంది. ఆ దేవతామూర్తిని నేను పూజించి, తిరిగి చూచాను. నా స్నేహితురాండ్రు ఆకాశంలో రాకపోకలు సాగిస్తున్నారు. అది చూచి నాకు విస్మయం కలిగింది. ఆకాశంలో గమనాగమనాలు ఎలా సాధించారండ్రా?'' అని వారిని అడిగాను. "మహాకాలుని ప్రసాదంవల్ల గణనాథుని పూజించడం వల్ల, మహామాంస భక్షణం ప్రచ్ఛన్నంగా వున్న ఢాకినులం మాకొక ఉపాధ్యాయిని ఉంది. ఆమె పేరు కాళరాత్రి. ఆమె పిలిస్తే వస్తుంది. ఆమె నుంచి నీవు ఆ సిద్ధులు సంపాదించవచ్చు'' అని వారు నాతో అన్నారు.

"నాకు ఉపదేశం కోసం నా నెచ్చెలులు ఆమెను పిలిపించారు. బానకడుపు, వ్రేలాడుతున్న రొమ్ములు పరమ వికార స్వరూపంతో వృద్ధ కాళరాత్రి వచ్చింది. ఆమె నాకు దీక్ష ఇచ్చింది. నేను ఆ దీక్షతోను, మహామాంస భక్షణంతోను మహాకాలుణ్ని సాక్షాత్కరింప జేసుకొన్నాను. యోగిని అయ్యాను. మాయలు, రూప పరివృత్తి (రూపం మార్పు), దృష్టిబంధం, అభిచారం (చాతబడి), మారణం, ఉచ్చాటనం, ఆకర్షణ, ఈ విద్యలలో గురువును మించిన శిష్యురాలినయ్యాను.

"ప్రచ్ఛన్నడాకిని అయిన ఆ కాళరాత్రి భర్త విష్ణుస్వామి అనే శ్రోత్రియ బ్రాహ్మణుడు. అతడు, మహావిద్వాంసుడు! ఉపాధ్యాయుడు. అతనికి సుందరుడయిన ఒక శిష్యుడున్నాడు. అతని పేరుకి తగినట్లు సుందరకుడు. గురుపత్ని అయిన కాళరాత్రి ఆయువకుణ్ని కామించి, గురుదక్షిణగా తనను అనుభవించమంది. "గురు భార్య తల్లితో సమానం. నీవు నా తల్లివి. ఓ పవిత్రురాలా, నేను నీ కుమారుణ్ని'' అని సుందరుడు మనవి చేసుకొన్నాడు. ఆ కాళరాత్రి పెక్కుమార్లు అతనిని ప్రార్థించింది. అతడు వినయంతో నిరాకరిస్తూ వచ్చాడు.

"కాళరాత్రికి కోపంతో కసి ఎక్కువయింది. ఒకనాడు తన వ్రేలిగోళ్లతో తన ఒళ్లంతా రక్కుకొని, "సుందరకుడు నన్ను బలాత్కారం చేసి, ఇలా చేశాడు?'' అని భర్తతో కొండెము చెప్పింది. ఉపాధ్యాయుడు ఆమె మాటలు నమ్మాడు. ఉగ్రుడై పోయాడు. దుడ్డు కర్రలతో బాది తరిమివేయమని శిష్యులకు ఆజ్ఞాపించాడు. శిష్యులు సుందరకుణ్ని అలాగే దుడ్డు కర్రలతో బాది, రాత్రి ఊరి వెలుపల పడవేసింది. సుందరకుడు ఒళ్లు హూనమయిపోగా నిర్జన స్థలంలో పడి వున్నాడు. చాల సేపటికి అతనికి స్మృతి వచ్చింది. అక్కడ ఒక పశుల కొట్టం కనిపించింది. సందేహిస్తూనే దానిలోకి వెళ్లి తల దాచుకున్నాడు.

అర్ధరాత్రి అయింది. ఉపాధ్యాయుని భార్య కాళరాత్రి ఢాకినీ పరివారంతో అక్కడికి వచ్చింది. ఆమె ముఖం భయంకరంగా ఉంది. ఆమె ఉత్పాటన మంత్రం పఠించింది. ఇల్లు అమాంతంగా పశుల కొట్టంతో సహా ఆకాశంలోకి లేచింది. సుందరకుడు చాల తెలివిగల వాడుగనుక ఆ మంత్రాన్ని గ్రహించి మననం చేసుకున్నాడు. తెల్లవారే వేళకు కాళరాత్రి మళ్లీ అక్కడికే తిరిగివచ్చింది. సుందరకుడు తెల్లవారిన తర్వాత, గోవాటం (పశుల కొట్టం) నుంచి వెలువడి, ఊళ్లోకి పోయి, ఒక సత్రంలో భోజనం చేస్తూ గడిపాడు.


కాళరాత్రి ఒకనాడు అతనిని సత్రంలో చూచింది. మళ్లీ "ఓ మన్మథుని వంటి అందగాడా, నేను స్వయంగా నిన్ను వెదుక్కుంటూ వచ్చాను. నన్ను

ఉపాధ్యాయుని మాటలు విని సుందరకుడు చెప్పుల మూసుకొని వెళ్ళిపోయాడు. సాధువులు ధర్మాన్నెలాగు దాటుతారా?

కాళరాత్రి అంతటితో ఊరుకోలేదు. సుందరకుడు నిరాకరించగానే, మళ్ళా పోయి తన భర్త విష్ణుస్వామితో చెప్పింది. "నీ శిష్యుడు నన్ను నలుగురి ఎదుటా కొట్టాడు." అని. ఆమాటలకు విష్ణుస్వామి రోషంతో ఊగిపోయాడు. కాని అతడు ఎక్కడ నివసించేది విష్ణుస్వామికి తెలీదు. అందువల్ల సత్రానికి వెళ్ళి సత్రాధికారులతో చెప్పి, అతనికి భోజనం పెట్టకుండా చేశాడు.

సుందరకుడు ఇక దారి మరొకటి లేక, మళ్ళీ ఆ పసుల కొట్టానికే వచ్చి తలదాచుకున్నాడు. అతనికి ఉత్పాతన మంత్రం వచ్చు. పాత మంత్రం (క్రిందికి దిగే మంత్రం) కూడా తెలిస్తే బాగుండు నని అనుకుంటూ పడుకున్నాడు.

కాళరాత్రి మళ్ళీ అర్ధరాత్రి ఆ పసుల కొట్టానికి వచ్చింది, ఢాకినీ బలగంతో. వారంతా ఉత్పాతన మంత్రంతో ఆకాశానికి ఎగిరారు. సుందరకుడు భయపడుతూ భయపడుతూ అక్కడే చాటున నక్కి ఉన్నాడు. వారు పసులకొట్టాన్ని ఒకచోట తోటలో దింపి ఎక్కడికో వెళ్ళారు. అదలితో ఏకునవాడు ఉన్న సుందరకుడు వెలుపలికి వచ్చి తోటలోని ముల్లంగి గడ్డలు త్రవ్వుకొని తిన్నాడు. కొన్నిటిని తన వద్ద ఉంచుకొన్నాడు. అంతలోనే కాళరాత్రి వచ్చింది. ఉత్పతనమంత్రంతో గోష్ఠం ఆకాశానికి ఎగిరింది, అది మునుపున్న చోట దింపింది.



అమ్మి, విదూర దేశానికైనా వెళ్ళిపోదామని అనుకున్నాడు. వాటిని అమ్మడానికి ఊళ్ళోకి వెళ్ళాడు. కాని, ఆ దేశంలో చేరి వచ్చింది. ముల్లంగి గడ్డలు కొన్నవారు అతనిని న్యాయం కోసం రాజస్థానానికి తీసుకుని వెళ్ళారు. రాజు అతనిని అడిగాడు, "బాబూ, ఈ విదేశపు ముల్లంగి దుంపలు నీకు ఎలా వచ్చాయి?" అని. "దేవా! ఆగోష్ఠ ప్రసాదం ఎక్కించండి. నేను సమాధానం చెబుతాను." అని సుందరకుడు మనవి చేశాడు. రాజు అవిధంగా చేశాడు.

సుందరకుడు ఉత్పాతనమంత్రంతో గోష్ఠంతో పాటు మరొక దేశానికి వెళ్ళాడు. అక్కడ ఆనాడు ఆదేశపు రాజు పరివారంగా విహారానికి ఊరి బయటికి వచ్చాడు. అతడు ఆకాశగమనుడైన సుందరకుని చూసి ఆశ్చర్యపడ్డాడు. "మహానుభావా, ఎవరు నీవు?" అని ప్రశ్నించాడు. "రాజా, నేను మహేశ్వరగణంలోని వాడిని. నీవు మహేశ్వరుడివి. నాకు బంగారం, రత్నాలు కానుక ఇవ్వు." అని అన్నాడు. ఆ రాజు భక్తితో సమర్పించిన వస్తుల ఐశ్వర్యాన్ని స్వీకరించి, సుందరకుడు ఆ గోష్ఠం వాత్సల్యంలోనే, గడప వీధిలోనే గడిపాడు. పాత మంత్రం తెలియనందున తిరగడంలోనే అతనికి సరిపోయింది.

ఒకనాడు ఒక విద్వాంసుతో అతనికి పరిచయం కలిగింది. అతడు, సుందరకునిపై దయచూపి పాతమంత్రం అతనికి ఉపదేశించాడు. దానితో సుందరకుడు తన దేశానికి వచ్చి, గోష్ఠాన్ని యథాస్థానంలో దింపాడు. తర్వాత రాజు ఆస్థానానికి వెళ్ళి, కాళరాత్రి చరిత్ర అంతా వివరించాడు. విద్యార్థులు చూశారు. రాజు వాస్తవ పరిస్థితి తెలుసుకొని, కాళరాత్రిని పట్టి బంధించమని భటులకు ఆజ్ఞాపించాడు. లేదా, ఆ కాళరాత్రి అక్కడి నుంచి తప్పించుకొని వచ్చి, ప్రస్తుతం నా అంతఃపురంలో దాక్కుని ఉన్నది. ... ఉన్నట్టుగా నీకు తెలియజేశాను." అని అన్నది.

అవిశ్వప్రత్యుడు అంతా విన్నాడు. కువలయావతి అతడు కొంచెం నొచ్చుకునట్టు గ్రహించింది. "మహారాజా, నీవు కూడా, ఈ ప్రయోగంతో నీవు ఉదరపూర్వకంగా ప్రవేశించు. త్వరలో సిద్ధి పొందు. మహాపాపం అరిగించు. సిద్ధికొన్ని వరం పొందు". అని కోరింది.

రాజుకు ఆ విధి అంతా చూసి ఆశ్చర్యం కలిగింది. ఆ విధిలో చేరడానికి మనస్సు ఒప్పలేదు. కాని, కువలయావతి మాటిమాటికి ప్రబోధించింది. అతడు లొంగిపోయాడు. "అంతేకాని ఈ అభిచార విధికి అర్పించిన బలిపశువు ఎవరు?" అని ప్రశ్నించాడు. "సుందరకుడే" అని ఆమె వెంటనే సమాధానం చెప్పింది. రాజు ఆమాటకు ఏమీ అనలేక ఊరకుండిపోయాడు. కాని, కువలయావతి అతనిని పదే పదే ప్రోత్సహించింది. రాజు మనస్సు ఎటూ నిర్ణయించుకోలేక స్నానం చేసి ఉపవాసించి పోయాడు. కాని, సుందరకుడు రాజే మాటలు వినడానికే రాజు వెళ్ళ

(ఇంకా ఉంది)

[illegible]
ఇద్దరూ సాహసికుడు అనే వంటవాడిని పిలిపించారు. "వంటసాలలో నీ వద్దకు ఎవరు వచ్చి, రాజయోగ్యమైన వంట చేయమని వచ్చి చెబుతారో అతనిని వెంటనే, చంపి, అతని మాంసంతో వంట వండి తీసుకొని రా." అని సంకేతం ఏర్పరచి పుత్తురువు చేశారు. తర్వాత రాజా తన భవనానికి వెళ్లి హాలభూతిని చూచి, "వండితొత్తమా, రాజయోగ్యమైన భోజనం సిద్ధపరచమని మహానసంలో చెప్పండి." అని ఆజ్ఞాపించాడు.

హాలభూతికి రాజకుట్ర ఏమీ తెలియదు. రాజాజ్ఞమేరకు వంటసాలకు వెళ్తున్నాడు. దారిలో రాజపుత్రుడు చంద్రప్రభుడు తొందర తొందరగా వస్తూ ఎదురు వచ్చాడు. "హాలభూతీ! నాకుండలాలు ఎక్కడో కనిపించడం లేదు. వెదికిపెట్టు" అని హాలభూతిని కోరాడు. "రాజపుత్ర, మహారాజులవారికి భోజనం సిద్ధం చేయాలట. పాకశాలకు వెళ్లి వంటవాడితో మహారాజులవారి ఆజ్ఞను వినిపించి క్షణంలో వస్తాను" అని హాలభూతి అన్నాడు. రాజకుమారుడు "నేను వంటసాలకు వెళ్లి వంటవాడికి నీ మాటచెబుతానులే. వెళ్లు. నీవు నా కుండలాలు వెదికిపెట్టు" అంటూ, అతనిని పంపివేసి, తను వంటసాలకు వెళ్లాడు.

రాజపుత్రుడు చంద్రప్రభుడు వంటసాలకువచ్చి వంటవాడు సాహసికునితో "రాజయోగ్యమైన వంట సిద్ధం చేయవలసిందిగా మహారాజులవారు చెప్పమన్నారు" అని చెప్పాడు. సాహసికుడు రాజకుమారుణ్ని చూచాడు, అతనిమాటలు విన్నాడు. ముందుఏర్పాటు చేసుకొన్న సంకేతం ప్రకారం అతనిని చంపి, వండి భోజనం సిద్ధం చేశాడు.

ఆదిత్యప్రభుడు భార్య కువలయావళితోపాటు ఆ మాంస భోజనం హాయిగా ఆరగించాడు. తెల్లవారింది. యదార్థం తెలిసింది. దుఃఖం పట్టలేక విలపిస్తూ భూమిపై నిలువునా కూలిపోయాడు. సుపుత్రుడు మరణించాడు. హాలభూతి ఎదుటనిలబడివున్నాడు. అతనికి అప్పుడు హాలభూతి మాటలు "శుభం చేయడంవల్ల శుభం కలుగుతుంది." జ్ఞాపకం వచ్చాయి. పశ్చాత్తాపంతో మనస్సు కుమిలిపోయింది. ఉన్నదంతా దానంచేసి, హాలభూతికి పట్టంకట్టి యమునా తీరానికి భార్యతోపాటు వెళ్లాడు.

యమునా తీరంలో తన దేహమాంసం కోసి, అగ్నిలో వేలుస్తూ, యజ్ఞంచేశాడు. అపత్యగుణంతో అతని పాపాలన్నీ పంచబంగాళ మయిపోయాయి. అతడు పత్నీ సహితుడై స్వర్గం చేరాడు. హాలభూతి శుభకార్యాలు చేయడంవల్ల శుభఫలాలుపొందాడు. మహారాజా, మీరు అందరికీ శుభంచేసేవారు, మేలు చేసేవారు. ఎవ్వరూ మీకు ఎదురుతిరుగరు.

వత్సరాజా యౌగంధ రాయణుడు చెప్పిన కథ విని "అది అలాగా!" అంటూ ఆశ్చర్యపడ్డాడు.

వత్సరాజా విజయయాత్ర తర్వాత మళ్లీ ప్రియాకమలకేళీ వినోద రసికుడయ్యాడు. ఆ సన్నివేశం ఎలా భాసించిందంటే, విజయలక్ష్మి ఆయనకు ప్రియు[illegible]సించింది.

కొన్నాళ్ళ తర్వాత ఉదయనుడు భార్యలతోపాటు లావాణకంనుంచి కౌశంబికి వచ్చాడు. ఉదయనుడు కౌశంబిలో ప్రవేశిస్తుంటే, మేడలలోని తరుణీమణులు తమ కలువరేకులవంటి చూపులతో చూచారు. ఆ కలువ చూపులు అతనికి కలువరేకులదండలతో అలంకరించినట్లు అందం చిందించింది. రాజా[illegible]
అటూఇటూ సంబరంతో నడయాడినారు. అప్పుడు, వారిగజ్జెల వడ్డాణాలు, కాళ్ళఅందెలు మోగాయి. ఆ మధుర శింజితాలు మన్మథుడు తన ధనుస్సును చెవివరకూ అంటులాగి మోగించిన అల్లెత్రాటి ధ్వనులలాగ వినిపించాయి.

(ఇంకా వుంది)



అక్రమ సంబంధం—హత్య

పెన్నవరాయప్ అనే అతని సహాయంతో పోలీసులు ఒక స్త్రీ శవాన్ని భూమి లోంచి తీశారట. ఆమె పేరు ధనలక్ష్మి అనీ, పదిరోజుల నుంచీ కనబడటం లేదనీ తేలిందట. పెళ్ళయిన ఆమెకు నలుగురు పిల్లలున్నా, మురుగయ్యా అనే ఆసామితో అక్రమ సంబంధం వుండడం వల్ల కసితో యీ హత్య జరిగి వుండవచ్చని అనుమానిస్తున్నారు.

మృత్యుభిక్ష

"నే ప్రేమించిన యువతి నన్ను ప్రేమించలేదు వాళ్ళ జీవితం మీద రోసి ... ఆత్మహత్య చేసుకో



బతికాను. కానీ గుండె మార్పిడి చేసే యీ కాలంలో నా గుండె మరెవరికైనా పనికి వస్తుందని యిక్కడకు వచ్చాను. నా గుండె తీసుకుని, నాకు మృత్యుభిక్ష పెట్టండి." అని అమెరికాలో ఓ యువకుడు ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్లను బతిమాలాడుట. డాక్టర్లతని స్థితికి నరాల బలహీనతే కారణం అయ్యుండాలని, అనుమానించి, పరీక్షించి, ఆ లోపునే

చెప్పి ... చంపేశారట. గూండాలు మాత్రం తీసుకుపోయారు—శియక్కి అప్పి

* * *

కక్షకి ఏ కారణం వున్నా, ఒక్క ప్రతీకారం చాలా దూరంపోతుంది. తొప్పిక్కార గోవిందసామి అనే అతన్ని గోవిందసామి కుప్పన్ అనే వాళ్ళు రాళ్ళతో కొట్టి చంపేశారట. ఈ హత్యకి కక్షే కారణం అని తేలింది. పలువురు చూస్తుండగా అమానుషంగా రాళ్ళతో కొట్టి, తోటి మానవుణ్ణి దారుణంగా చంపిన నీళ్ళిద్దర్నీ అరెస్టు చేశారు. ఇది మంజారమ్మ అనే గ్రామంలో జరిగింది.

పార్సెల్ బాంబ్


జూన్ 23 వ తేదీన జునఘడ్‌లో ఒకాయనకు పార్శిలొకటి వచ్చిందట. దాన్ని విప్పడానికి కత్తితో కోసేసరికి అది ఢాం అని పేలి, ఆ పోస్టాఫీసు పై కప్పు ఎగిరిపోయిందట. అతనితో పాటు ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారట.

* * *

పెళ్ళయి, ఓ కూతురున్నాసరే భార్య అస్తమానూ తన పుట్టింటికేపోయి వుండిపోతూ వుండడం వల్ల విసుగెత్తి పెరుమాళ్ అనే 23 ఏళ్ళ అతను మరో పెళ్ళి చేసుకున్నాడట. పెళ్ళయిన వారానికి తన కూతుర్ని చూడడానికి మొదటి పెళ్ళాం యింటికి వెళ్ళి, తిరిగి వస్తూ దారిలో పడి చనిపోయాడట ఈ దారుణం సీవూర్ అనేచోట 21 వ తేదీన జరిగింది. విషప్రయోగమేమోనని అనుమానిస్తున్నారు.

అమ్మతిట్లు - జీవితంపై విరక్తి - ఆత్మహత్య

షాపుకి వెళ్ళకుండా యింట్లోనే రాయిలా కూర్చున్న కారణాన్న అవ్వర్ అనే అతన్ని అతని తల్లి నానా తిట్లూ తిట్టిందట దాంతో ఆ 18



ఏళ్ళ అవ్వర్‌కి జీవితం మీద విరక్తి పుట్టి, ఎల్కుల మందు త్రాగి, చనిపోయాడట. ఇది మద్రాసు టవున్లో జరిగింది.

* * *

క్రూరాతి క్రూరమైన దారుణం ఒకటి కొత్త ఢిల్లీలో జరిగింది. ఒక యింటి తలుపు పగలగొట్టి అర్ధరాత్రి ఆ యింట్లోకి ప్రవేశించి, తమ చేతులో వున్న కిరసనాయిలు నిద్రపోతున్న నలుగురి మీదా పోసి, నిప్పంటించారట వాళ్ళ ఆర్తనాదాలకు చుట్టుపక్కల వారు వచ్చి, మంట లార్పి, వారిని ఆసుపత్రిలో చేర్చారట. 5 ఏళ్ళ పిల్ల, 8 ఏళ్ళ పిల్ల ఆసుపత్రిలో చేర్చిన కాస్సేపటికే చనిపోయారట. 14 ఏళ్ళ పిల్ల చావుబ్రతుకుల మధ్య వూగిసలాడుతోందనీ, యీ ముగ్గురి తండ్రి ప్రమాద స్థితి దాటాడని ఆసుపత్రి వెల్లడి చేసింది.

* * *

గుజరాత్‌లో ఒకావిడ మీద పక్కింటాయన కిరసనాయిలు పోసి అగ్గిపుల్ల గీసి, మంట పెట్టాడట. ఆమె దారుణంగా కాలి చనిపోయింది—ఏడుగురు పిల్లల తల్లిట ఆవిడ—దీనికి ఏవో పోట్లాటలే కారణమట !

పెళ్ళికాని ఆడపిల్లలకి వింతజబ్బు

అక్రా (ఘనా) అనే చోట ఓవింత జబ్బు వచ్చిందట ఇది ఒక స్కూల్లో వున్న ఆడపిల్లలకు వచ్చిందట. ఈ జబ్బు వచ్చిన వారు పాట పాడి, ఆట ఆడి, నవ్వి, నవ్వి చనిపోతున్నారట కొందరు స్కూలు చుట్టూ పాడుకుంటూ తిరుగుతున్నారట ఈ జబ్బువారిని వెంటనే ఆసుపత్రిలో చేర్చారట. అయితే యీ జబ్బు కేవలం పెళ్ళికాని ఆడపిల్లలకే వస్తోందిట. మగవాళ్ళనూ, పెళ్ళయిన ఆడవాళ్ళనూ యీ జబ్బు సోకటం లేదుట—ఇదేవిటీ జబ్బు అని ఆశ్చర్యపోతున్నారు—వాట్ కెన్ ఇట్ బీ !!

* * *

న్యూయార్క్ (అమెరికా) హార్బర్‌లో 150 అడుగుల బ్రహ్మాండమైన విగ్రహం వుంది ఈ విగ్రహం లోపల మెట్లు వున్నాయి. చెయ్యెత్తి జ్యోతి పట్టుకున్నట్టున్న యీ విగ్రహం జ్యోతిలోకి ఆ మెట్ల ద్వారా వెళ్ళొచ్చు ఈ విగ్రహం పేరు "స్టాట్యూ ఆఫ్ లిబర్టీ" ఇది స్వాతంత్ర్య చిహ్నమైన విగ్రహం. న్యూయార్క్‌కి ఓ అలంకారమే గాక ప్రపంచాని కంతటికి ఒక వింత ఈ విగ్రహాన్ని బాంబులతో ధ్వంసం చెయ్యాలని ఎవరో తీవ్రంగా ప్రయత్నించారట. అయితే సకాలంలో కనుక్కోడం వల్ల పేలబోతున్న బాంబులను లాగి పారేశారట. అసలు ఆ విగ్రహం ఎవరికి అపకారం చేసి వుంటుంది? పగలు విగ్రహాల మీద ఎవరికి వుంటాయి! ఏమో ఎంతయినా అది స్వాతంత్ర్య చిహ్నమైన విగ్రహం కదా!

కడుపునొప్పిని భరించలేక ఆత్మహత్య

కడుపు నొప్పిని భరించలేక 18 ఏళ్ళ కౌసల్య అనే ఆమె మీద కిరసనాయిలు పోసుకుని, నిప్పంటించుకుంది ఆమెకు వివాహమై ఆరు నెలలే అయ్యిందట. తరచుగా వచ్చే యీ కడుపునొప్పిని భరించలేక, జీవితంమీద విరక్తి చెంది, గుడికి వెళ్ళి, మూడుసార్లు ప్రదక్షిణంచేసి, మీద కిరసనాయిలు పోసుకుని, నిప్పంటించుకుందట. ఈ వార్త తెలిసిన ఆమె భర్త రామమూర్తి గుడికి పరిగెత్తి కెళ్ళేసరికి, "నాకు జీవితం మీద విరక్తి పుట్టింది. నా తలరాత యింతే— మీరు సుఖంగా వుండండి." అని చెప్పి భర్త ఒళ్ళో ప్రాణాలు వదిలిందట— పాపం!!— ఇది తిరుపత్తూర్ తాలూకా అంబలూర్ గ్రామంలో జరిగింది.





రచయిత

శ్రీశర్మ

అర్ధరాత్రి దాటింది. సత్యమూర్తి యింకా వ్రాస్తూనే వున్నాడు. అనుకున్న ప్రకారం ఆ నవల యింకా పూర్తి కాలేదు. ఆ రాత్రికి దాన్నెలాగైనా పూర్తి చెయ్యాలని అతని సంకల్పం. అందుకే ఎంతో పట్టుదలగా, ఓపిగ్గా కూర్చొని వ్రాస్తు న్నాడు. వ్రాస్తున్న వాడల్లా ఒక్కక్షణం ఆగి బద్ధకంగా ఒళ్ళు విరుచుకున్నాడు. వకటే ఆవ లింతలు. నిద్రాదేవి ఆవరిస్తున్న సూచనలు కన్పి స్తున్నాయి. లేచి వెళ్ళి చన్నీళ్ళతో మొహం కడుక్కు వచ్చాడు. మళ్ళీ కూర్చుని వ్రాయడం మొదలు పెట్టాడు. ఆ క్రితం రోజునుంచీ వస్తుండడం వల్ల ఒకటే ఆకలి. దానివల్ల కల్గిన నీరసం. తను ఎంతో వేగంగా వ్రాస్తున్నానని అనుకుంటు న్నాడు కాని నిజానికి అతను అనుకున్నంత వేగంగా కలం సాగడంలేదు. ఎలాగైనా అతనా నవల పూర్తి చెయ్యాలి. అది ఏ పబ్లిషర్కైనా యిచ్చి నాలుగు డబ్బులు తీసుకు రాగల్గాలి. అప్పుడుగాని అతనికీ, సుశీలకీ వస్తులు తప్పవు. అందుకే అత నంత దీక్షగా వ్రాస్తున్నది. టేబుల్ మీద కిర్సనాయిల్ బుడ్డి గుడ్డి వెలుతురు చూపిస్తోంది. అయినా అతనికా ధ్యాసలేదు. అలాగే మెడ వంచు కుని చక చక వ్రాస్తున్నాడు. గంటలకి గంటలు గడుస్తున్నాయి. కుడిచేతి వైపున అతను వ్రాసిన కాగితాల గుట్ట క్రమేపీ పెరుగుతోంది.

ప్రక్కింట్లో గోడ గడియారం మూడు గంటలు కొట్టడం స్పష్టంగా విన్పించింది. అతను రాయడం కూడా పూర్తయ్యింది. పెన్ను మూసేస్తూ టేబిల్ మీదున్న కిర్సనాయిల్ బుడ్డిని చూసాడు. కొడి గట్టి ఆరిపోవడానికి సిద్ధంగా వుంది. దాంట్లో కిర్సనాయిలు అయిపోయింది. అతని కడుపంతా ఆకలితో దహించుకు పోతోంది. ఇంట్లో ఏమీ లేవు. ఏం చేస్తాడు? లేచి వంటింట్లోకి వెళ్ళాడు. కడుపు నిండుగా నీళ్ళు త్రాగి వస్తుండగా మధ్య గదిలో చాప మీద పడుకున్న సుశీల కనిపించింది. అటూ యిటూ కదులుతోంది. ఆమెకీ నిద్ర పట్టడం లేదన్నమాట. ఎలా పడుతుంది? ఒక మూల కడుపు ఆకలితో దహించుకుపోతూంటే? ఉస్సూరు మని నిట్టూర్చి తన గదిలోకి చేరు కున్నాడు. మంచం మీద పడుకుని మర్నాడు తను చెయ్యవల్సిన కార్యక్రమం గురించి ఆలో చిస్తున్నాడు. ఎవరెవర్ని కలుసుకోవాలా? ఏ పబ్లి షర్తో ఎలా మాట్లాడాలా అని ఆ నవల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ మొత్తాన్ని రాబట్టాలని అతని ఉద్దేశ్యం. సుమారు రెండు నెలల నుంచీ ఆ నవల వ్రాస్తున్నాడు. దాని కోసం తన మేధస్సు నంతా ఉపయోగించాడు. అదృష్టవశాత్తూ అతను అనుకున్న దానికంటే బాగానే వ్రాయగల్గాడు. అందుకే అతని కంత నమ్మకం.

ఏమిటేమిటో ఆలోచిస్తూ ఎప్పటికో నిద్ర పోయాడు. మర్నాడు 8 గంటలకి కాని అతనికి మెళకువ రాలేదు. గబగబా లేచి ముఖం కడుక్కు న్నాడు. బట్టలు వేసుకుని గతరాత్రి తను పూర్తి చేసిన నవల తాలూకు ఫైలు తీసుకుని బయ ల్దేరాడు. గుమ్మం దాటు బోతూండగా సుశీల నెమ్మదిగా వెనక నించి అంది.

"ఇంట్లో ఏమీ లేవు." అని. దాంతో సత్య మూర్తికి కొంచెం కోపం వచ్చింది. "తెలుసు. అందుకే వెళుతున్నది.." అన్నాడు విసురుగా.

"ఈ పూటైనా ఎక్కడో అక్కడ కొంచెం అప్పు తీసుకు వస్తే..?"

"అబ్బబ్బ! ఎందుకు నా ప్రాణం తీస్తావ్? నాకు మాత్రం ఇంట్లో ఏమీ లేవని తెలియదూ? ప్రొద్దున్నే వని గట్టుకు చెప్పడం దేనికి? తెల్లార గానే ఏదో ఒకగొడవ." ఇంకా ఏదో తనలో తను సణుక్కుంటూ బయటికి వెళ్ళిపోయాడు. నిజానికి సత్యమూర్తికి చాలా శాంతం ఎక్కువ. అలాంటిది రెండు రోజుల్నించి అతను కోపగించుకుంటున్నా డంటే కేవలం డబ్బు లేమి వల్లనే అని సుశీలకి తెలుసు. అందుకే ఆమెకేమీ బాధ కలగలేదు. పరిస్థితులు అలాంటివి. అతను మాత్రం ఏం చేస్తాడు? అక్కడికీ అందిన చోట్లల్లా అప్పు తెచ్చాడు. ఇక ఆ అప్పు గూడా పుట్టడం మానె వేసింది. దాంతో రెండు రోజుల్నించి పస్తులు పడుకోవల్సి వచ్చింది.

సత్యమూర్తి తనకి బాగా తెల్సిన ఒకటి రెండు పబ్లిషింగు కంపెనీలకు వెళ్ళాడు. ముందు ఒక చోటుకి వెళితే ఆ కంపెనీ ప్రొప్రయిటర్ యింకా రాలేదని తెల్సింది. ఈ లోపల మరో కంపెనీకి వెళ్ళాడు. ఆ పబ్లిషర్ ఎంతో మంచివాడు. సౌమ్యుడు. సత్యమూర్తికీ ఆయనకి బాగా పరిచయముంది. ఇంతకుముందు ఆయన సత్యమూర్తి నవలలు రెండుమూడు ప్రింట్ చేసాడు కూడా. సత్య మూర్తి ఎంతో నమ్మకంతో ఆయన దగ్గరి కొచ్చాడు. పలకరింపులవ్వగానే ఆయన కుర్రాణ్ణి పిలిచి కాఫీలు తీసుకురమ్మని పంపించాడు. "శుభ సూచకం" అనుకున్నాడు సత్యమూర్తి. రెండు రోజుల్నించి కాఫీ తాగలేదేమో కాఫీ అనగానే అతనికి నోరూరింది. ఆయనేదో తను ఈ మధ్య ప్రింట్ చేసిన నవలల గురించి, వాటి అమ్మకాల గురించి చెబుతున్నాడు. సత్యమూర్తికి అవేమీ చెవికెక్కడం లేదు. అతని ధ్యాసంతా కాఫీ మీదే వుంది. పది నిమిషాల కల్లా కాఫీ లొచ్చాయి. ఇద్దరు తాగడం పూర్తయ్యాక సత్యమూర్తి తను వచ్చిన

పని గురించి చెప్పాడు. ఆయన అంతా విని, "ఐయామ్ సారీ. సత్యమూర్తి గారూ. నేను నిన్ననే రెండు స్క్రిప్ట్సు తీసుకున్నాను." అన్నాడు. సత్యమూర్తి తన ప్రస్తుత పరిస్థితంతా వివరించి చెప్పాడు.

"నిజమే సత్యమూర్తి గారూ! నేను మాత్రం ఏం చెయ్యను? ఇదే మీరు నిన్న గనుక వచ్చి వుంటే తప్పకుండా తీసుకునే వాడ్ని." అన్నాడు.

"అయితే యింకేమీ లాభం లేదంటారా" ఎంతో నిరాశగా అడిగాడు సత్యమూర్తి.

"ఎక్స్‌క్యూజ్ మీ. ప్రస్తుతం నేను ఏమీ సహాయపడలేక పోతున్నందుకు చాలా సిగ్గుపడుతున్నాను" అన్నాడు బాధను వ్యక్తపరుస్తూ. ఆయన అవకాశముంటే కాదనే వ్యక్తి కాడని సత్యమూర్తికీ తెలుసు. అందుకే యింకేమీ మాట్లాడలేకపోయాడు.

"సరే! వెళ్ళొస్తానండీ!" అని నమస్కారం చేసి బయటికి వెళ్ళబోతూండగా, "జాలీ పబ్లికేషన్స్‌కి వెళ్ళారా?" అని అడిగాడాయన వెనకనుంచి

"జాలీ పబ్లికేషన్స్‌కా?" అన్నాడు ఆశ్చర్యంగా, "అక్కడి కెందుకు? వాళ్ళు డిటెకివ్‌లు తప్ప యింకేమీ తీసుకోరుగా?" అన్నాడు.

"అవుననుకోండి. ఒకవారం క్రితం ఆ ప్రొప్రయిటర్ కనిపించి మంచి సాంఘికాలేమయినా వుంటే తీసుకుంటానని చెప్పాడు. పోనీ ఒకసారి వెళ్ళి రాకూడదూ?" అన్నాడు.

"అయితే సరే. వెళ్ళి కలుసుకుంటాను." అన్నాడు సత్యమూర్తి.

"మంచిది. నేను పంపించానని చెప్పండి." అన్నాడాయన.

"అలాగే!" అని సత్యమూర్తి బయటికి వచ్చేశాడు సరిగ్గా తొమ్మిది గంటలకల్లా జాలీ పబ్లికేషన్స్ ఆఫీసు కొచ్చాడు. చిన్న చీటీ మీద తన పేరు, వచ్చిన పని గురించి వ్రాసి ప్రొప్రయిటర్ గదిలోకి పంపించాడు. అరగంట గడిచిందాకా ఆయన దగ్గరనుంచి పిలుపు రాలేదు. ప్యూన్ వచ్చి, "మిమ్మల్ని రమ్మంటున్నారు." అన్నాడు. సత్యమూర్తి లోపలికి అడుగుపెట్టి నమస్కారం చేసాడు. ఆయన కూడా ప్రతినమస్కారం చేస్తూ "రండి. కూర్చోండి." అన్నాడు. సత్యమూర్తి కూర్చోగానే, "మీరే కదూ సత్యమూర్తి." అని అడిగాడు.

"అవును." అన్నాడు.

"మీ పేరు విన్నాను. మీ రచనలు కూడా చాలా చదివాను. మీలాంటి పెద్ద రచయితల్ని ప్రత్యక్షంగా కలుసుకో గల్గినందుకు చాలా సంతోషిస్తున్నాను." అన్నాడు ఉత్సాహంగా.

సత్యమూర్తి నవ్వి ఊరుకున్నాడు.

"అయినా మీలాంటి పెద్ద రచయితలు ఇంత చిన్న కంపెనీలకు వస్తారని కలలో కూడా అనుకోలేదు సుమా!" అన్నాడు.

"ఇందులో పెద్దా చిన్నా ఏముంది? మీరు చేస్తున్నది కూడా సాహిత్య సేవేగా?" అన్నాడు సత్యమూర్తి.

"అవుననుకోండి. అయినా ఈ సత్యాన్ని అందరూ గుర్తించడం లేదుగా? డిటెక్టివ్ సాహిత్యం అంటే యింకా కొద్దిమందిలో నీచ భావం వుంది? దీనికి కారణమేమిటంటారూ?" అని అడిగాడు.

"బహుశా వాటివల్ల సాంఘిక ప్రయోజనం లేదని వాళ్ళ ఉద్దేశ్యమేమో." అన్నాడు.

"అయితే మీరూ ఒక రచయితేగా! మీరు చెప్పండి. వ్రాసిన ప్రతీ సాంఘిక రచనా సంఘంలో మార్పు తీసుకు రాగలుగుతోందంటారా?" అని సూటిగా అడిగాడాయన.

"అది ఆ రచనా సాహిత్యం మీదా, తీసుకున్న సమస్య మీదా ఆధారపడి వుంటుంది." అని ఆయన అనవసరంగా కాలం వృధా చేస్తున్నాడని గ్రహించి, "ఇప్పుడా చర్చంతా దేనికిలెండి?" అన్నాడు సంభాషణ మార్చాలన్న ఉద్దేశ్యంతో.

"నో..నో నో. మిస్టర్ సత్యమూర్తి. ఇది చాలా ముఖ్య విషయం. నేను మీ గురించి మర్చిపోయి ఏదో మాట్లాడుతున్నాననుకోకండి. ఇదంతా మీ కోసమే." అని, "ఏదీ? మీరు పట్టుకొచ్చిన రచన యిటు యివ్వండి" అన్నాడు చెయ్యి చాపుతూ. సత్యమూర్తి ఫైలు తెరిచి స్క్రిప్ట్ తీసి టేబుల్ మీద పెట్టాడు. అది ఆయన చేతిలోకి తీసుకుని అటూ యిటూ త్రిప్పి ముందు పేజీలెన్నో చూసాడు. సుమారు మూడు వందల పైబడి వున్నాయి.

ఆయన చప్పరిస్తూ, "కష్టపడి మీరింత స్క్రిప్ట్ వ్రాశారు. ఏం ప్రయోజనం చెప్పండి?" అన్నాడు. ఆయన ధోరణేమిటో అర్థంకాక సత్యమూర్తి తెల్లబోయి చూసాడు. గభాలున "అంటే నా ఉద్దేశ్యం ఇదంతా దండగని" అన్నాడు. సత్యమూర్తికి గుండె పగిలినంత పనయింది

"మీరు మరోలా అనుకోకండి. సింపుల్‌గా ఒక వంద పేజీల్లో ఏదైనా డిటెక్టివ్ నవల వ్రాస్తే ప్రింట్ చెయ్యడం మాకూ తేలిక. మీకూ, ఎక్కువ గిట్టుబాటవుతుంది ఇకపోతే వ్యాపార దృష్టితో ఆలోచించినా మా నవలలు మార్కెట్‌లో దిగిన వెంటనే అమ్ముడుపోతాయి. ఇక ఈ సాంఘికాలు అంటారా! ఎవడు కొంటాడు చెప్పండి? ఇవి ప్రింట్ చెయ్యడానికా ఎక్కువ ఖర్చుపెట్టాలి అందుకు ధర కూడా ఎక్కువ పెట్టాలి. మూడు నాలుగు రూపాయలు పెట్టి ఎవరు కొంటారు? నూటికి పది అమ్మడం కూడా కష్టం. స్టాక్ అంతా నిలవ వుండిపోతే యిక మాకు టర్నోవర్ ఎలా? చెప్పండి. నష్టానికి వ్యాపారం చెయ్యగలమా?"

"అయితే ఏం చెయ్యమంటారు?" విసుగ్గా అడిగాడు సత్యమూర్తి.

"నా మాట విని మీరు కూడా డిటెక్టివ్‌లు రాయండి. అప్పుడు మీరిలా మా దగ్గరికి రానక్కర్లేదు. మేమే మీదగ్గరి కొచ్చి స్క్రిప్ట్ తీసుకుంటాం." అని సలహా యిచ్చాడు.

"థాంక్స్. ఇక మీదట మీ సలహా పాటిస్తాను. ప్రస్తుతం దీని విషయం తేల్చేస్తే..?" అంటూ నసిగాడు సత్యమూర్తి.

"తేల్చడానికేముంది? ఇంతంత పెద్ద నవల్స్ నేను టేకప్ చెయ్యలేను. ఏదైనా మంచి డిటెక్టివ్ రాసి పట్రండి. తప్పకుండా తీసుకుంటాను." అన్నాడు. ఇక తప్పని సరయి సత్యమూర్తి తన పరిస్థితి నంతా వివరించి చెప్పాడు.

"మీ దగ్గర సిగ్గు విడిచి చెపుతున్నాను. ఈ పూట యింట్లో బియ్యానికి కూడా లేవు. మిమ్మల్నే నమ్ముకుని వచ్చాను. శ్రీనివాసరావుగారు మిమ్మల్ని కలుసుకోమంటే ఎంతో ఆశపడి వచ్చాను. ప్లీజ్. ఈ ఒక్కసారికి తీసుకోండి." అంటూ ఎంతో ప్రాధేయ పూర్వకంగా బ్రతిమాలాడు. ఆయన ఛైర్లో పడుకుని కాస్సేపు ఏదో దీర్ఘంగా ఆలోచించాడు. తర్వాత ఒక నిశ్చయాని కొచ్చి, "ఆల్ రైట్ మీరింతగా ప్రాధేయపడుతున్నారు కాబట్టి, అదీగాక మా కో పబ్లిషర్ శ్రీనివాసరావు పంపించాడు కాబట్టి మీ నవల నేను టేకప్ చేస్తున్నాను. తీసుకోండి" అంటూ పర్సు తీసి ఐదు పదు లివ్వబోయాడు.

"ఇంతేనా?" అన్నాడు సత్యమూర్తి.

"అవును. ఇంతకంటే ఎక్కువెవరిస్తారు?" అని అడిగాడాయన.

"ఈ నవలకి కనీసం రెండు వందలైనా యిస్తారు"

"అయితే యింకేం? నిరభ్యంతరంగా తీసుకెళ్ళి అమ్ముకోండి నన్ను బ్రతిమాలడం దేనికి?" అంటూ స్క్రిప్ట్ తిరిగి యిచ్చేస్తూ, "యిక వెళ్ళి రండి" అన్నాడు. సత్యమూర్తి మంచి యిరకాటంలో పడిపోయాడు. తన రక్తంతా ధారపోసి వ్రాసిన ఒక ఉత్తమ సాహిత్యాన్ని అంత తక్కువ ధరకి అమ్మడమా! లేక వచ్చిన ఆ కొద్ది మొత్తంతో సంతృప్తిపడి ప్రస్తుత అవసరాలు గడుపుకోవడమో తేల్చుకోలేకపోయాడు. దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

"ఇంకానిలబడ్డారేం? ప్లీజ్. వెళ్ళిరండి నాకింకా వేరే పనులున్నాయి" అన్నాడాయన ఈసడింపుగా. సత్యమూర్తికి తల కొట్టేసినట్లయింది ఇక అక్కడ వుండలేక బయటికొచ్చేశాడు మధ్యాహ్నం ఒంటి గంట దాకా తిరిగాడు. ఎక్కడికి వెళ్ళినా చుక్కే ఎదురయింది. విసుగుపుట్టి యింటి మొహం పట్టాడు.

బట్టలు విప్పుతూండగా సుశీల అంది. "లేవండి భోంచేద్దురు గాని"అని. సత్యమూర్తి ఆశ్చర్యంగా ఆమె మొహంలోకి చూసాడు

"బియ్యం అవీ ఎక్కడ్నించి వచ్చాయి. మీయింటి కెళ్ళావా?" అని అడిగాడు.

"లేదు." అని జవాబిచ్చింది.

"మరెక్కడించి వచ్చాయి? మీయింటికే వెళ్ళుంటావు. నామొగుడు అసమర్థుడై తీయాడనీ రెండు రోజుల్నించి పస్తులుంటున్నామని మీనాన్నతో మొరపెట్టుకుని వుంటావ్? అవునా?" అన్నాడు. కోపంగా.

"లేదండి? నేనసలు అక్కడికి వెళ్ళనేలేదు". అంది. "సుశీ!" బిగ్గరగా అరిచాడు సత్యమూర్తి. "అబద్ధమాడకు నన్నవమానించడానికి కాకపోతే యిదంతా ఏమిటి? నేను ఆనాడే చెప్పాను. నన్ను చేసుకుని నువ్వేమీ సుఖపడలేవని, కోటీశ్వరుడైన మీ నాన్నని విడిచిపెట్టి రావద్దని. కాని నువ్వు వింటేనా? ప్రేమనీ, సాహిత్యాభిలాషని ఆశయాలకి పోయి నీజీవితం నువ్వే

రచయిత

వాళనా చేసుకున్నావు. వాళ ఇవిలా దాపురించి మమ్మకూడా వాళనం చేశావ్! ఉద్రేకంగా అతనన్న మాటలకి—

సుశీల కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి. గొంతు గాద్గదికంగా తయారైంది. "మన పెళ్ళివిషయంలో మాట పట్టింపులు వచ్చిన దగ్గరనుంచీ ఈనాటి వరకూ నేనా గడప తొక్కనే లేదు ఆయనదగ్గర లక్షలుంటే వుండొచ్చు అంతమాత్రానికి ఏదో కష్టాలు వచ్చాయని అభిమానం చంపుకుని ఆయన దగ్గరికి వెళతా ననుకున్నారా? విగా కిష్టం లేని పనిచేస్తానా? అంత వెళ్ళే ఉద్దేశ్యమే వుంటే ఈరెండు రోజుల్నించి పస్తులు పడుకోవడం దేనికి?" అంది ఆమెకూడా ఉక్రోషంగానే

సత్యమూర్తి కొంచెం ఆలోచనలో పడ్డాడు.

"మరయితే అవన్నీ ఎక్కడ్నించి వచ్చాయి?" అని అడిగాడు.

"ప్రక్కింటి వాళ్ళదగ్గర అప్పుతీసుకొచ్చాను" అంది.

"ఆమాట సత్యమూర్తికి ఎంతో బాధ కలిగించింది. అయినా ఏం చేస్తాడు? ఇంకా నయం. ఎక్కడో అక్కడ అప్పైనా తీసుకొచ్చి సుశీల ఆ పూట గడుపుతోంది. అందుకే యింకేమీ మాట్లాడలేక పోయాడు. నిజానికి తీర్చగలిగే వాడికి అప్పుకాని లేనివాడికేమిటి? అది భిక్షతోనే సమానం.

"భోజనానికి లేవండి." అంది సుశీల, అతని పరధ్యాన్నం గుర్తించి. ఇద్దరూ భోజనానికి కూర్చున్నారు. సగపెడ తింటూండగా సుశీల అంది. 'పోనీ ఏదైనా ఉద్యోగం చూసుకో కూడదూ?" అని అది ఆమె అభిప్రాయం కాదని సత్యమూర్తికి తెల్సు. "బాగానే వుంటుంది. కాని యిచ్చేవాళ్ళు ఉండొద్దూ?" అన్నాడు.

"మీకేం? బి. ఏ. పాసయ్యారు ఆ మాత్రం దొరకదూ? సత్యనారాయణగారికి ఎవరో కంపెనీ మేనేజర్ తెలుసుట. ఆయన్ని కలుసుకుంటే మీకు తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది" అంది. ఆమె ఎంతో ఉబలాట పడడం చూసాడు.

"అయితేసరే. వెళ్ళి కల్సుకుంటాలే" అన్నాడు

"ఫోంచేసి ఈపూటే వెళ్ళి కలుసుకోండి. ఇవ్వాళ ఆయనికి శలవుట. మధ్యాహ్నం యింట్లోనే వుంటానని చెప్పారు." అంది.

అప్పుడే సుశీల ఆయనతో అన్నీ మాట్లాడి వుంచిందని గ్రహించాడు. తనుకూడా ఆలోచించ సాగాడు. అదే మంచిదని తోచింది. దినదిన గండంగా ఎన్నాళ్ళిలా బ్రతకడం? ప్రతీనెలా ఏదోకొంత నికరాదాయం, వస్తూంటే యిక ఈ ఆర్థిక బాధ వుండదు. వీలునిబట్టి ఈ రచనా వ్యాసంగం కొన సాగించవచ్చు ననుకున్నాడు. ఈ నిశ్చయానికి రాగానే సత్యనారాయణగార్ని కలుసుకోవడం చాలా అవసరం అని తోచిందతనికి.

మధ్యాహ్నం సత్యమూర్తి వెళ్ళేసరికి ఆయన పడక కుర్చీలో పడుకుని పేపర్ చదువు కుంటున్నారు. సత్యమూర్తిని చూడగానే "రండి, రండి" అని ఆహ్వానించి ఎదురుగావున్న కుర్చీ చూపించాడు. ఆ తర్వాత, "ప్రొద్దుట అమ్మాయి ద్వారా మీ గురించి విన్నాను. పరిస్థితంతా చెప్పింది. ఉద్యోగం చెయ్యడంలో మీకేమీ అభ్యంతరం లేకపోతే నాక్కతెలిసున్న కంపెనీ మేనేజర్ ఒకతనున్నాడు. రేపు ఉదయం పదింటికల్లా వస్తే వెళ్ళి కల్సుకొందాం.' ఏమంటారు?" అని అడిగారు సత్యనారాయణ గారు.

"అల్లాగే! రేపు పదింటికి మిమ్మల్ని కల్సుకొంటాను శలవ్" అని నమస్కారం చేసి వచ్చేశాడు.

మర్నాడు పదింటికి 'యిద్దరూ ఆ కంపెనీ మేనేజర్ దగ్గరికి వెళ్ళారు. సత్యమూర్తిని బయట కూర్చోబెట్టి, ముందు సత్యనారాయణగారు లోపలి కెళ్ళి మేనేజర్‌కి పరిచయం చేస్తూ, "నేను చెప్పింది ఇతని గురించేరా? ఏదో తీసుకొచ్చినందుకు నామాట దక్కించు" అన్నారు.

"అలాగేలేరా! నీమాట కాదంటానా! ఖాళీలు లేకపోతేగాని, ఉండగా బాధేముంది? నీకెందుకు నువ్వు ఆఫీసుకెళ్ళు. నేను ఎపాయింట్‌మెంట్ ఆర్డరిస్తే సరిగదా!" అన్నాడు.

"అయితే నేను వస్తారా! వెళ్ళొస్తా మిస్టర్ సత్యమూర్తి! సాయంత్రం యింటిదగ్గర కలుసుకుందాం." అని ఆయన వెళ్ళిపోయాడు. మేనేజర్ సత్యమూర్తివైపు తిరిగి, "నిలబడేవున్నారేం, కూర్చోండి" అని ఎదురుగా వున్న కుర్చీ చూపించి, "మీరు గ్రాడ్యుయేట్ అని చెప్పాడు. ఏవి మీ సర్టిఫికేట్స్?" అని అడిగాడు. సత్యమూర్తి తీసి చూపించాడు ఆయన అవి పరీక్ష చేస్తుండగా తలుపులున స్ప్రింగ్ డోర్సు తెరచుకొని ఒక ఇరవై యేళ్ళ యువతి అకస్మాత్తుగా లోపలికొచ్చింది. ఆమె వస్తూనే సత్యమూర్తిని చూసి, "ఎవరు సత్యమూర్తిగారా? నమస్కారమండి." అంటూ పలుకరించింది. మేనేజర్ ఆశ్చర్యపోతూ, "ఏమిటీ వీరు నీకు తెలుసా?" అని అడిగారు కూతుర్ని.


"తెలియక పోవడమేమిటి డాడీ! సత్యమూర్తి గారని ప్రఖ్యాత రచయిత. రెండేళ్ళ క్రితం మా కాలేజీలో సన్మానం కూడా చేసాం. అదీగాక నా ఫ్రెండ్ సుశీలలేదూ? రావు బహద్దూర్‌గారమ్మాయి. ఈయన్ని లవ్‌మేరేజి చేసుకుంది." అంది నవ్వుతూ.

మేనేజర్ ముఖంలో అనేక మార్పులొచ్చాయి. అవిపైకి కనబడనీయకుండా కూతుర్ని గంభీరంగా, "ఇంతకీ ఇప్పుడెందుకొచ్చావ్" అని ప్రశ్నించారు.

"షాపింగ్‌కి వెళుతున్నాను. ఒక వందరూపాయలు కావాలి డాడీ." అంది గోముగా. ఆయన మారు మాట్లాడకుండా డబ్బుయిచ్చి పంపించేసాడు. ఆమెవెళ్తూ, "వస్తాను సత్యమూర్తి గారూ!" అని చకచక బయటికి వెళ్ళిపోయింది ఆ తర్వాత పది నిమిషాలసేపు మేనేజర్‌గారు ఏదో గంభీరంగా ఆలోచించాడు. ఆతర్వాత సత్యమూర్తి మూర్తివైపు చూస్తూ, "మీలాంటి పెద్ద రచయితల్ని కలుసుకోగల్గినందుకు చాలా సంతోషంగావుంది. మీ రచనలు నేను కూడా చదివాను. కాని రెండేళ్ళనుంచీ పత్రికల్లో మీపేరు కనిపించడం లేదే?" అడిగారు అనుమానంగా.

"ఆరోగ్యం సరిలేక ఈమధ్య ఏమీ రాయలేదు లేండి" అని సమాధాన మిచ్చాడు. నిజానికి తను వ్రాసినా వేసుకోవడం లేదని ఎలా చెపుతాడు? ఏదో అభిమానం చంపుకోలేక అబద్ధమాడాల్సి వచ్చింది.

"దట్సాల్‌రైట్. ఒక రచయితగా మిమ్మల్ని-



గౌరవిస్తాను. అభిమానిస్తాను. అంతేకాని ఒక గుమాస్తాగా మిమ్మల్ని నా దగ్గర వేసుకోలేక పోతున్నందుకు క్షమించండి" అన్నాడాయన ఒక్కసారిగా.

సత్యమూర్తి పాతాళుడై పోయాడు.

"కారణం తెలుసుకోవచ్చా?" అన్నాడు హీన స్వరంతో.

"ఏముంది. సాధారణంగా రచయితలు స్వతంత్ర ఆలోచనలతో ఎప్పుడూ వూహాలోకాల్లో వుంటారు. యాంత్రికంగా చెయ్యవల్సిన గుమాస్తాగిరీ వాళ్ళు చెయ్యలేరు. దీనికి ఎంతో ఓర్పు కావాలి. తిట్టినా పడి వుండాలి. పిలిచినప్పుడల్లా పలకాలి. అంత కంటే ఆత్మాభిమానం చంపుకు బతకాలి. అవని మీరు చెయ్యలేరు" ఒక్కముక్కలో తేల్చేశాడు.

"ఫర్వాలేదుసార్! మీరు చెప్పినట్లే పడుచు కుంటాను."

రచయిత

"నో, నో, మిస్టర్ సత్యమూర్తి. ఏదో పరిస్థితులకి తల ఒగ్గి తాత్కాలికంగా ఈనాడు విన్నా, ఎప్పటికైనా మీకూ మాకూ కూడా యిబ్బందే. మీరీ పని చెయ్యలేరు. మీరు ఒక రచయితగానే గౌరవంగా వుండడం మంచిది." అన్నారాయన.

"అదికాదుసార్.....!" సత్యమూర్తి యింకా ఏదో చెప్పబోయాడు. ఆయన మధ్యలోనే అందుకొని "నేనొక అభిప్రాయానికి వస్తే అది ఎప్పటికీ మారదు సత్యమూర్తి గారూ! నామాట విని వెళ్ళిరండి" అన్నాడు.

సత్యమూర్తి విచారంగా యింటికి చేరుకున్నాడు. సుశీల ఆతృతగా గుమ్మం దగ్గర నిలబడి అతని రాకకోసం ఎదురుచూస్తోంది. తీరా సత్యమూర్తి వచ్చాక, పలుకరిద్దామని కూడా ఏమీ



అడగలేకపోయింది. దానికతను గంభీరంగా వుండడమే కారణం. భార్యతో ఒక్కమాటకూడా మాట్లాడలేదు. భోజనాలదగ్గర కూడా యిద్దరూ మౌనంగానే వున్నారు. భోంచేసి సత్యమూర్తి తన గదిలోకి వెళ్ళిపోయి తలుపువేసికొని పడుకున్నాడు. సాయంకాలమైంది. ఐదుగంటలకి సత్యమూర్తి బయల్దేరాడు. ఎక్కడెక్కడో తిరిగొచ్చాడు. రాగానే కాళ్ళూ చేతులూ కడుక్కొని తిన్నగా తనగదిలోకి వెళ్ళిపోయాడు. ఆరోజంతా అతని ప్రవర్తన చాలా వింతగా వుంది. దానికి కారణమేమిటో సుశీలకి ఎంత ఆలోచించినా అంతుపట్టలేదు.

రాత్రి 9 గంటలవుతోంది. సుశీల అతని గది కిటికీ దగ్గరికెళ్ళి తొంగి చూసింది. అతను టేబుల్‌దగ్గర కూర్చుని ఏదో వ్రాస్తున్నాడు. ఆ సమయంలో పిలిస్తే అతనికి ఆలోచనా భంగం కల్గుతుందని సుశీల పిలవకుండానే వెళ్ళిపోయింది.

మర్నాడు తెల్లవారింది. బాగా బారెడు పొద్దెక్కింది. అయినా సత్యమూర్తి గది తలుపులు తెరుచుకోలేదు. సుశీల తలుపుతడ్తూ రెండుమూడు సార్లు పిలిచింది. లోపల్నించి ఎలాంటి జవాబు రాలేదు. ఈసారి దబదబ బాదుతూ కనీసం అరడజనుసార్లైనా పిలిచింది. అప్పటికీ సమాధానం రాలేదు. చుట్టుప్రక్కలవాళ్ళని పిలుచుకొచ్చింది. వాళ్ళుకూడా ఎన్నిసార్లు పిలిచినా లాభం లేకపోవడంతో ఇక తప్పని సరయి తలుపులు బద్దలు కొట్టారు. సుశీల ఆతృతగా లోపలికెళ్ళి చూసింది. మంచం మీద సత్యమూర్తి శవం నిశ్చలంగా, నిర్మలంగా పడివుంది. ప్రక్కనే టేబుల్‌మీద రెండు ఉత్తరాలు, ఒక విషపు సీసా కనిపించాయి. సుశీల ఆతృతగా ఉత్తరాలు తీసి చదివింది. ఒకటి తను ఆత్మహత్య చేసుకుంటున్నానని తన మరణంతో ఎవరికీ సంబంధం లేదనీ వ్రాసింది. రెండోది సుశీలకి,

"సుశీ,


బ్రతికుండి నిన్ను ఏవిధంగానూ సుఖపెట్టలేకపోయాను. నేను మరణించాక నీ తండ్రిదగ్గరికెళ్ళి సుఖంగా వుంటావని ఆశిస్తూ ఈ దారుణానికి ఒడిగడుతున్నాను. నన్ను క్షమించు. ఇట్లు,

నీ అభాగ్యుడు,

సత్యమూర్తి."

అని వుంది.

సుశీల గొల్లుమని అతని శవంమీద పడి ఏడ్చింది. ఆ శోకమూర్తిని ఎవరూ ఓదార్చలేక పోయారు. కొన్ని గంటల్లోనే ఈ విషయం వూరంతా పాక్కిపోయింది. రావు బహద్దూరుగారు కూడా వచ్చారు. బ్రతికుండగా ఒక్కరూ సాయం చేయలేదు. కాని సత్యమూర్తి మరణవార్త వినగానే విరివిగా చందాలు మాత్రం యిచ్చారు. ఆ డబ్బుతోనే సత్యమూర్తి అంత్యక్రియలు ఎంతో ఘనంగా జరిగాయి. మంచి గంధపుచెక్కలతో దహనం చేశారు. సాహిత్యలోకంలో ధృవతారగా వెలుగొందాల్సిన ఒక రచయిత లేడని అందరూ ఎంతో యిదిగా వాపోయారు. కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ ఆ యిల్లు విడిచి కన్నవారింటికి చేరుకుంది సుశీల.



....చెప్పిపోవడం కాదు!

'కె. రామలక్ష్మి'

'స్వసుఖం ముందా? కుటుంబం బాగు ముందా? నా ప్రేమా, ఆపేక్షలను కాదని నా కుటుంబాన్ని విధిసీ ముందుంచుకుని కాలం గడపనా?' అంటూ చదువుకుని ఉద్యోగం చేసుకుంటూ ఆధునిక సంఘంలో వ్యక్తిగా బ్రతుకుతున్న ఒక కన్నెపిల్ల వాపోయినప్పుడు, అయ్యోపాపం అనిపించక తప్పదు. ఒక వీరరచయిత్రి సూచన ప్రకారం అయితే 'ఉంచుకో' అనో 'లేచిపో' అనో అనేయడం కూడా చాలా సులభం. కాని సమస్యకది పరిష్కార మవుతుందా అని.

'మా నాన్నగారు చండశాసనులు. తమ్ముళ్ళకి సహితం వివాహాలు చేసి కట్నాలు పుచ్చుకుని ఊరుకున్నారు. నేను ఉద్యోగం చేస్తున్నాను. నా చెల్లెలుకూడా ఒకత్తె ఉంది. దాని ధోరణీ నాలాగే తయారయేలా ఉందనడానికి వెనుకతీయ నక్కర లేదు. చదువు పూర్తవడానికి కొంచెమే వ్యవధి. అయితే నాన్నగారప్పుడే ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు.. మా వివాహం విషయం ఎవరూ ఎత్తరు సరికదా అమ్మకూడా నమ్మల్ని బ్రతిమాలుతుంది—నాన్నకి కోపం తెప్పించవద్దని. ఆయనకి కోపంవస్తే చండశాసనుడు. మాటలతోనే చంపుతారు. కాని ఇప్పుడీయన నా జీవితంలో ప్రవేశించారు. నన్ను పెళ్ళిచేసుకుంటా నన్నారు. నాన్నగారికి కోపం వస్తుందని అమ్మ ఊరుకుంటుంది. నేనేం చెయ్యాలి? ధైర్యంచేసి నాన్నగారితో చెప్పేసి పెళ్ళి చేసుకో అంటుంది చెల్లి.' అంటూ ఉద్యోగంఅయిన కన్నెపిల్ల ప్రశ్నావళికి ఉత్తరం రాసింది.

విచిత్ర భ్రమణంలా సాగుతున్న మధ్య తరగతి సంసారాల ఇలా కథ తెగింది ఏ ఆడపిల్లో నరక్కపోతే—అంతే ఉద్యోగము లైన కుమార్తెల వివాహపుబాధ్యత అంతగా పీడించదు తల్లి తండ్రులని. అందుకే వారంతగా పట్టించుకోరు ముందు. తరువాత ఏముంది. కాలం చేయిజారి పోతుంది అందుకే ఇలాంటి అవకాశం వచ్చినప్పుడు కొంచెం తెగువ చూపించడంలో అమ్మాయి స్వార్థం ఏముంటుంది? ఇప్పుడే తెగించక పోతే తరువాత ముందడుగు వేయాలంటే ధైర్యం ఎక్కడొస్తుంది? ఇప్పుడు వ్యక్తిగా నిలబడి ఒక నిర్ణయం చేసుకుని తండ్రికి చెప్పకల్గితే—తరువాతి చెల్లెలికి కూడా ఓరకంగా దారి చూపినట్టు అవుతుంది. కోపం తెచ్చుకొందుకు తండ్రికి మాత్రం కారణం ఏమిటి? ఒక్క కూతురి సంపాదన పోతుందన్న భయం తప్పించి?... హాయిగా బ్రతకవలసిన జీవితాలు చీకటిగా

డాక్టరు కబుర్లు

సముద్రంనుంచి ఆంటీ బయోటిక్స్

సముద్రస్నానం మంచిదనే లోకోక్తి ఉంది. ఇది మూఢ నమ్మకం అనేవారు కొందరు. మూఢనమ్మకం కాస్త నిజమని శాస్త్రకారులు చెప్తున్నారు.

సాధారణంగా 'నేల'మీద ఉండే ఎన్నో క్రిములమీద సముద్ర జలం ఆంటీ బయోటిక్స్ (పెన్సిలిన్ వగైరా) మందులలాగ పని చేస్తుంది. నావలలో పనిచేసే వారికి కురుపులు, వ్రణాలు తక్కువగా ఉండటం నావలమీద వైద్యులు గమనించారు. నేలమీద ఇవి ఉన్నవారికి కూడా సముద్ర యానంతో మంచిగుణం కలిసిస్తుందిట.

పరిశోధకులు సముద్రపునీటిని అనుశీలిస్తున్నారు. అందులో నుంచి కొత్త ఆంటీబయోటిక్ మందులు తయారు చేస్తున్నారు.

పెన్సిలిన్ని స్టాపిలో కోక్కస్ అనే క్రిమి చావదు. కాని సముద్ర



జలం ఆంటీబయోటిక్ దానిని నాశనం చేస్తుంది.

పేగులలో, ఊపిరి తిత్తులలో, జననేంద్రియాలలో 'గ్రామ్—నెగటివ్' రకం సూక్ష్మక్రిములు ఉంటాయి. ఇవిమాత్రం ఈ మందుకి చావవు!


హెచ్. ఎల్. హెర్జ్సన్సాన్
(కాపీరయిటు)

... లేచిపోవడంకాదు

భారంగా తయారుచేసే హక్కు తండ్రి అయినంత మాత్రాన ఆయన కెవరిచ్చారు? కొడుకుల విషయంలో బాధ్యతలు తెలిసిన వ్యక్తికి కూతురి జీవితంతో తేలికగా ఆడుకునే హక్కు ఎలావచ్చిందో— పెళ్ళికి గంతెవరు కడతారన్నట్టు—ఎవరో ఒకరు తెగించాలి. తప్పదు. మేజరయిన అమ్మాయి, జీవితంలో ఏంకావాలో తెలిసిన అమ్మాయి — హాయిగా కోరుకున్నవాణ్ణి కళ్యాణం చేసుకోవచ్చు. ఆత్మగౌరవ కళ్యాణాలు అక్కడా అక్కడా జరుగుతునే ఉన్నాయి. కాని వాటిని మన సంఘం యింకా ఉంచుకోవడం కిందే లెక్కవేస్తుంది. కనుకనే—హాయిగా లీగల్‌గా రిజిస్ట్రారుముందు కళ్యాణం చేసుకోవాలి— దేవాలయంలో దండమార్పిడి పెళ్ళికి సాక్షి ఎవరు ?

వివాహపు వయస్సు దాటిపోయిన కన్నెపిల్లలని ఇంట్లోవాళ్ళు గౌరవంగా చూడరు సరికదా— ఆమె సంపాదనమటుకు అందరికీ స్వంతం అనుకుంటారు. ఇలాంటి దారుణాలు ఈ రోజులలో ఎక్కువే జరుగుతున్నాయి. కన్నవారిలా చేస్తారా ? అంటూ నిలవేస్తారుగాని కంటికెదురుగా కన్పిస్తున్న విషయాలని పట్టించుకోరు —

వ్యక్తిత్వంకల అమ్మాయిలు మామూలు వాళ్లకంటే నిశ్చింతగా ముందుకు వచ్చి తమకు నచ్చినవారిని పెళ్లిచేసుకోవచ్చు. ఆ పెళ్లి...బొత్తిగా ఊహల్లో కాకుండా నేలమీద కాలూని ఉండాలన్నదే నే చెప్పేది. స్వేచ్ఛ కావాలంటే లేచిపో అనడం సులభమే. కాని ఆ స్వేచ్ఛలో రెక్కలు తెగకుండా చూసుకోవడంలోనే ఉంటుంది — బాధ్యతలు జీవితపు విలువలు తెలుసుకున్న అమ్మాయి. ప్రేమ గుడ్డిది కావచ్చుగాని మనం గుడ్డి కానక్కరలేదు గదా ? ప్రేమకోసం అంటూ జీవితాన్ని ముళ్లదారిన పట్టించుకోడం అవివేకం. అందుకే చదువుకుని ఉద్యోగం చేస్తూ పెళ్లికాకుండా ఉన్న అమ్మాయిలు- ప్రేమకోసం లేచిపోకూడదు. ప్రేమకోసం కుమిలిపోవడం అంతకంటే కూడదు. ప్రేమకోసం హాయిగా ధైర్యంగా పెళ్లి చేసుకుని తలెత్తుకుని తిరగాలి. ఆ ధైర్యాన్నివ్వాలి విద్యాగంధం. అంతేగాని బరి తెగించడానికి కాదు. ●



everest/340cr/PP TL/

సీరియల్



జ రి గి న క థ

కృష్ణమోహన్‌కి కళ్ళు కనిపించవు. అతని గుడ్డితనాన్ని కప్పిపుచ్చి చెల్లెలు భానుమతి నిచ్చి పెళ్ళిచేస్తాడు రవికాంత్. నిజం తెలిసిన తర్వాత కూడా భానుమతి చలించదు. భర్తే దైవంగా కృష్ణమోహన్‌ని పూజిస్తూ అతని ఆదరణలో మురిసిపోతూ వుంటుంది. కృష్ణమోహన్ చెల్లెలు మాధవి. భానుమతిలో సహనశక్తి, మనో నిబ్బరం మాధవిని ఆశ్చర్యపరుస్తుంది. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా వుంటుంటారు. కృష్ణమోహన్ కళ్ళు పరీక్షించే నిమిత్తం తమ్ముడు సారధిని రప్పిస్తుంది భానుమతి ఒక పెద్ద డాక్టర్ని సంప్రదించి ఆపరేషన్‌కి ఏర్పాట్లు చేయిస్తా౦. ఆపరేషన్ విజయవంతమవుతుంది. కృష్ణమోహన్‌కి కళ్ళు వస్తాయి. సారధి, మాధవి అన్యోన్యతని కనిపెట్టి వారిద్దరికీ వివాహం జరిపిస్తుంది భానుమతి.

7

మళ్ళా మాధవి వచ్చేవరకు ఆ గృహం నిశ్శబ్దంలో విలీనమై పోయింది.

మాధవి రావడమే తడవుగా వదినెను కౌగలించుకుని ముద్దులవర్షం కురిపించేసింది.

'అబ్బ! ఎంత బెంగగా వుందో చెప్పలేను వదినా? ఏమీ తోచక యిదయిపోయాననుకో! అర్ధరాత్రి అవగానే మెలుకువ వచ్చేది. పారిపోయివచ్చి నీ ఒడిలో వాలిపోవాలన్పించేది. కాని ఎలా?' అన్నదామె.

'సరేలే తల్లీ! కాఫీ త్రాగి కాస్త మీ అన్నగారిని చూడు వెళ్ళి. నీ మీద బెంగతో తల్లడిల్లి పోతున్నారు అన్నాహారాలు మాని' అన్నది భానుమతి.

'అయితే వస్తానుండు' అంటూ వెంటనే అన్నదగ్గరకు పరుగెత్తింది మాధవి. మాధవి, సారధుల రాకతో ఆ గృహం తిరిగి ఆనందోత్సాహాలతో కళ కళలాడింది.

సారధి డాక్టర్ విల్సన్ హాస్పిటల్లో డాక్టర్‌గా జాయినయ్యాడు. పది రోజుల్లో యిల్లు ఒకటి అద్దెకు కుదుర్చుకుని మాధవినికూడా తీసికెళ్ళాడు. భానుమతి వెంట వెళ్ళి రెండు రోజులుంది. తిరిగి వస్తూ అన్నదామె.

'రధీ! మాధవి మనస్సు నొచ్చుకుంటే యిూ నీ అక్కకెలా వుంటుందో గ్రహించగల వనుకుంటాను.'

తర్వాత మాధవివంక చూసింది.

'రధి నా తమ్ముడని నా దగ్గరలా అల్లరి చేసేవు మాధవీ! వాడు మగవాడనీ నీకు భర్త అనీ కాస్త జ్ఞాపకం వుంచుకో.'

'ఆ! రధీ! ఒక రహస్యం—కేరమ్స్ ఆడడం నీ కెంత బాగా వచ్చినా మా మాధవిముందు ఓటమి అంగీకరించు ఎల్లప్పుడూ. అదే మంత్రం. మాధవి సంతోషించాలన్నా శాంతించాలన్నా' అన్నది భానుమతి.

ఆ తరువాత ఇరువురూ నవ్వారా మాటలకు.

* * *

కృష్ణమోహన్ మళ్ళీ మద్రాసు ప్రయాణమౌతూన్నాడా రోజు.

'ఈ సారి త్వరగా రావడం పడదనుకుంటాను—పోనీ నువ్వుకూడా రాకూడదా' అన్నాడు

భర్త బట్టలు సర్ది సూట్‌కేస్ మూస్తున్న భానుమతి ఆ మాట విని తలెత్తింది.

'ఏం? దొరగారు వియోగాన్ని భరించలేక పోతున్నారా?' మృదువుగా పరిహాసం చేసిందామె.

'అందుకేగదా? యిూ ప్రార్థన! నాన్నగారెలాగూ కొన్నాళ్ళు మాధవిదగ్గరే వుండి పోవాలనుకుంటున్నారు గదా! ఇక నువ్వు ఒక్కదాని విక్కడ ఎందుకు?' అన్నాడతడు.

రెండు మూడు నిమిషాలవరకూ ఆలోచిస్తూ వుండిపోయిందామె. తర్వాత భర్త వంక చూస్తూ అన్నది.

'ఇద్దరమూ వుండాలంటే మద్రాసులో కాస్త డబ్బు అవసరమని తెలుసుకోండి. మీతో చెప్పాలనుకుంటూనే మరిచి పోతున్నాను. మాధవి పెళ్ళికి శ్యామల దగ్గరనుంచి మూడు వేలు తీసుకున్నాను. అమ్మ యివ్వవలసిన పది వేలూ సారధికి యివ్వాలనుకుంటున్నాను.

ఎందుకంటే వాడు మొదటినుంచి కలిగిన యింట్లో పెరిగాడు. ఒకేసారి పేదరికాని కలవాటు పడలేడు. అదీగాక ఫారిన్ రిటర్న్డ్ గదా! కాస్త హోదా అదీ మెయిన్ టెయిన్ చెయ్యాలి. వాడి స్టేటస్‌కు ఖర్చు పెట్టుకోమని యివ్వడం లేదనుకోండి.

మాధవి పేరిట బ్యాంకులో వుంచమంటాను. మీ రేమంటారు' అన్నది భానుమతి.

అత డామెవంక చూస్తుండి పోయాడు ముగ్ధుడై.

'ఏమి టలా చూస్తున్నారు?'

'భానుమతి లేకపోతే యీ యిల్లు ఏమయ్యేదా అని చూస్తున్నాను' అన్నా డతడు.

'లేకుండా పోలేదుగదా? ఏదో అయిపోవానికి' అన్న దామె.

'ఇంత నిరాడంబరంగాని నిశ్శబ్దంగా యిన్ని పనులు ఎలా నిర్వహించ గలిగావ్ భామా?! స్త్రీ నిరాడంబరంగా వుండాలని వాంఛించేదరంటారా?!' సందేహాన్ని వెలిబుచ్చా డతడు.

'అని సామాన్యుల వుద్దేశ్యం! కానీ స్త్రీ ఆడంబరం చూపించిందెక్కడో కొంచెం ఆలోచించండి.

చావు బ్రతుకులమధ్య వూగిపోయి బిడ్డకు తల్లి అవుతుంది. అందులో ఎంత ఆడంబరం వుందంటారు? అందు కామె రాణి కావాలని వాంఛించదు. నే నెంత కష్టపడ్డానని వాపోతుందా?

భర్తకోసం, బిడ్డలకోసం తన అభిరుచుల్ని, ఆశయాలను విస్మరిస్తుంది కానీ అలా చేశానని ఆర్భాటం చేయదే?! సంసారాన్ని సక్రమంగా నిర్వహిస్తుంది, పంచవర్ష ప్రణాళిక అవసరం లేకుండానే అందులో తన పాత్ర విలువ గుర్తింపబడాలని అనుకున్నదా? మంత్రిగా చేయమన్నదా? బంగారు కిరీటంతో అలంకరించమంటుందా?'

'ఇంత లోతుగా ఆలోచించలేదు భామా? నే నెపుడూ. సరే—యింతకూ వస్తున్నావా రావట్లా. శ్యామలకు పెళ్ళిగానే పంపించుదాం. నా డబ్బు కొంత దశరథరామయ్య గారి దగ్గరుంది' అన్నా డతడు.

ఆరోజునే యిరువురూ కలిసి మద్రాసు బయలుదేరారు

* * *

కృష్ణమోహన్ వుదయం ఎనిమిదిగంటలకే స్టూడియోకి వెళ్ళిపోయేవాడు. సాయంత్రం వచ్చేసరికి ఒక్కొక్కసారి చీకటి పడుతూండేది.

భానుమతి పుస్తక పఠనంలో నిమగ్నమై పోయేదతడు వచ్చేవరకు.

ఒక్కొకరోజున స్నేహితుల్ని వెంబడిని కొని వచ్చేవాడు.

దశరథరామయ్యగారు నిర్మిస్తూన్న చిత్రం పూర్తికావచ్చింది తరువాత కృష్ణమోహన్ కె. జోసఫ్ అన్న ప్రొడ్యూసర్ సహాయంతో మరొక చిత్రానికి పాటలు పాడడానికి నియమించబడ్డాడు.



రాగమయి

జోసెఫ్‌గారికి ఆధునిక నాగరికతపైన విశేష మక్కువ. తన చిత్రాల్లోకూడా నాగరికతా, సంస్కారాన్ని కలిగిన పాత్రల్ని ప్రవేశపెట్టే వారాయన.

ఇంటిదగ్గర కూడా తన కుమార్తెలిరువురికీ సంపూర్ణ స్వాతంత్ర్యం యిచ్చాడు.

ఆరోజు కృష్ణమోహన్‌ను తన యింటికి ఆహ్వానించాడు. ఆయన కుమార్తెలిరువురూ అలంకరించుకున్న తీరు చూసి కృష్ణమోహన్ నివ్వెరపోయాడు.

సిగ్గుబడి మరి మాట్లాడ్డం మాని స్తబ్ధుడయ్యాడు మొదట.

వెళ్ళేప్పుడు ఆయన చిన్నకుమార్తె ఎలిజబెత్ అతనింటికి రావాలని వుంది అంది. కాదనలేక అతడు అంగీకరించాడు.

కాని జోసెఫ్‌గారు స్టూడియోలో ఏదో పనివున్నదని అతన్ని వెంట తీసికొని వెళ్ళడం వల్ల అతడు ఊపిరి పీల్చుకున్నాడు పెద్దగండం నుంచి బయట పడినట్లు.

రానురాను జోసెఫ్‌గారి బలవంతం, ప్రోత్సాహంవలన కృష్ణమోహన్ ఆయన కుమార్తెలతో కలిసి తిరగడం వరకు వచ్చాడు. మేరీ పెద్దకుమార్తె. ఆమె ఎక్కువగా యింటిదగ్గర వుండదు.

ఆ రోజు ఎలిజబెత్‌ను తన యింటికి ఆహ్వానించాడు. భానుమతి ఎలిజబెత్ వంక క్షణంసేపు రెప్పవాల్చకుండా చూసింది పరిచయం చేసినవెంటనే

ఇద్దరికీ కాఫీ యిచ్చిందామె.

ఎలిజబెత్ వచ్చినప్పటినుంచి భానుమతిని చూస్తూనే వుంది. ఆమెచూపులు కొంచెం యిబ్బందిని తెచ్చిపెట్టాయి భానుమతికి.

'మీకుకూడా పాటలు వచ్చనుకుంటాను' అన్నది ఎలిజబెత్.

'ఎలా తెలుసుకున్నారు?' అన్నది భానుమతి.

'నేను ముఖం చూడగానే ఎవరిలో ఏం వుందో చెప్పగలను' గర్వం వెల్లివిరిసిందామె మాటల్లో.

భానుమతి ఆమెవంకచూసి అన్నది

'మీకు జోస్యం వచ్చా?'

'అరే! ఆ మాత్రానికి జోస్యం ఎందుకు? బి. ఎ లో సైకాలజీ మెయిన్ నాది. అసలు కాలేజీలో నా అంత బ్రిలియంట్‌గా ఎవరూ వుండరనుకోండి. మా లెక్చరర్స్ అందరూ నేనంటే ఎంతో లైక్ చేస్తారు.'

భానుమతి ఆమె ఆత్మస్తుతికి లోలోన నవ్వుకుంది

'మీ గసలు కాలేజీ లైఫ్ ఎరగరనుకుంటానే'

'ఏం? నా ముఖం మీద వ్రాసి వుందా అలా అని?' అన్నది భానుమతి.

'మీ పళ్ళలు వింటూంటే విలేజ్ గర్ల్ అనిపిస్తున్నారు' అన్నదామె వయ్యారంగా పైట సర్దుకుంటూ.

'ఎంతవరకు చదువుకున్నారసలు మీరు? ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి! నాకు క్రొత్త వుండదు మాట్లాడ్డానికి' తెలుగుభాష రానట్లే యిబ్బంది పడిందామె.

'మా అమ్మదగ్గరే ఎక్కువగా చదువుకున్నానండి! స్కూల్లో కన్నా' అన్నది భానుమతి.

'వాట్! మమ్మీ దగ్గరా! చదువుకున్నారా?' ఆశ్చర్యంతో నోరు ఆవలించిందామె

'ఏం? అమ్మకన్నా చక్కగా చెప్పగలవాళ్ళున్నారా కాలేజిలో?' భానుమతి అమాయకంగా ప్రశ్నించింది

'అరే! మీరంటున్నదేమిటి? అమ్మ! అమ్మకు యింగ్లీషు వస్తుందాండీ? ఫర్ ఎక్జాంపుల్, సైకాలజీ అంటే మీ అమ్మగారికేం తెలుస్తుంది చెప్పండి?' దిద్దుకున్న కనుబొమలను కదిలించుతూ అన్నదామె.

'సైకాలజీఅంటే తెలియకపోవచ్చు. కాని నలుగురిలో సభ్యతగా మెలగడం ఎలాగో నేర్పింది అమ్మ. చీర ఎంత పొందికగా కట్టుకోవచ్చో చెప్పింది నీతికీ, నియమానికీ వున్న విలువ తెలియపరచింది. నటించడం హానికరం అంటుంది మా అమ్మ.'

మృదువుగా వున్నాయి మాటలు. కాని అందులో దాగివున్న వ్యంగ్యం అంబుమొనలా వాడిగావుంది ఎలిజబెత్ కళవళ పడింది. కాని వెంటనే తమాయించుకుంది.

'ఐసీ! ఐసీ! నిజమే మీరన్నది' అని సెలవు తీసికొంది.

కృష్ణమోహన్ మౌనంగానే వున్నాడు వారిరువురు సంభాషించుకుంటున్నంతసేపూ.

వెళ్ళేప్పుడు అన్నదామె.


'కృష్ణమోహన్! రేపు సాయంత్రం బీచ్‌కు రావాలి మీరు అక్కకూడా వస్తానని చెప్పింది'


కృష్ణమోహన్ రాలేనని చెప్పబోయాడు. కాని విఫలమైందతని ప్రయత్నం.

'నో! నో! యు మస్ట్ కమ్!' అంటూ మెట్లు దిగిందామె బూట్లు టక టకలాడించుకుంటూ.

ఆ యువతి భర్తకంతగా అధికార పూర్వకంగా అడ్డుచెప్పడం చూచి భానుమతి నేత్రాల్లో ఏదో అవ్యక్తమైన భావం ఒకటి మెరుపులా మెరిసిపోయింది.

'ఎంతో సోషల్‌గా వుంటుంది బాసూ!





అందాలు చిందే
సుందరమైన సంచిలో
ఎడముంది అందాలు చిందే
సుందరమైన టార్చికి
ఎవరెడీ
క్రిలైట్
సహజంగా మూసుకుపోయేటట్లు వుండే క్రిలైట్ చకచకాల రంగులతలలో లభిస్తాయి—ఎరుపు, పసుపు, తెలుపు మీ సంచీకి నప్పేదానిని తీసుకోండి! అనేక ప్రత్యేక ఎవరెడీ టార్చీల రకాలలో మీ ప్రత్యేక అవసరాలను విధానింపబడినది క్రిలైట్ విస్తృతశ్రేణిలో మీకు కావలసినది తీసుకోండి— అనేక సైజులు, రకాలు, వెలలు.
తయారీ:
UNION CARBIDE
యూనియన్ కార్బైడ్
భారతదేశంలో అనుభవంగల టార్చి తయారీదార్లు
అతి తెల్లనైనకాంతి, అతి స్థిరమైనశక్తి అది ముమ్మాటికీ ఎవరెడీ

త్యాగమయి

పెళ్ళిఅక్క మేరీ అందమైంది. ఆమె యింకా ...' ఏదో అనబోయి భానుమతి వంకచూసి ఆగిపోయాడు. తిరిగి అన్నాడు తర్వాత,

'ఎలిజబెత్ ప్రవర్తన నీకు నచ్చలేదనుకుంటానే ?'

'నే నామెకు నచ్చలేదని గ్రహించాను!' అన్నది భానుమతి.

ఆమె ఎందుకలా అన్నదో అతనికి అర్థమవలేదు.

తర్వాత ఒక రోజున కృష్ణమోహన్ యింటికి వచ్చేసరికి ఎనిమిదయ్యింది.

'ఈ రోజు చాలా ఆలస్యమై పోయింది. ప్రొఫెస్సరిగారి పుట్టినరోజు ఎల్లుండి. అందువల్ల ఎవరెవరికి ఆహ్వాన పత్రికలు పంపాలో, యింకా తదితర కార్యక్రమాలెలా వుండాలో నిర్ణయించవలసిన బాధ్యత నాపైన వుంచారాయన. అందువలన యిప్పటి వరకూ అక్కడే వుండిపోవలసి వచ్చింది.' అన్నాడతడు.

భోజనం చేయడానికి పిలిచిందామె కొంత సేపటికి.

'సారీ! భానూ! ఈ రోజు మేరీ మరీ బలవంతం చేసింది భోజనం చేయమని: అక్కడే తిని వచ్చాను' అన్నాడు.

భానుమతి చెంపపై ఎవరో ఛెళ్ళున చరచినట్లయింది జవాబు విన్న వెంటనే.

ఎంతోసేపు వంటింట్లో అన్నం గిన్నె ముందు కూర్చుండి పోయింది.

అపుడామె ముఖాన్ని చూసినట్లయితే కృష్ణమోహన్ స్తబ్ధుడై పోయేవాడు.

తర్వాత భానుమతి జాబు ఒకటి భర్త చేతిలో వుంచి అన్నది.

'మాధవి వ్రాసింది. మామగారు ఎల్లుండి వస్తున్నారట. స్టేషన్‌కు రమ్మని వ్రాసింది.'

ఇదివరకటిలా అతడు మాధవి వుత్తరం అనగానే ఆతురత ప్రదర్శించ లేదు. వుదాసీనంగా 'నీవే చదువు' అని భానుమతి కిచ్చాడు.

'అరే ఎలా భానూ? స్టేషన్‌కు వెళ్ళడం? ఆ రోజే ప్రొఫెస్సర్‌గారి పుట్టినరోజు!' అన్నాడు.

భర్తవంక చూసిందామె. గంభీర వదనంతో అన్నది:

'మీ లోకపోరి నాతో అన్నారు. ఛోటా, బడా నాయకులు వర్ధంతులు, జయంతులు, షష్టిపూర్తి వుత్సవాలు ఆడంబరంగా జరుపుకోవడంవలన సామాన్యుడు తిండికి నెట్టుకోవాల్సి వస్తుంది, అని.'

'నిజమే—కానీ...ప్రొఫెస్సరుగదా! వెళ్ళకపోతే' నీళ్ళు నమిలాడతడు.

వ్యక్తి గుణ సంపదను గౌరవించడంలో ఔచిత్యం వుంది కానీ హోదాని బట్టి గౌరవాభిమానాలు చూపడం మన బలహీనతను వెల్లడి చేస్తుంది—ఇవన్నీ మీకు తెలుసుననుకోండి—మరి మామగారు బాధపడతారు ఎవరూ వెళ్ళకపోతే. అదీగాక ఆయనకీ పట్టణం క్రొత్తగదా? ఎలా రాగలరు ?'

'ఎలాగో వీలు చూసుకుని వెళ్ళాలి' తనలో తాను అనుకున్నాడు.

భానుమతి చిన్నగా నిట్టూర్చింది.

* * *

తండ్రిని యింటిదగ్గర దింపి ఆటాక్సీలోనే వెళ్ళి పోయాడు కృష్ణమోహన్ యింట్లోకన్నా రాకుండానే

'ఏమిటమ్మా? కృష్ణుడంత హడావిడిగా వెళ్ళిపోయాడు' అన్నారాయన కోడలిని కుశల ప్రశ్నాదులడిగిన పిదప.

'కొంతమంది తాము ఫలానా రోజున జన్మించామని యింకా బ్రతికే వున్నామని సంవత్సరానికోమారు నలుగుర్ని ఆహ్వానించి ఎవరి సొమ్ముతోనో నానా హంగామా జేసి గానాబజానా ఏర్పాటు చేస్తారు. దాన్ని బర్త్‌డే అని ముద్దుగా పిలుచుకుంటారు వాళ్ళు. అదిగో దాన్నే ప్రొఫెస్సరుగారు వైభవోపేతంగా జరుపుకుంటున్నారట ఈ రోజున. అందుకే యీయనకింత హడావిడి'

'గొప్పవాళ్ళ మనుకునే వాళ్ళందరికీ అదొక అంటు జాడ్యమైపోయింది తల్లీ!' అన్నారు వెంకటరామయ్యగారు కోడలి వాదనను సమర్థిస్తూ.

ప్రయాణ బడలికతో ఆయన ఎక్కువ సేపు మేల్కొని వుండలేక ఏడుగంటలకే నిద్రపోయారు.

భానుమతి భర్తకోసం నిరీక్షిస్తూ కూర్చుండిపోయింది.

పదిగంటలయినా అతడు రానేలేదు.

ఆమె లేచివెళ్ళి తలుపు గడియ వేసివచ్చి పుస్తకం పట్టుకు కూర్చుంది.

తలుపు చప్పుడుకి మెలకువ వచ్చి కళ్ళు విప్పి చూసింది. గడియారం అప్పుడే పన్నెండు కొడుతోంది. చేతిలో పుస్తకం క్రింద జారిపోయింది. లేచి సోఫామీద వుంచి వెళ్ళి గడియ తీసింది.

తలుపులు తెరుచుకుని భానుమతి మీద పడిపోయిందా ఆకారం. ఆమె వళ్ళు గగుర్పొడిచింది. ఎవరా అన్న సందేహం రాగానే తల త్రిప్పి చూసి నిర్ఘాంతపోయింది

కృష్ణమోహన్ త్రాగిన నిషాలో ఏదో అస్పష్టంగా వాగుతున్నాడు కళ్ళు మూసుకు పోతున్నాయి.

భానుమతి ముఖం వివర్ణమైపోయింది. కళ్ళముందు చీకటి దట్టంగా పరుచుకున్నట్లయిపోయింది

'వండర్‌ఫుల్! మైడియర్ మేరీ! ఎక్స్‌లెంట్? ఎంతబాగా డాన్సు చేశావ్ మేరీ? కమాన్! ఎల్ఫిన్‌బెక్! కమాన్ డియర్!' అతని నోటివెంట ఇలామాటలే వెలువడుతున్నాయి. భానుమతి అతని నోటిని గట్టిగా మూసి నిశ్శబ్దంగా గదిలోకి తీసివెళ్ళి పడకో బెట్టింది

లైటు తీసివేయడానికికూడా ఆమెలో శక్తిలేక అలాగే కూర్చుండిపోయింది భర్త ముఖంలోకి చూస్తూ.

ఉదయం తొమ్మిది గంటలకు మెలకువ వచ్చింది కృష్ణమోహన్‌కి. కళ్ళు విప్పాడు. ఎదురుగా అద్దంలో అతని ప్రతిబింబం కన్పించింది.

వెంటనే అతని ముఖం పాలిపోయింది రాత్రి సంగతి జ్ఞాప్తికి వచ్చి

కళ్ళు లోతుకు పోయాయి ముఖం వాడిపోయింది. గభాలున మంచందిగి బాత్ రూమ్‌కు వెళ్ళాడు టవలు తీసికొని.

అప్పుడే భానుమతి స్నానంజేసి ఎదురుగా వస్తోంది.

ఆమె కళ్ళల్లోకి చూడలేక తల దించుకున్నాడతడు.

'వేణ్ణీళ్ళు వున్నాయి ఒక్కక్షణం ఆగండి.' అంటూ వెళ్ళి భానుమతి వేడి నీళ్ళున్న బక్కెట్ తెచ్చి బాత్‌రూమ్‌లో వుంచి వెళ్ళా అన్నది.

'సభ్యతా, సంస్కారాలన్న శ్రీమతి తో ఆత్మనిగ్రహాన్ని, మంచి అలవాట్లను పోగొట్టుకోవడం కళాత్మక హృదయాలు చేయవలసిన పని గాదను కుంటాను'

మృదువైన ఆ మందలింపులో వున్న వ్యంగ్యం అతని హృదయాన్ని చీల్చి వేసింది

ఆ కోమల స్వరంలో ఏనాడూ కాఠిన్యం ధ్వనించదు

మధుర మందస్మిత కాంతి పూర్ణము అయిన ఆమె నేత్రద్వయంలో ఎర్రదనం చూసి ఎరుగరెవరూ. దుఃఖిస్తుందో, నవ్వుతుందో గ్రహించడం కష్టం. ఎంత దుస్సహనీయమైన బాధ అయినా ఎంత భయంకర యుద్ధమయినా ఆ మనస్సును దాటి రాలేవు.

అతడు టిఫిన్ తింటూండగా అన్నది.

'రాత్రి మీ రెలా వచ్చారో జ్ఞాపకం వున్నదనుకుంటాను' సిగ్గుతో కుంచించుకు పోయాడతడు

'వాళ్ళందరూ బలవంతం చేయడం వలన తాగవలసివచ్చింది' అన్నాడు మెల్లగా.

'మిమ్మల్ని నేను జాలి క్షమ అడిగి లేదు. ఒకరి బలవంతంవలన దురభ్యాసాల కలవాటు పడడం మనలో బలహీనత వున్నదని తెలియజెప్పినట్లవుతుంది' అన్నదామె తన సరళ నయనాలను పైకెత్తి. ఆ సునిశితమైన వ్యంగ్యోక్తి కతడు నోరు మెదప లేక పోయాడు తలవంచుకునే లేచి వెళ్ళి పోయాడు. ఆ రోజంతా తండ్రి ఎదురు పడతాడేమో అన్న భయంతో తప్పించుకుని తిరిగాడు.

(ఇంకావుంది)

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు




మాతృభాష మెచ్చు మంత్రివర్యుడు ...
బిడ్డ నంపు కానువెంటు బడికి
దిగుదిగన్న సవితి దిగబోదురా తాను
హృదయవర్తి యీ మహీధరోక్తి.

నవ్వు నొవ్వకుండ పూదేనె గ్రహియించు
తేటి వెదురు దొలిచి తూటువెట్టు
బిడ్డ ప్రభువు శిక్షదుష్టుల నిటు జూచు
హృదయవర్తి యీ మహీధరోక్తి.

న్యాయమమరకున్న నవమాన మెదురైన
దుర్భజాపుమనుట యొప్పకాదు
ఓర్మివల్ల గాదె కోరిగిన దేమియా?
హృదయవర్తి యీ మహీధరోక్తి.

బచ్చి నిజసత్య సంగ్రమించినమెప్పు
... కియుండి వేశ్యబడయ ముప్పు
... బ్రతుకుకన్న ... సమ్మతంబే మొ!
హృదయవర్తి యీ మహీధరోక్తి.

ఎదుగువానితోడ పనియేమి నాకంచు
బలిమి కలుగువాడు పలుకదగునె?
దాకికూక బాణగమనమ్ము దిద్దదా?
హృదయవర్తి యీ మహీధరోక్తి.



అమెరికన్ పద్ధతి

-వేమూరి ఉమ

అమెరికాలో, టెక్సస్ రాష్ట్రము లోని డల్లాస్ నగరంలో, ఆరవ అంతస్తున్న మేడ గదిలోనుండి, దూరదర్శిని అమర్చిన తుపాకితో. ఒక అనామకుడు, కారులో వూరేగుతూన్న ప్రెసిడెంటు జాన్ కెన్నడీని హత్యచేశాడు. ఏదో పిచ్చివాడు చేసిన దౌర్జన్యం అన్నారు కమ్యూనిస్టుల కుట్ర అన్నారు. కాబోలు అనుకున్నాను.

రెండురోజులు తిరగకుండా, పోలీసు ఠాణా ప్రాంగణంలో, వేలాదిప్రజల సమక్షములో, జాన్ కెన్నడీని హత్యచేసిన హంతకుడిని మరొకడు హత్య చేశాడు. దేశభక్తి యీ హత్యని ప్రేరేపించిందన్నాడు హంతకుడు.

అమెరికాయొక్క గాంధి అనిపించుకున్న మార్టిన్ లూథర్‌కింగ్ మేడమీది వరండాలో నిలబడి తన సహచరులతో మాట్లాడుతూవుంటే, దరిదాపు ఫర్లాంగు దూరంనుండి, దూరదర్శిని అమర్చిన తుపాకితో ఒక తెల్లవాడు నీగ్రో నాయకుడిని చంపేశాడు. వక్రించిన బుద్ధితో ఏదో ఒకడు చేసిన పనే యిది అన్నారు.

రెండునెలలు తిరగకుండా, కేలిఫోర్నియా రాష్ట్రంలోని ప్రాథమిక ఎన్నికలలో విజయంపొందిన తరుణంలో, తన విజయానికి కారకులైన ప్రజలందరికీ ధన్యవాదా లర్పించి, వంటగదిలోనున్న వంటవారితో కరచాలనం చేస్తూన్న సమయంలో పిస్తోలు దెబ్బకు గురిఅయి చంపబడ్డాడు సెనేటర్ రాబర్టు కెన్నడీ. ఈ దౌర్జన్యానికి ఎవరూ కుంటిసాకులు చెప్పలేదు.

ఈ మూడు జగద్విఖ్యాతం పొందిన మహానాయకుల విషాదగాథలు నాలుగే నాలుగు సంవత్సరాల వ్యవధిలో వీరి జీవితగాథలు అంతమయి పోయాయి. అమెరికాలోని సామాన్యప్రజల సంగతి సరేసరి. చికాగో నగరంలో నిద్రపోతూవున్న ఎనిమిది మంది నర్సులని ఒకడు (పిచ్చివాడు ?) మేకలని నరికినట్టు నిర్దాక్షిణ్యంగా నరికివేశాడు. టెక్సస్ విశ్వవిద్యాలయంలో, మేడమీద నిలబడి ఒక (జబ్బు ?) మనిషి, మరతుపాకి గురిపెట్టి కనిపించిన వారినల్లా చంపుతూ, గంటసేపు వీరవిహారం' చేశాడు.

ఇవన్నీ గత నాలుగు సంవత్సరాలలో జరిగిన విషయాలు. ప్రతి సంవత్సరము అమెరికాలో ఆరువేలపైచిలుకు ప్రజలు తుపాకి దెబ్బకు గురిఅయి హత్య గావించబడుతున్నారు. ఇతర దేశాలలో యిదే విధంగా తుపాకికి బలిఅయ్యేవారి సంఖ్య సగటున ఏపదో, వరకో !

ఎన్నోవిధాల అభివృద్ధిచెందిన దనుకొన్న అమెరికా యీ విధంగా పతనమయి పోవడానికి కారణం ఏమిటి ?

దౌర్జన్యం, క్రౌర్యం, హింస, అసహనము–యివి అమెరికా చరిత్రలో 'వంశపారంపర్యంగా' వస్తూవున్న జాతీయ ఆచారాలు. అమెరికన్లు ఎవరు? వీరి సంస్కృతి ఏమిటి ? అని ప్రశ్నించుకొంటే కొన్ని సమాధానాలు బయట పడతాయి. ఒకప్పుడు మనం నేరస్తులని అండమాను దీవులకి పంపినట్లే, పదిహేను, పదహార శతాబ్దాలతో యూరోపు ఖండంలోని నేరస్తులు, ఖూనీకోరులు, వురిశిక్ష తప్పించుకోవాలంటే అమెరికా పారిపోయేవారు.

ప్రతికూలమయిన ప్రకృతితో, నాటికి అమెరికా వాసులయిన ఎర్రయిండియన్లతో, తమలో తాము, నిరంతరం పోట్లాడుతూ, ప్రాణాలను నిలబెట్టుకుని, బ్రతికి బయట పడ్డ మొండిఘటాలు జీవించ గలిగేవారు. ఇవి అమెరికా చరిత్రలోని సరిహద్దు రోజులు. (FRONTIER DAYS) ఒక ప్రభుత్వము అంటూ లేదు. జబ్బశక్తి వున్నవాడిదే రాజ్యం ! తమ పిల్లల రక్షణకై ప్రతి స్త్రీ, పురుషుడు తప్పనిసరిగా అస్త్రాలు ధరించవలసి వచ్చిన రోజులవి.

తర్వాత అమెరికన్ అంతర్యుద్ధము, రెండు ప్రపంచ యుద్ధాలు, కొరియా, వియత్నాం యుద్ధాలు వచ్చేయి. వీటన్నిటిలోను అమెరికా ప్రముఖమైన పాత్ర ధరించింది. ప్రజాస్వామ్యం పేరిట, ప్రపంచంలో ఎక్కడ ఏ అలజడి జరిగినా తనతల దూర్చడం ఏదో ఒక విధ్యుక్త ధర్మం అన్నట్లు ప్రజలందరికీ శతాబ్దాలపాటు నూరిపోసింది యీదేశం. ప్రపంచమునే

మహా పట్టణాన్ని రక్షించవలసిన బాధ్యత అమెరికన్ ప్రజలనే పోలీసులదే ననే భ్రమ కల్గింది యీ ప్రజలందరికీ ప్రపంచంలో ఏ మూల యే అలజడి జరిగినా, తుపాకులు పట్టుకెళ్లి సమస్యలు సాధించడం తమ విద్యుక్త ధర్మమేమో నన్న మానసిక వ్యాధి న్యూలో పడిపోయింది యీ సంఘం—రచ్చ గెలిచింది గాని యింట గెలవలేక పోయింది

ఫలితం! ఇరవ య్యవ శతాబ్దం వచ్చింది, చట్టసమ్మతమైన ప్రజాస్వామ్య ప్రభుత్వము ఏర్పడింది, కాని ప్రజల పోకడలు మారలేదు వీరి ఆటవిక సంస్కృతి పోలేదు. ఈ దేశంలో ఏడాదికి దరిదాపు రెండుకోట్ల రూపాయల విలువగల తుపాకులు అమ్మబడుతున్నాయి! తారతమ్యం లేకుండా, ఎవరుపడితే వారు, ఏ రకం తుపాకి కావలిసివస్తే అది, నిరాటంకంగా, ప్రత్యక్షంగా నైనా సరే, పరోక్షంగా పోష్టు ద్వారా నైనా సరే కొనుక్కోవచ్చు. ఎవరికి? ఎందుకు? అన్న ప్రశ్న ఎవ్వరూ వేయరు. అడిగితే ప్రాథమికమైన పౌర హక్కులని ప్రశ్నించినట్లే!

పోనీ! విచ్చలవిడిగా తుపాకుల నమ్మడం చట్ట విరుద్ధం చేద్దామా అంటే, తుపాకి పరిశ్రమ ఆర్థికంగా దెబ్బతింటుందేమో నని, లాబీవర్గాలు ప్రభుత్వముమీద విపరీతమైన ఒత్తిడి తీసికొని వస్తాయి. డబ్బే ప్రధానమయిన యీ సంఘంలో ప్రాణానికి విలువ ఏదీ?


పుట్టి పెరిగిన వాతావరణం, సినిమాలు, టెలివిషన్ మొదలగునవి వీరి విపరీత ప్రవర్తనకు దోహదం చేస్తున్నాయి. తుపాకులని, యుద్ధరంగంలో వాడే మారణాయుధాల నమూనాలని, యిక్కడి పిల్లలు ఆట బొమ్మలుగా వాడుతారు. టెలివిషన్ సినిమాలు నిరంతరం యుద్ధాలనీ, దౌర్జన్యాలనే చూపుతాయి. రెండు ప్రపంచ యుద్ధాలలోను, కొరియా, వియత్నామ్ యుద్ధాలలోను వీరు తుపాకుల నుపయోగించి సాధించిన 'ఘనవిజయాలు' సినిమాలలో చూసిన బాలురు, మానసికంగా వక్రమార్గం పడుతున్నారు. విజయం తుపాకుల ద్వారానే సాధించాలి అనే దుర్బుద్ధి ఒకటి వీరిలో బాగా హెచ్చు.

ఈ సంఘంలోనున్న అసూయ, అసహనం ఒక్కొక్కప్పుడు ఆశ్చర్య పరుస్తాయి. రెండు వుదాహరణలు చెపుతాను, చార్లెస్ లిండ్‌బర్గ్ ఏకాంతంగా విమానంలో అట్లాంటిక్ మహాసముద్రము దాటిన రోజులవి. లిండ్‌బర్గ్‌కి ప్రపంచ వ్యాప్తంగా లభించిన కీర్తి ప్రతిష్ఠలుచూసి సహించలేక, ఒకడు లిండ్‌బర్గ్ కొడుకుని నిష్కారణంగా హత్య చేశాడు. ఈమధ్య, దక్షిణ ఆఫ్రికాలో డా॥ క్రిస్టియన్ బర్నార్డ్ ప్రపంచంలో మొట్టమొదటగా హృదయాలు మార్చి ఆపరేషన్ చేసినప్పుడు, యీ దేశంలో అంత ర్వాహినిగా ప్రవహించిన అసహనం వర్ణనాతీతం.

కెన్నడీలసంగతి సరేసరి. వారికి ఐశ్వర్యం వుంది, ఆకర్షణ వుంది. విద్య వుంది బలం, బలగం వున్నాయి. వీరంటె అసూయలేనిది ఎవరికి. సమస్తం వుండి కూడా, వీరంతాలేనివారికొరకు, మితవర్గాల వారికొరకు జీవితాలు ధారపోశారు.

ప్రెసిడెంటు జాన్ కెన్నడీ మరణవార్త విని, డల్లాస్ నగరంలోని ఒక పాఠశాలలోని బాల బాలికలు కరతాళధ్వనులు చేసి కేరింతాలు కొట్టారుట 'ప్రెసిడెంట్ రాబర్ట్ కెన్నడీ చనిపోయా డనగానే అగినకావ్య జరిగింది' అన్నారుట ఏరో!

అమెరికాలో ఐశ్వర్యము వుందిగాని సంస్కృతి లేదేమో ననిపిస్తుంది. ప్రజాస్వామ్యం అన్నది పేరుకే వైదేశం అంతర్గత విష వలయంలోనున్న ఏరివ, ఇంటిని చక్కబెట్టుకోడంలో వున్నట్టు కనిపించదు ఈ విషయంలో అమెరికా ప్రగతి సాధించా లని ఆఖరి శ్వాసవరకు సెనేటర్ కెన్నడీ పోరాడారు ఇప్పటికైనా కెన్నడీ కోరిక సఫలీకృతమైతే అదే ఆయనకి విలువైన స్మారకచిహ్నం!





'అటుచూడు సునీ! ఆ సూర్యాస్తమయం ఎంత చూడ ముచ్చటవుతుందో! ఎఱుపు, పసుపు విడివడని నవదంపతుల్లా కలిసి పోయి సిగ్గుపడుతూ నీలాకాశం నుండి కొండల తెరమరగుకి ఒరిగిపోయి చీకటి రాత్రిని వెతుక్కుంటున్నాయి. సృష్టి చిత్రకారుడు తన రంగులన్నీ కలిపి క్రింద ఒలకబోసికొన్నట్లుంది గదూ!'

మల్లెల మాలలా తెల్లని కొంగల బారు వాటి మధ్యనుండి ఎలా మంద గమనంతో తమ గూళ్ళకి సాగిపోతున్నాయో!' అంటే చూస్తుండి పోయాడతను. ఆమె కూడా అటువేపు అమాయికంగా చూస్తోంది.

తన భుజానికానుకుని అలా బయటికి చూస్తున్న ఆమెను చూస్తుంటే అనిర్వచనీయమైన ఆనందానుభూతిని పొందుతున్నాడతను. ముంగురులు గాలి తాకిడికి వెనక్కి విసురుగా తన చెంపలను రాసుకుంటూ విసురుతూవుంటే అతనిలోని ప్రత్యణువు గగుర్పొడిచింది. నున్నటి ఎత్తయిన గులాబి బుగ్గలు, నవనవలాడుతూ మధురాన్ని చిందించే ఎర్రటి పెదవులు, నునుపైన చిన్న గడ్డం మీద నల్లటి చుక్కా అతనిలోని కోరికలను రేపి దీర్ఘ నిశ్వాసను విడిపించ జేసినాయి.

ఆ వేడినిట్టూర్పుతో అతని వంక చూచి వింతగా మత్తుచూపులు చూస్తున్న అతనినుండి సిగ్గుతో తల దించుకుంది.

ఆమె మౌనాన్ని సహించలేక, 'అలా సిగ్గుపడతావేంటి? మనల్నిచూసి ఎవరయినా ఏమన్నా అనుకుంటారేమోననా? చూడనీ మనకేం! వాళ్ల జీవితంలోనూ యిటువంటి దొర్లిపోయిన రోజుల్ని జ్ఞాపకం చేసుకుంటారు!' అని అన్నాడతను.

బుగ్గలు సిగ్గుతో పొంగి ఎరుపెక్కాయి. అమాయికంగా అతని కళ్లల్లోకి చూసి, దగ్గరగా జరిగి అతనిలో యిమిడిపోతున్నట్లు అతని భుజానికి తలను ఆనించుతూ వుండిపోయింది గోముగా.

పందెం వేసుకున్నట్లు చెట్లన్నీ వెనక్కి గెత్తి పోతున్నాయి. పచ్చటి పైరులు గాలికి మోజులు వంచి వూగుతూ వుంటే, బాటమీద తెల్లనిబాటలు పరుగెత్తుతున్నాయి. వెనక్కు పోతున్నబాట గతంలా వుంది. ముందున్న బాటమాత్రం వంకరగా వుంది.

బస్సు కుదుపుతో ఆమె అతని మీదపడి సిగ్గుతో తలవంచుకుంది.

ఆమెలో నాగరీకం కన్నా పల్లెదనం యింకా కొట్టొచ్చినట్లు కనుపిస్తుంది. ప్రతి దాన్నీ వింతగా చూస్తుంది. బస్సులో మిగతా వారి దృష్టి వారి మీదనే వున్నది మధ్య మధ్య వారిచూపుల నెదుర్కొని ఆమె తన చూపులను క్రిందికి దించుకుంటూ వుంది. చూసే వాళ్లందరికీ నవదంపతులు మొదటి యాత్ర చేస్తున్నారని పిస్తుంది.

వాళ్లనుకునేది నిజమే! వాళ్లు కొత్త దంపతులు! తొలిదినాలలోని కొత్తదనం కనిపిస్తుంది. అందుకే ఆమె చూపులు క్రిందికి దించుకుంటూ వుంది. కానీ అతని సాహచర్యాన్ని వాంఛిస్తూ అతన్ని అంటిపెట్టుకుని దగ్గరగా జరిగి కూచుంది.

అతనికింకేమీ మాటలాడటానికి తోచక 'మీవూరునుండి బయటికి కదుగుపెట్టడం

యిదేననుకుంటాను. అవునా?'

నవ్వి వూరుకుంది, అవునన్నట్లు.

మళ్లీ ఒక్క కుదుపు యిచ్చింది బస్సు. అతని ఒడిలోకి తూలిపోయింది. అతన్ని చూసి చిన్నగా నవ్వి తలవంచుకుంది అతనూ నవ్వాడు.

'వుయ్యాల వూగటం అంటే చిన్నప్పుడు సరదగా వుండేది. మనల్నిద్దర్నీ ఈ కుదుపు వుయ్యాలూపినంత ఆనందం యిచ్చింది. మనకి ఎంతో హాయిగా వుంటే వెనుకసీట్లో కూచున్న ముసలి వారికి ప్రాణసంకటంగా వుంది. మనస్సు సంతోషంగా వుంటే ఎటువంటి బాధనయినా యిట్టే తేలికగా తీసుకోగలంగదూ! చూడు మనకంటికిపుడు ప్రపంచమంతా రంగులు రంగులుగా కళ కళ లాడుతూ వున్నట్లుగా కనిపిస్తుంది చెట్లు ఆకులు, పువ్వులు పక్షులు మనల్ని చూసి నవ్వుతూ వికసించినట్లు, పాడుతున్నట్లు మనకోసమే సృష్టించబడినట్లుగా వున్నాయి. ఆ పైకొచ్చే చంద్రుడెవరికోసం? మనకోసమే ననిపిస్తుంది గదూ!'

వింత సంతృప్తితో వూహాలోకంలోంచి బయటపడి ఆమెవంక చూసి, 'యిదంతా దేని మహిమంటావ్?'

'ఏమిటి? నాకు తెలియద'న్నట్లు అతని కళ్లల్లోకి చూసింది.

'మనం ప్రేమించి, ప్రేమించబడినపుడు ప్రపంచమంతా అనురాగంతో వెల్లి విరిసినట్లు కనుపిస్తుంది' అని అన్నాడతను.

నిజమే ననిపించిందామెకి. తనకు తెలియని విషయాలెన్ని తెలుసో ఆయనకు! మనసులో వూహ వున్నా మాటల్లో పెట్టడం తనకి చేతగాదు! మురిసిపోయిందామె మనసులో. వింతగా చూసిందతనివైపు.

అతని కన్నుల్లో వెలుగు తన జీవితానికి మార్గదర్శి కాగలదన్న ఆశ జనించింది. ముఖం తేజస్సుతో విప్పారినట్లుంది. అయితే గుబురయిన కొనలుదేరిన మీసాలు గంభీరతతో వింతసౌందర్యాన్నిచ్చింది. మెలిదిరిగిన కండలు వేసుకున్న స్లాక్ క్రిందనుండి బయటికి కనిపిస్తూ ఆ భుజాలమీద వాలిపోయి యీ ప్రపంచాన్నే మరచి పోదామనిపింప జేస్తున్నాయి.

'ఇప్పుడు బస్సు ఆగేచోట భోంచేయాలి మనం. ఎందుకంటే యింటికెళ్లిం తర్వాత ఆ రాత్రికి వంటకు అవీ యివీ వెతుక్కోవలసి వస్తుంది. అక్కడ ఒక్కొక్కళ్లకి భోజనం రూపాయి పావలా!'

'రూపాయి పావలా!' ఆశ్చర్యపోయింది. 'రూపాయి పావలా వుంటే యింట్లో యిద్దరికి వండుకోవచ్చునే!' అని అనుకుంది.

అదేదో పెద్ద బస్తీలా వుంది. అన్నీ లైట్లే! ఎంత వెలుగో! పగలులా వుంది. ఒక పెద్దహోటలు ముందు బస్సు ఆగింది. ఆశ్చర్యంగా చూసింది. 'ఎంతపెద్ద భవనమో!'

అందరూ క్రిందికి దిగి హోటల్లోకి వెళ్తున్నారు.

'లే! దిగు!' అంటూ లేచాడతను.

'బస్సు వెళ్లిపోతుందేమో!' అని అంది

'మనం భోంచేసి వచ్చేంతవరకూ ఎక్కడికీ పోదు!' అని అన్నాడు. ఆ మాటలో బస్సు మనదేనన్న ధ్వని విన్పించింది. 'భోంచేసి వచ్చేంతవరకూ కదలదన్న మాట!' ఆశ్చర్యంగా చూసిందామె అతని వంక.

తిన్నగా కౌంటరు దగ్గరకెళ్లి పర్సుతీసి పదిరూపాయలనోటు యిచ్చాడతను. అతడు చిన్న పుస్తకంలోంచి రెండు పచ్చటి కాయితం ముక్కలు చింపి కొన్ని నోట్లు చిల్లర యిచ్చాడు.

ఒక గదిలోకి వెళ్లడంతోనే గోడకి వున్న కుళాయిక్రింద తెల్లగావున్న పింగాణిపళ్లెం చూసి విస్తుపోయింది. దానిపైన గోడకి అద్దం బిగించి వుంది. కుళాయి తిప్పి నీళ్లు వస్తుంటే చేతులు కడుక్కున్నాడతను. ఆమెకూడా అలాగే చేసింది. కుళాయి అపి చేతిగుడ్డతో చేతులు తుడుచుకుంటూ అద్దంలో చూసుకున్నాడతను. కొంగుతో చేతులు తుడుచుకుని, అద్దంలో ముఖం చూసుకుని, చెమట తుడుచుకుంది.

ఒక టేబులు దగ్గర చుట్టూ నాలుగు కుర్చీలు వేసి వున్నాయి కూచోగానే, తెల్లటి బట్టలు వేసుకున్నతను వచ్చి, అతని దగ్గరున్న పచ్చటి కాయితం ముక్కలు తీసుకున్నాడు. యింకోతను వచ్చి అరటాకులు వేశాడు. ఇంకొకడు కూరలు, యింకొకడు అన్నం వడ్డించాడు. అతను వెళ్లింతర్వాత యింకోడు వచ్చి నెయ్యి, అప్పడాలు వేసి వెళ్లిపోయాడు.

'వడ్డించటానికి ఎంతమందో!' అన్నట్లు వింతగా చూసిందామె. పెళ్లివాడు వడ్డించినట్లుగా వుంది భోజనం!

'అమ్మ వుంటే ఎంత సంతోషించేదో! కళ్లు తెరవక ముందే తండ్రి గతించటంతో, నా అన్న దిక్కులేక మామయ్య యింటికి రాబట్టి, చివరి కీనాడు ఎలాగైనా చెర విడిపించుకుందామని యీయనకిచ్చి చేశాడు. తను అదృష్టవంతురాలు! ఎంతో ఆదరంగా, ఆప్యాయంగా చూసుకుంటున్నారు ఆయన.'

'ఏమిటాలోచిస్తున్నావు? తిను గబగబా. అందరూ లేచి వెళ్తున్నారు' అని అన్నాడు రంగనాథం.

అయిష్టంగా నాలుగు మెతుకులు తిని అలా వదిలి వేసింది!

బస్సు బరువుగా మెల్లిగా బయలుదేరింది. దీపాలు, వెలుగు, బస్తీ వెనక్కి పోతున్నాయి. చీకటిని చీల్చుకుంటూ బస్సు ముందుకు సాగింది.

'యింకా ఎంత దూరమండీ?' అని అడిగింది సునీత.

అతను మాటలాడలేదు. బస్సులోని లైటు కాంతిలో అతని ముఖం పాలిపోయి వుంది. యేదో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు పరధ్యానంగా వున్నాడు. వినిపించుకున్నట్లు లేదు. వుదాసీనంగా వున్నాడు.

ఇందాకటి వుత్సాహం యింతలోనే మాయమవటంతో కొంచెం కలత జెందింది. 'ఏమండీ!' అని చిన్నగా చేత్తో కదిలించింది.

'ఊఁ!' అన్నాడు తడబడుతూ.

'అలా వున్నారేమండీ?' ఆతృతగా అడిగింది.

'ఏమీ లేదు...!' అని వూరుకున్నాడు.

ముఖంమీద చిందుతున్న చిరు చెమట దీపపు వెలుగులో ముత్యాల్లా మెరుస్తూ వుంది. చిన్నగా వణుకు ప్రారంభమయింది. తన్ను తాను నిలవరించుకుంటానికి చాల ప్రయత్నించాడు. అయినా ముఖం మీదకు ఆ రేఖలు ప్రస్ఫుటంగా వస్తున్నాయి.

ఆమె వైపు తిరిగి చూశాడు. తన్ను చూసి బెంగారుపడుతున్న ఆమెను చూసి, చిరునవ్వు చిందించాడు. కానీ దానిలో జీవం లేదు. 'ఏమిటలావున్నావ్?' అని అడిగాడామెని.

'నేనెలా వున్నాను? బానే వున్నానండి—ఆశ్చర్యంగా,

బయటి చీకటిలోకి చూస్తూ మాట లాడకుండా కూచున్నాడు. తను దిగవలసిన వూరు దగ్గరవుతున్న కొలదీ, భయం ఎక్కువయిందతనిలో. ప్రక్కనున్న తన భార్య తన్నుచూసి ఏమనుకుంటుందో నన్న ఆలోచన కలిగేటప్పటికి, ధైర్యాన్ని తెచ్చు కుంటున్నాడు గానీ, ఆమెముందు ఏమీ దాయలేక పోతున్నాడనిపిస్తుంది.

*　　　*　　　*

చీకటి పడేవేళకి రచ్చబండ దగ్గర పొలాలనుండి యింటికి పోతున్నవారూ, శెట్టి అంగడి దగ్గరికొచ్చిన వాళ్లూ చేరు తుంటారు. కోమటిసుబ్బయ్య కొట్లో పెట్రోమాక్స్ లాంతరు ఆ చుట్టుపక్కల చాలా దూరంవరకూ కాంతి కొడ్తుంది వీధి దీపాలు గాలికి ఆరుతూ, వెలుగుతూన్నట్లు గుడ్డి వెలుగునిస్తాయి.

నలుగురైదుగురు రచ్చబండ దగ్గర చేరారు. నల్లటి వూరకుక్క ఒకటి అరుగు మీద మునుగాళ్లలో తల పెట్టుకు పడు కుని వుంది. మధ్య మధ్య కళ్లు తెరుస్తూ చూస్తూ, వాళ్లమాటలు వింటూ వున్న ట్లుగా చూస్తూ వుంది.

నోట్లోవున్న చుట్ట తీసి, తడితో పానిపోయిన చివరిముక్క కొరికి, తుపు క్కున వుమ్మేసి, 'రామయ్యా! రంగనాథం వస్తున్నాట్టగా!'

'ఏ రంగనాథం? రౌడీ రంగనాథమేనా?'

'ఆఁ! ఆడే! ఎవరు చెప్పారు నీకు?'

నా భార్య

'సూరిగాడు, రామిగాడు లేడో, వాడ న్నాళ్ళ!'

'అవునుగానీ, రాగవయ్యా! కొండడికీ, ఉసాడికీ యేదో తగవొచ్చిందంటగా!'

'పోలయ్యకి తెలుసనుకుంటాను. ఏం జరి గింది పోలయ్యా? నీకు తెలుసను కుంటాను.'

'ఏముంది బావా! రంగనాథం రైతు బిడ్డయినా, తల్లీ దండ్రీ యెనకెవరూ లేపోయేసరికి యీయ్యాన దుపులో పెట్టే వోళ్లే లేకపోయిరాయే! అసలు చిన్నప్ప ణ్ణుంచీ రౌడీ స్నేహాలే గాదటయ్యా అన్నీ! అయ్య పేరేమన్నా నిలబెట్టేడేంటి? ఆయ నెటువంటి మారాజు! చెడబుట్టాడు! ఆ కొండిగాడు గూడెంలో లేడో. మాది గోడు...' అని యింకా యేదో చెప్ప తుండగా—

దూరంగా కుక్కలు మొరిగాయి. ఒక్క సారే అన్నికుక్కలు మొరగటం, ఆ వూరి వారందరికీ పెద్దగుర్తు! 'వస్తున్నాడు కొండడనే!'

రచ్చబండమీద కుక్కమాత్రం చెవులు రిక్కించి, తనకెందుకన్నట్లు, చూడనట్లు మునిగాళ్లలో తలపెట్టుకుని చూస్తూ కూచుంది, అలవాటయిన మొరుగుడికి యిపుడు తన అవసరం ఏమిటని.

రామయ్య నోట్లో చుట్ట అలానే జారి పడిపోయింది. చూసుకోలేదు. తీసుకోటానికి ప్రయత్నించ లేదు. అరుగు దిగి, పంచెగ దోసుకుని పక్కసందు పట్టాడు. పోలయ్య ప్రక్కనున్న కర్రబట్టుకుని; 'వెనొస్తాను బాబో!' అంటూ లేచాడు.

'ఒక్కముక్క చెప్పి పోవయ్యా! బాబు గదూ!' అంటూ పట్టుకున్నాడు ప్రక్క నతను.

'లేవయ్యా బాబూ ముందక్కణ్ణుంచి. పొడిచి పారేస్తాడు. ఒక చేతిలో కత్తి, ఇంకో చేత బుడ్డీ వుంటుందాడికి. కంటబడితే చాలు వదిలిపెట్టడు' అంటూ ముందుకు పొగుతూ వుంటే వెనుకతను గుంజాడు చెయ్యిబట్టుకుని.

'అంత భయమెందుకయ్యా నీకు!'

'నీకు తెలియదు నాయనా! వాడంటే అందరికీ హడల్! వాడు యింట్లోంచి బయటికి రాడు. వచ్చాడంటే ఎక్కడో ఖూనీయే! తప్పకుండా ఎవణ్నో ఒకణ్ణి కనుపించినోణ్ణి పొడిచి మరీ పోతాడు. తర్వాత నీయిష్టం!' అంటూ చెయ్యి గుంజు కుని ముందు కడుగువేశాడు.

'పోలీసు లేమయ్యారయ్యా!' అంటూ అడిగాడు అతని చేయిబట్టుకుని.


'వాళ్లకందితేగా అసలు. ముందుగావే పారొస్తుంది. అంతే! ఈ రచ్చబండ దగ్గరిటువంటి ఖూనీలెన్ని జరగలేదు!' అంటూ గబగబా అడుగు వేశాడు.

బావిదగ్గర నీళ్లు తోడుతున్న ఆడ వాళ్లు కడవలు, కుండలు నీళ్లు నింపు కున్నా నింపుకోపోయినా ఎక్కడోళ్లక్కడే అలావే తీసుకు వెళ్లిపోయారు భయ పడుతూ. ఒకామెమో నీళ్లతోడి నిండిన బక్కెట్టు నీళ్లతో అలావే కింద పెట్టేసి వెళ్లిపోయింది గనగన వణుకుతూ.


ఆ వింటున్నతనికీ వింత వాతావరణం చూసి భయమేసింది.

'ఒరేయి బాబూ! యింటికి రారా! రమ్మం టుంటే' అని ఒకావిడ పిల్లాణ్ణెవర్నో లాక్కుపోయి తపేమని తలుపులేసుకుంది. ధబీధబీమని తలుపు లేసుకుని, ఎవరి ప్రాణాలు వాళ్లు అరచేతిలో పెట్టుకుని కొంచెం తెరచిన కిటికీల్లోంచి బిక్కు బిక్కుబిక్కుమని గుండె విబ్బరం చేసుకుని చూస్తున్నారు ఆడవాళ్లు.

పెట్రోమాక్స్ లైటు తీసివేసి గబగబా



Shilpi BoB 10A/67 Tel.



మీ చికాకులన్నిటినీ భరిస్తుంది ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

నేడే యీ బ్యాంకులో ఒక కరెంట్ అక్కౌంటును ప్రారంభించండి

మీరు ప్రొద్దున్న లేచినది మొదలు ఎంతో ఆదావిడిగా ఉంటారు ఆఫీసు పని, ఇంటి సమస్యలు, వ్యాపార మునకై ప్రయాణములు, నలుగురూ వచ్చే పోయే వారితో మాటలూ మొదలైన వెయ్యి వ్యాపకాలతో సతమతమౌతూ ఉంటారు. ఇంక భీమా ప్రీమియములు, యింటి అద్దె, క్లబ్బు బిల్లులు, పిల్లల స్కూలు జీతములు మొదలైనవి కట్టడము లేక డివిడెండ్లు, యితరత్రా రావలసిన డబ్బును వసూలుచేసుకోవడము వంటి స్వంత పనులకు తీరుబడే ఉండదు.

ఇవి చికాకులే అనుకోండి. కాని వాటిని బ్యాంక్ ఆఫ్ బరోడాకు అప్పగించండి. ఈ బ్యాంకులో ఒక కరెంటు అక్కౌంటును ప్రారంభించి హాయిగా ఉండండి.

మీకో చెక్కుబుక్కు వస్తుంది. చెక్కు ద్వారా డబ్బు చెల్లించడము ఎంతో మంచి పద్ధతి. ఎందుకంటే దానితో మీరు చెల్లించిన బిల్లులకు నిదర్శనముంటుంది, దినసరి ఖర్చులకు ఒక రికార్డు ఉంటుంది.

సిరి సంపదలకు అక్షయపాత్ర

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితం : 1908) రిజిస్టర్డ్ ఆఫీస్: మాండ్వి, బరోడా
భారతదేశములో మరియు విదేశాలలో 300 పైగా బ్రాంచీలు కలవు.

“దయచేయండి మీకు సాయపడతాం” అనే కరపత్రం ఉచిత కాపీ కోరండి, మా సేవలగురించి పూర్తి వివరాలు దొరుకుతాయి.

ల్లో లోపలికి పెట్టుకుని తలుపు లేసు కున్నాడు సుబ్బయ్యశెట్టి.

నిముషంలో జిమ్మ చీకటయిపోయింది ఆ ప్రదేశమంతా!

'ఆ రంగడికి యీ కొండడికీ. . యిందా కేదో చెప్పబోయావు?' అని పోలయ్య నడుగుతూ అతని పక్కనే గబగబా నడుస్తూ ఒక యింట్లోకి దూరారు.

'నెమ్మదిగా మాట్లాడు. నీకు సిటుక్కు మంటానికి వీల్లేదు లేకపోతే అక్కడ ప్రత్యక్షమయ్యాడన్న మాటే! ఒక విష యంలో రంగడు కొండడి కాలిరగ్గొట్టాడు యివాళొస్తున్నాడని తెలిసి బయిటి కొచ్చుం టాడు. మాట్లాడకు. ఉష్! దగ్గరగా వస్తున్నాడు. ముయి,కిటికీ!' అంటూ గొంతు తగ్గించివేసి, కిటికీ ఒక అంగుళం తెరచి యింట్లోదీపం చిన్నది చేసి వెలుగు బయటికి పోనీయకుండా చేశాడు.

వీధి దీపాల వెలుతురు గుడ్డిగా వుంది. బావురు కప్పల కీచుధ్వని స్పష్టంగా విని పిస్తోంది. చెట్లు ఆకుగూడా గాలికి ఊగి గానీ, ఒకదానికొకటి రాచుకునిగానీ శబ్దం చేయటంలేదు.

విస్పష్టంగా ఒక నల్లని ఆకారం వూగుతూ, తూలుతూ కాళ్ళీడ్చుకుంటూ వస్తూవుంది ఆ చీకటిలో అతని నల్లటి ఆకారం భయంకరంగా వుంది. దుబ్బుజుట్టు

నా భార్య

సంస్కారం లేకుండా వుంగరాలు తిరిగి ముంగురులు మొహంమీదికి పడుతున్నాయి. నల్లటిమీసాలు భీకరంగా యమధర్మరాజుని మరిపిస్తున్నాయి. కట్టుకున్న లుంగీ గళ్ళ బనీను చీకటిలో కూడా వాటిమీద చారలను మరుగు పరచలేక పోతున్నాయి .

ఆయాసంతోవచ్చే శ్వాస లు పాము బుసల్లాగా దూరానికి స్పష్టంగా వినిపిస్తు న్నాయి. అతని చేతిలో బాకు దీపపు వెలు తురులో మెరుపులా మెరుస్తూ వుంది. దేహంతో బాటు చేతిలోని కత్తి వణుకుతూ వుంది. పట్టరాని ఆవేశం అతనిలో పొగలు గక్కుతుంది.

అడుగులు తడబడి పడుతుంటే కాలికి యేదోరాయి తగిలింది. దాన్ని ఒక తన్ను తన్నాడు. అది యెగిరి యెక్కడో పడి దొర్లుకుంటూ శబ్దం చేసింది. రక్తం కారుతున్నా లెఖ్ఖచెయ్యకుండా 'రారా! రా! నిన్నేం జేస్తానో యివాళ!' అని గట్టిగా అరిచాడు.

ఆ అరుపుకి దిక్కులు పిక్కటిల్లి నట్లయినాయి. తలుపులు బిగించుకుని యిళ్ళల్లోవున్న వాళ్ళగుండెలు ఝల్లు' మన్నాయి

ముందుకు పడుతూ, లేస్తూ నడుస్తు న్నాడు. ఒక్కసారిగా నిల్చొని తూలుతూ తూకు కుని సీసా యెత్తి నోరు తెరచి సీసాలోంచి రెండు గుటకలు గుటగుటా తాగాడు. గొంతు మండింది. ఆమంట చల్లారా లంటే యింకొంచెం తాగాలి. సీసా పెదాలకి కరచు కున్నాడు. సీసా ఖాళీ అయింది దూరంగా గిరాటువేశాడు సీసాని. 'ఠకేలు' మని పగిలి ముక్కలయిపోయింది.

'దాహం' గొంతుమంట! నాలుక పీక్కు పోతుంది. సోడాకావాలి!' సుబ్బయ్యశెట్టి కొట్టు తలుపుబాదాడు. తలుపు తీయలేదు. గట్టిగా కాలితో ఒక్కతన్ను తన్నాడు. గట్టి తలుపులు గాబట్టి శబ్దంచేసి వూరు కున్నాయి. లోపలి శెట్టికి పై ప్రాణాలు పైనే పోయినాయి. గట్టిగా పెళ్ళాన్ని కావి లించుకున్నాడు. పెళ్ళాం వణుకుతున్న మొగుడి నోరు గట్టిగా మూసింది.

అటూ యిటూ చూశాడు. రొప్పు కుంటూ కాలీడ్చుకుంటూ, బావిదగ్గర కెళ్ళాడు. చేదలో నీళ్ళున్నాయి తోడుకో కుండా. చేదెత్తి గొంతులో పోసుకున్నాడు. గొంతునిండి నీళ్ళు పొర్లి బనీను తడిసి పోయింది మూతి తుడుచుకోనయినా లేదు.


అతనిలోవున్న మత్తు కొంచెం తగ్గింది. బీడీ వెలిగించాడు అగ్గిపెట్టె గీసినపుడు చీకటిలో అతనికళ్ళు ఎర్రదనంతో చింత నిప్పుల్లా నిగనిగలాడినాయి.

రచ్చబండమీద కూమన్నాడు. ఆయా సంగా. కడుపునిండా నీళ్ళేగా! మత్తెక్కు తుంది మళ్ళీ నెమ్మదిగా. కాని కళ్ళల్లో వున్న చురుకుదనం మాత్రం చావలేదు. చిమ చిటుక్కుమన్న ధ్వనికూడా అటే చూస్తూ వున్నాడు. 'వచ్చే... డైమయింది!' అని విస్పష్టంగా గొణుక్కున్నాడు.

కాలిక్రింద కుక్క లేచి నిలబడింది.

'ఛోయస్సే!' అంటూ కాలితో ఒక్క తన్ను తన్నాడు. దెబ్బతిని, మూలుక్కుంటూ ఒళ్ళొంచుకుని కళ్ళు పైకెత్తిచూసి దించు కుంటూ తోక ముడుచుకుని మునిగాళ్ళ మీద బండవెనక్కు వెళ్ళిపోయింది.

'వచ్చుంటాడు!' అని అనుకుని లేచి ముందుకు తూలుతూ నడక సాగించాడు. సందు మలుపు తిరిగాడు. అదే యిల్లు! అక్కడంతా చీకటిగా వుంది. కిటికీ కూడా తెరచిలేదు. 'అసలు లాలేదనుకుంటానింకా ఎందుకయినా మంచిదనుకుంటూ తలుపు



దగ్గరకెళ్ళి చూశాడు. తాళం వేసుంది. అక్కడే మూల కాలవ గట్టుమీద కాచుక్కూచున్నాడు.

చీకటి యెక్కువవుతున్న కొలదీ కీచురాళ్ళు మరింత ధ్వని చేస్తున్నాయి. నీలాకాశంలో నక్షత్రాలు మిలమిలలాడుతున్నాయి. కదలాడని చెట్టు ఆకు, ఏమాత్రం సద్దయినా స్పష్టంగా విన్పింప జేస్తుంది. చెవులు రిక్కించి, తీక్షణంగా అటూ యిటూ చూసి తల కదిలిస్తూ క్షణాలు లెక్క పెడ్తున్నాడు.

'రామిగాణ్ణి యేదో అన్నానని యీనాడి కెందుకూ? నేనేదో మైకంలో వుంటే యీపని జేయిస్తావూ? రారా!' అంటూ పళ్ళు పటపటలాడించాడు

చిన్న శబ్దమయినా రంగడొస్తున్నాడనుకుని అటువైపు చూపులు పారించాడు విశితంగా. కత్తి చేతిలో మెరుస్తున్నంతసేపూ అతనిలో ఆవేశం తగ్గదు. ఒళ్ళు తెలియని ఆవేశంతో వూగిపోతుంటే పట్టుదల యెలా వదుల్తాడు? మొండిగా అక్కడే కూచున్నాడు.

* * *

దొంక దగ్గరకొచ్చేసరికి జిమ్మచీకటి! కన్ను పొడుచుకున్నా కనుపించటం లేదు. చీకటిలో చెట్లు నల్లగా మరింత భయంకరంగా వున్నాయి.

'ఏమండీ?!' అంది ఆమె భయంగా అతని భుజంమీద చేయివేసి.

'ఒక్క ఫర్లాంగు. ఆ కనిపించేదే వూరు!' అన్నాడతను. భుజానికున్న హేండు బాగ్‌లోంచి టార్చితీసి లైటువేసి ముందుకు నడుస్తున్నాడతను ఒకచేతిలో పెట్టె వుంది. అతని భుజాన్ని పట్టుకుని అడుగులో అడుగువేసుకుంటూ, అతని భుజం మీదకి వాలుతూ పక్కగా నడుస్తుంది సునీత.

అతని ముఖంలో వెనుకటి వుత్సాహం లేదు. యెందుకో అడుగులు తడబడుతున్నాయి. కాని, యేదో మొండిధైర్యం ముందుకు నడిపిస్తుంది.

గ్రామంలో అడుగుపెట్టారు. అప్పుడే ఎనిమిదింటికే నిర్మానుష్యంగా వుంది వూరంతా అనుమానంతో అడుగులు తడబడ్డాయి. చెట్టు మీద ఆకుతో బాటూ పిట్టయినా కదలడంలేదు. రచ్చబండ దగ్గరకొచ్చారు. టార్చి ఆర్పివేశాడు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

1968 దీపావళి కథల పోటీ

ఎప్పటివలెనే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించబోతున్నదని తెలపటానికి సంతోషిస్తున్నాము. రచయితలందరూ ఎప్పటి వలెనే మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

మొదటి బహుమతి రు. 2100

రెండవ బహుమతి రు. 1500

మూడవ బహుమతి రు. 500

నిబంధనలు

1 కథలు స్వంత రచనలై ఉండాలి. ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచన అని, దేనికీ అనువాదంకానీ, అనుసరణకానీ కాదని హామీరాసి పంపాలి. ఈ హామీలు వేరే కాగితం మీద కాకుండా కథ వ్రాతప్రతి మీదనే రాసి ఉండాలి.

2 కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాతప్రతి మీద "దీపావళి కథలపోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒకే వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయితపేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతి మీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరఠావు (ఎక్సర్సైజు నోట్‌బుక్ పేజీకి రెండు రెట్లు) పేజీలకు మించరాదు

4. కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1'కి పంపాలి.

5. పోటీ గడువు తేదీ 14—8—68. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచికగా' వెలువడే 25—10—68 తేదీ కల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.

7. పోటీ తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపడానికి వీలులేదు.

8. వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడానికి సాధ్యం కాదు. పోటీలో పాల్గొనేవారు తమ రచనలతో తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంప నవసరం లేదు.

9. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము.

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించ లేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

నా భార్య

'ఏమండీ ?' అంటూ గట్టిగా అతని భుజం పట్టుకుంది భయంతో.

'పూళ్ళోకొచ్చేశాంగా ? భయం దేనికి ?' అన్నాడు మళ్లీ టార్చి వెలిగించి నవ్వుతూ చిన్నగా. ఎడమభుజం అదిరింది.

సందు మలుపు తిరిగారు.

'రంగా!' అంటూ భయంకరంగా అరచి కత్తితో ఎదటుగా దూకాడు కొండడు

అతనికి ముచ్చెమటలు పోశాయి ఒక్కసారిగా ఒళ్ళంతా చల్లబడి పోయింది. ఆ భయంకరవ్యక్తిని చూచి ఆమె అతని భుజానికి కరుచుకు పోయింది టార్చి ఎప్పుడు పడిపోయిందో తెలియదు దొర్లుకుంటూ కాలవలో పడిపోయింది ట్రంకు చేతిలో నుండి జారిపడిన శబ్దంతో స్పృహలోకి వచ్చాడు రంగనాథం

క్షణంలో ఘోర అంధకార బంధురం ఆలుముకుంది !

'ఏరా మొగాడో ! ఆడదాన్ని వెనకేసుకొచ్చావేరా ? తీయ్ కత్తి!' అంటూ గంభీరంగా గర్జించాడు

రంగడి దగ్గరకూడా పూళ్ళో వున్నప్పుడెప్పుడూ కత్తివుండేది మొల్లో యిదివరకు.

'తీయరా ! అంటుంటే !' అంటూ మీదికి చెయ్యి విసరి కత్తితో బెదిరించాడు

'లేదు !' అన్నాడు భయపడుతూ రంగనాథం.

'పిరికోడా! చావంటే ఎందుకురా భయం తియ్యరా అంటుంటే, యివ్వాళ నువ్వో, నేనో అటో యిటో తేలిపోవాలి !' అని హూంకరించాడు.

మొండి ధైర్యం తెచ్చుకున్నాడు రంగనాథం. 'చావంటే ఎవడురా భయపడేది. యెన్నిసార్లు తెగించలేదు ఈ రంగడంటే చచ్చు పీనుగనుకున్నావా? కానీ...యిప్పుడు.'

'ఇప్పుడేమయింది? గాజు లేయించుకున్నావా?' అంటూ కోపంగా అరిచాడు పిచ్చిగా.

ఆమె మరింత భుజాని కరుచుకుపోయింది.

'కొండా! నేను పెళ్ళి చేసుకున్నానురా!'

'నీ పెళ్ళెవడిక్కావాలి? ముందు తియ్యి కత్తి. లేకపోతే యిలామంటావా? యిదిగో!' అంటూ బొడ్లోంచి తీసి క్రింద వేశాడేదో. చీకటిలోకూడా ధళధళలాడుతూ మెరిసింది!

'యెత్తు!' అంటూ వురిమాడు.

వెనకనున్న ఆమె గడగడ వణికింది!

రంగడు నెమ్మదిగా తీశాడు దాన్ని. అటూ యిటూ తిప్పి చూశాడు 'హింసను అహింసతో జయించమన్నారు గాంధిజీ!' జ్ఞాపకానికి వచ్చింది. నవ్వుతూ నెమ్మదిగా నేలమీదకు వదిలి వేశాడు.

'రంగా!' అంటూ గట్టిగా అరచి ఘూర్ణిల్లుతున్న కోపంతో వూగిపోతూ వుంటే, కొండడి కంటినుండి విస్ఫులింగాలు వెదజల్లుతున్నట్లున్నాయి.

నిశ్చింతగా నవ్వి, అతని కళ్ళల్లోకి చూస్తూ, 'కొండా! నీకు కావల్సింది నా ప్రాణమేగా. తీసుకోరా నీలా పిరికి చావు చావకుండా హాయిగా నాభార్య ఒళ్ళో చచ్చిపోతాను!' అన్నాడు రంగనాథం

ఆమాటతో అతని మస్తిష్కంలోని మత్తు దిగిపోయింది. హృదయం ఆవేగంగా కొట్టుకోనారంభించింది 'తన మనస్సెటో పొంగి పొరలిపోతూ వుంది. అవతలి అంచు తను చేరటం కష్టం!...యేదీ తనకేదీ. . యేదీ? శూన్యం అంతా నిరామయం! చేజేతులా చేసుకున్న తను' అతని బుర్ర తిరిగింది. 'లేదూ! తనకు లేదూ!' అతనిలో వుక్రోషమో, ఆవేశమో ప్రవేశించింది.

'అయితే యెవరీ అమ్మాయి?' అంటూ కత్తి సూటిగా ఆమె మోహం మీదపెట్టి అడిగాడు కొండడు.

బెదరిపోయిన గుండె ఆగిపోతున్నట్లనిపించిందామెకు. గట్టిగా రంగనాథాన్ని కౌగలించుకుని అతని వెనుక దాక్కుంది భయంతో.

'నాభార్య! నేను పెళ్ళిచేసుకున్నాను!'

'నా భార్య!' నెమ్మదిగా గొణుక్కున్నాడు కొండడు

కత్తి వెనక్కు తీశాడు నెమ్మదిగా తలవంచుకున్నాడు. తలెత్తి ఆమెవంక చూశాడు. భయభ్రాంతమై గడగడ వణుకుతూ వుంది. ముంగురులు చెదిరి జారి నుదుటి బొట్టుమీద జీరాడుతున్నాయి. చిరు చెమటల్లో ఎర్రటి సింధూరం చెదరిపోతున్నట్లు కన్పించింది. పాలుగారు బుగ్గలమీద కన్నీటి చారికలు చీకటిలో స్పష్టంగా కన్పించినాయి.

'నా భార్య!' యింకా నెమ్మదిగా తనలో తను అనుకున్నాడు.

ఆవేశం మాయమయింది. కనుపించే పవిత్రత హృదయవేగావ్నాపించింది. మన స్నేక్కడికో తెలియని దివ్యలోకాల్లోకి పరు వెత్తింది. కళ్ళు రెప్పలార్పకుండా బాధతో ఆకాశం వంక చూశాడు. నీలాకాశంలో తారలు మినుకు మినుకు మంటున్నాయి నిర్మలంగా, నిండుగానూ !

ఎప్పుడు వదిలాడో, నెమ్మదిగా ఆ కత్తి పక్కడే జారవదిలి, తడబడే అడుగులుతో, వినీలాకాశం వంక మోరయెత్తి చూసు కుంటూ, 'నా భార్య', 'నా భార్య', 'నా భార్య,' అని నెమ్మదిగా అనుకుంటూ, తలచుకుంటూ, ఏదో స్వరూపాన్ని మలచు కుంటూ, వెనుదిరగకుండా తిన్నగా వెళ్ళి పోయాడు చీకటిలో కలిసిపోయాడు.


నిశ్చేష్టయై నిలిచి వెళ్ళుతున్న అతని వంకే చూస్తున్న భార్యనుచూసి 'సునీ !' అని చేతితో తట్టాడు రంగనాథం.

నిలువరించుకోలేని నీటిబొట్లు నాలుగు ఆమె కంటినుండి జలజలా ఆమె చెక్కిళ్ళ మీదనుండి రాలినాయి !

నిర్ఘాంతపోయి, 'ఏమిటి సునీ ?' అని అతను అడుగుతూవుంటే, మాటల్లో వ్యూహల్ని చెప్పలేని ఆమె ఏం చెప్పతుంది 'ఏమీ లేనట్లు' చిరునవ్వు చిందిస్తూ అతని ఒడిలో ఒదిగి మొహం దాచుకుంది.

నెమ్మదిగా ఆమె తలదువ్వుతూ, కొండడి భార్య అన్నపూర్ణ చాలా అందంగా వుండేది భార్యతో చాలా ప్రేమగా వుండే 'వాడు. పుట్టింటదగ్గర్నుండి చాలా ఆస్థి తెచ్చింది. కానీ తాగి తందనాలాడితే, నీరా జనంలా నీరయి కరిగి పోయింది. ఆమె కూలీ, నాలీ చేసి కూడు బెట్టేది తాగడానికి డబ్బు లివ్వటంలేదని అన్నేవాడు. పాపం ! ఆ యిల్లాలు చిక్కి శల్యమై మంచానబడిం తర్వాతగానీ భార్య విలువ గుర్తించుకోలేక పోయాడు కానీ, యింతలోనే ఆమెకు స్వర్గాన్నుండి పిలుపు వచ్చేసింది పోతూ, పోతూ, 'ఆడదాని కన్నీరు మగాడికి జయం గాదు' అని చెప్పింది.

'నా భార్య' అని వేసవగానే అన్న పూర్ణ కంటికి కనుపించిందనుకుంటాను. అందుకే వివర్ణమై, నిర్వేదనగా వెళ్ళి పోయాడు—' అని చెప్పాడు రంగనాథం, అన్నపూర్ణని తన చూపుల్లోకి తెచ్చు కుంటూ ●




ఈ జంతువు ఆకారం నక్షత్రంలా ఉండటంవల్ల దీనికి ఆపేరు వచ్చింది. ఇంగ్లీషులో దీన్ని 'స్టార్ ఫిష్' అంటారు. కాని నిజానికిది చేపకాదు దానికి సాధారణంగా ఐదు 'చేతులు' ఉంటాయి అయితే ప్రతిచేతికి వందలాది, 'పాదాలు' ఉంటాయి. ఈ పాదాలకి పట్టు విడుపుశక్తి పాడవవడం, పొట్టె అవడం లక్షణం ఉండడంవల్ల, వాటిసహాయంతో నెమ్మదిగా సాగు తుంది.

సముద్రం అడుగున, రాళ్ళ మీద సాధారణంగా ఇది సంచ రిస్తుంది. మాంసాహారి కావడమే కాక నక్షత్రం పురుగు విపరీతంగా తింటుంది. ముఖ్యంగా ముత్యపు చిప్పల పురుగులకి, ఈ నక్షత్రం పురుగు నష్టం కల్గిస్తుంది. ఆల్చిప్ప పురుగులలాటి వీటిని తెరచడానికి మనకే మామూలుగా కష్టం. అలాటిదాని రెండు ప్రక్కలా తన పాదాలను అతికించి, క్రమంగా బలవంతంగా తెరిపి స్తుంది. ఆ తరవాత తన శరీరం లోని జీర్ణాశయాన్నే, బయటకు నెట్టివేస్తుంది. మృదువు సున్నితం అయిన ముత్యంచిప్ప పురుగుని శరీరం బయట జీర్ణం చేసు కొంటుంది. జీర్ణక్రియ అయ్యాక, తన జీర్ణాశయాన్ని తిరిగి లోపలికి లాక్కుంటుంది !

నక్షత్రం పురుగు శరీరం పయిన చిన్నచిన్న పలకలు (కడపరాళ్ల లాగా) అతికి బయట ఒక కవచం ఏర్పరుస్తాయి. వాటికే ముళ్ళు అతికి ఉంటాయి. అంతేకాక చిలక ముక్కుల్లాగా కొన్ని అవయవా లుంటాయి. పైన ఏదైనా పడితే ఒకటి అందుకొంటుంది. ఒకటికి ఒకటి మరొకటి అందించుకొని చివరగా క్రిందకు పడవేస్తాయి. అలా శరీరం శుభ్రంగా ఉంచు కొంటాయి !

—జమ్మి కోనేటిరావు



జరిగిన కథ

చాలా కష్టాల్లోవుండగా శ్రీనివాస్ తల్లి చనిపోయింది. తండ్రి గోపాలం వ్యవహారాల పుట్ట. అతను రెండో వివాహం చేసుకుంటాడు. అంత వయసువాడితో తనకి వివాహం జరిగినందుకు సుభద్ర లోలోన కుమిలిపోతుంది. ఆ కసని గోపాలం కూతురు సరస్వతిమీద తీర్చుకోవాలని చూస్తుంది. సరస్వతి శ్రీహరిని నమ్ముకొని మోసపోతుంది. సుభద్ర శ్రీనివాస్ చదువుకు సాయంచేయాలనుకుంటుంది. గోపాలం చనిపోతాడు. శ్రీనివాస్ రాజమండ్రిలో రామదాసుగారింట్లో వుండి చదువుకుంటుంటాడు. సరస్వతి మనోవ్యాధితో కృశించిపోతుంది. జగదీశ్ సుభద్రని వశపరచుకోవాలని చూస్తుంటాడు. పద్మావతి రామదాసును రెండో వివాహం చేసుకుంటుంది. ఆమెకు ప్రభాకర్ అనే కొడుకు, రాజేశ్వరి అనే కూతురూ వున్నారు. ప్రభాకరం తన కథని శ్రీనివాస్‌కి చెప్పాడు.

6

ప్రభాకరం కాళ్ళు తిన్నగా తుల్జా భవనంముందు బాజాభజంత్రీలమధ్య ఆగిపోయాయి. గొప్పవారింట్లో పెళ్లి ఘనంగా జరిపిస్తున్నారు. అతను అక్కడే హో విస్తర్తి ముందు విచక్షణా జ్ఞానాన్ని మరిచిపోయి కూలబడి పోయాడు.

నవ్వుతూ వచ్చి అన్నాడు. 'చూడగా బాబూ నిన్ను బెజవాడదగ్గర చూశాను. యిక్కడ నీకెవరూలేరని నాకు తెలుసు ముందు నాతోరా.'

ప్రభాకరం పిస్సుల్తో తలవాల్చేశాడు. కడుపు కక్కుర్తికి తను పట్టుబడి పోయాడు,

'పద'

నడిచాడు ప్రభాకరం అతనివెనుకగా.

'పూఁ పద'

ప్రభాకరం కీలుబొమ్మ అయిపోయాడు. రంగురంగుల మేడలు, అందాన్ని వొలకబోసే అప్సరసలు, రసికత్వాన్ని చిందించే ఆ ప్రదేశాలుదాటి బయటపడేందుకు ప్రయత్నం చేయలేదు.

'ఆడపిల్లలు యిలా అన్యాయం అవడానికి మీలాంటి మగవాళ్లే కారణం అంటే యేమంటారు'

ప్రభాకరం తికమక పడ్డాడు.

'చెప్పండి. సుఖంగా బ్రతికేందుకు మనకి వొక వ్యవస్థ వుంది. లక్షణంగా పెళ్లి చేసుకుని బ్రతికితే ఆ ఆనందం యిక్కడ దొరకదు మీకు. ఏమంటారు'

'మరి మీరెందుకు యిలా అయిపోవడం.'

నవ్వింది చిత్రంగా గాజు గ్లాసు పగిలిన చప్పుడు ఆ నవ్వులో: 'ప్రేమించానన్న మనిషితో కట్టుబట్టలతో బయలుదేరి వచ్చేసే ఆడపిల్లలు యింతకు మించి యెలా అవుతారు ?'

'అదేవిటి ! ప్రేమించిన మనిషిని మోసం చేస్తున్నావు దేనికి?'

'అడగవలసిన మనిషి మటుమాయం అయిపోయాడు. నేను యిలాగ ఈరకం జీవితంతో చావలేక బ్రతుకుతూ యేడవలేక నవ్వుతూవున్నాను' ప్రభాకరాన్నిచూస్తూ ఆపిల్లే అంది మళ్లీ ! 'ఈ వ్యాపారం మగపిల్లల చేత కూడా చేయించి భాగస్వామ్యం తీసుకోవడం చిత్రంగా లేదూ'

'నీపేరు?'

ప్రభాకరం వీపుమీద కమ్చీ దెబ్బలు తాకుతున్నాయి. 'రాజేశ్వరి' అతని మనసు మరిగిపోతూ, రగిలిపోతూ కదం తొక్కుతూ యింటిముందుకి వాలింది, ఆరేళ్లతరువాత. చెల్లెలు రాజేశ్వరి అతని కళ్లముందు కదిలింది దైన్యవదనంతో.

చెల్లెలికి నరకం చూపించిన పినతండ్రి యింట్లోచేరి ఆర్థికంగా సహాయం చేస్తూ మనిషిగా నిలబడ్డాడు ప్రభాకరం.

'అంటే నువ్వు రాత్రిళ్లు...?'

'అవును నేను తాగనిదే వుండలేను. అదీ మోతాదుకు మించకుండా. నాకు కొన్ని అలవాట్లు పట్టుబడ్డాయి జీడిలా అవి నన్ను వదిలి పోవడం లేదు.'

శ్రీనివాస్ యిటుతిరిగి వొత్తిగిల్లాడు. నెమ్మదిమీద 'చెప్పనా?' 'యిప్పుడుకాదు' ఈరెండు మాటల్లో మొదటిదే బాగుందనిపించింది. సమయం కలిసి వచ్చింది యెలాగూ...

'నీకు పిల్లనిస్తే చేసుకుంటావా పోనీ' అన్నాడు జాగ్రత్తగా.

'వైనాట్'

'పరిహాసం కాదు ప్రభాకరం'

'చెప్పవోయ్ పిల్లయెలా వుంటుంది? చదువు కుందా? అంద చందాలు. ఆస్తి పాస్తులు వగైరా, వగైరా'

'యివన్నీ లేకపోతే చేసుకోవా?'

'యెందుకు చేసుకోను' ఆవిడ గురించి తెలుసుకుని, నచ్చితే' శ్రీనివాస్ శే: కూర్చున్నాడు. 'నీతో సస్పెన్సులో ముంచి మాట్లాడడం నాకు యిష్టం లేదు. అందాన్ని గురించి చెప్పమంటే నేను చెప్పలేను. అందరూ అనగా విన్నాను. ఆవిడలో మొగలి పువ్వు సౌరభం వుందని'

'కొంపముంచి చుట్టూ...' ప్రభాక చిలిపిగా నవ్వాడు.

'నవ్వుతాళి కాదు ప్రభాకరం. పి మానాన్నని పొగొట్టుకున్న దౌర్భాగ్యురాలు!

'వ్వాట్', శ్రీనివాస్ వైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

'పిన్ని బహుశా నాకన్నా చిన్నదేమొ నాన్న ఆవిడకు తీరని అన్యాయం చేశారు

'యూ యిడియట్ నీకెంత బుద్ధిలేద ప్రభాకరం చాలా దురుసుగా అన్నాడు.

శ్రీనివాస్ మొహం పాలిపోయిం యెత్తిననోరు తక్కున మూతవేసుకున్నాడు అవును లిధవను చేసుకోమవేందుకు తనకి ఎంత ధైర్యం వచ్చింది? తను నిజంగ పొరబాటు చేశాడు. ప్రభాకరం మగవాడ అతనికి ఏ లక్షణాలు వుంటే తనకేం. యెం చకచ్ఛగా అన్నాడు. 'యూ యిడియట్' అ

'మీ నాన్న చేసుకునేప్పుడు నువ్వు చూస్తూ వూరుకున్నావా. ఆయనతో పే పెట్టి నువ్వు...నేను అనకూడదు కూడ తల్లిలాంటి ఆవిడని...నేను రెడీ శ్రీనివాస్! నాకు యిలాంటి అవకాశం కావాలనే కోరుకుంటున్నాను.'

నమ్మలేని నిజాన్ని శ్రీనివాస్ గ్రహించి అతని వైపు చూసేందుకే సిగ్గుపడ్డాడు. కొంచెం ఆగి అన్నాడు. 'నువ్వు యెంతటి వాడివి? నిజంగా నేను యిడియట్‌నే. అర్థం చేసుకోలేకపోయాను. నీకున్న సంస్కారంలో వందోవంతు వున్నా మా కుటుంబం అలా ఛిద్రం అయిపోయేది కాదు.' శ్రీనివాస్‌కి కళ్లనీళ్ల పర్యంతం అయింది.

'నువ్వు ఫూల్‌వి. ఆడదానిలా కంట తడిపెట్టుకునే మగవాళ్లంటే నాకు మహా చిరాకు. చెప్పేది సూటిగా వుంది. అంతవరకూ బాగానే వుంది. కాని యిదే



మొగలి పొదలు

వీటి మధ్య?'

'పిన్నిని నాన్న సరస్వతిలాగే చూశా రట. ఆవిడ నా దగ్గర యేడుస్తూంటే యించుమించు పిచ్చివాడిని అయిపోయాను' అని 'అదిసరేగానీ నువ్వు యేమంటావు?' అన్నాడు.

ప్రభాకరం తాపీగా అన్నాడు. 'అవేందుకు ఏముంది? నీకూ, ఆవిడకూ యిష్టం అయితే నాది యేముందిరా?'

అమాంతం కౌగలించుకుని మాట్లాడలేకపోయాడు శ్రీనివాస్. అతనికి గొంతు పెగల్లేదు.

'ఉన్నమాట చెప్పేయడం నాకు చాలా యిష్టం ఒక్క సంగతి. నేను తిరగని చోటు యేదీలేదు. అలా అని నాకు సంక్రమించిన వ్యాధికూడా యేమీలేదు. మా అమ్మని బాబాయి దేవతలా చూసుకున్నాడు. కానీ మమ్మల్ని ఆయన చిత్రహింస పెట్టాడు. ఒకవేళ మా పిన్నికి సంతానం వున్నా 'ఐ హేవ్ నో అబ్జక్షన్.'

శ్రీనివాస్ నెమ్మదిగా అడిగాడు. 'యిటువంటివి ఎక్కడోగాని జరగవు. ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడు కోరుకునేది ఒకటే. పవిత్రంగా అర్పితం అయ్యే మనిషి కావాలని కాని...

'యెవరి టేస్ట్ వాళ్ళది. నాకు స్త్రీ అంటే జాలి వుంది. నా జీవితం వొక స్త్రీ ఆత్మతృప్తికి వుపయోగపడింది అంటే నాకున్న సంతోషం నేను విప్పిచెప్పలేను'

'యేమిటో యిదంతా...'

'శుష్కవేదాంతంలా వుందంటావు. నిజంచెప్పాలంటే నాకు యీ క్షణం యేదైనా సంస్కరణ చేయాలనీ, వుద్యమం లేవదీయాలనీ వుంది.'

'ఇంక నిద్దర పోదాం. పిన్ని యేమంటుందో ప్రొద్దుటే ఆవిడకు వుత్తరం రాయాలి'

'నాకూ ఆదుర్దాగానేవుంది. నీతో యింత సంబంధం మరి విడిపోకుండా పెట్టుకుంటున్నావేమిటా అని. అదిసరే పెళ్ళి అనగానే యింద్రియాలన్నీ యింత చకచకా పనిచేస్తాయనుకోలేదు నేను.

'మరే పాపం,' శ్రీనివాస్ నవ్వాడు.

* * *

రెండురోజులు పూర్తి కానేలేదు ప్రభాకరం మాటయిచ్చి శ్రీనివాస్ చేతిలో వుత్తరం పట్టు జారిపోయి అతన్ని గజగజలాడించేస్తోంది. గుండె అంతకు మించిన వేగంలో కొట్టుకుపోతోంది.

'నిజంగా' తను నమ్మలేక పోతున్నాడు. అతని కంటినుంచి కారే కన్నీటితో చొక్కా అభిషేకం అవుతోంది. ఒక టెలిగ్రాం, రెండోది ఎక్స్‌ప్రెస్ డెలివరీ వుత్తరం. అతని వూహ చెదిరిపోయింది. వాస్తవానికి రాగానే గుండలు బద్దలయ్యేలా యేడ్చాడు. 'శ్రీనివాస్ యేడవడం దేనికి? యిప్పుడు యేం జరిగింది? చెప్పు శ్రీనివాస్ నీకు నేను వున్నాను' ప్రభాకరం శ్రీనివాస్ భుజంమీద చేతులు వేశాడు.

చేతిలో జాబు రెపరెపలాడుతూ ప్రత్యక్షంగా కనిపిస్తోంది. 'సరస్వతి యింక మనకి లేదు' ప్రభాకరం అర్థం చేసుకున్నాడు. కర్తవ్యం తెలీని వాడిలా బుర్ర వంచుకుని రెండుజతల బట్టలతో. శ్రీనివాస్ అడుగులోంచి కుడికాలు తీసియెడం కాలువేస్తూ వెడుతూంటే ప్రభాకర్‌కి జాలి వేసింది. 'కూ' అనే రైలు బావురుమనే ప్లాట్‌ఫాం, శూన్యంలా వున్న గదిగోడలూ అతని మస్తిష్కంలో కదిలాయి రక్తంలో రక్తం అయిన సరస్వతి పోతే శ్రీనివాస్ వొంటరిగా యేకాకిలా వెడుతున్నాడు. అందుకే అతనికి గుండెలు మండే బాధ అనిపించింది.

రైలు కదులుతూంటే హఠాత్తుగా అన్నాడు శ్రీనివాస్! 'చప్పున దిగిపో ప్రభాకరం రైలు వేగం పుంజుకుంటోంది' ప్రభాకరం వినలేదు.

'నిన్నే ప్రభాకర్. దిగు రైలు. వేగం యింకా యెక్కువ కాకముందే దిగు. నిన్నే నోయ్'

'నేనూ వస్తున్నాను శ్రీనివాస్. నిన్ను వొక్కడినీ పంపేందుకు మనసు వొప్పుకోవడం లేదు'

శ్రీనివాస్ కళ్ళు అతన్ని చిత్రంగా పరికించాయి కాస్సేపు. 'పిన్నిని చూసేందుకు? 'ఛ! వట్టి అనుమానంగానీ పిన్నిని చూసేందుకే అయితే నాతో చెప్పడూ,' ఈ రెండూ మనసులో పట్టాలైపోయాయి. రైలు వాటిమీద నడుస్తూ కదులుతోంది గమ్యాన్ని ముందుకు పడేస్తూ. పల్లెటూరి


ఇంట్లో ఉతికినది
సర్ఫ్‌తో
ఉతికినది
Surf
AMAZING BLUE POWDER
FOR THE WHITEST WASH!

లాంటి కళ్ళల్లో అమరసౌంధ్య మధ్య నూనె దీపం కాంతిలో వైధవ్యం పుట్టిపడే పిన్ని గుర్తుకు వచ్చింది. చిన్నప్పుడు గోరుముద్దలు తినిపించిన అమ్మా, బ్రతుకుమీద అనవసరం అయిన రోత కలిగించుకున్న చెల్లెలూ, వార్ధక్యానికి లొంగిపోయిన తండ్రీ, అపూరి మట్టిలో బూడిద అయిపోయే యింకా యేలకతో తను వస్తున్నట్లు.'

మనసులో మెదిలింది. అన్యాయానికి ఆహుతి అయిపోయిన ఆ యిల్లాలిని చూసుకోవడం యెంతైనా అవసరం.

'అవసరం కాదు బాధ్యత నీది. కదులు పూ' తొందరచేసే మనస్సును నడిపించాడు ముందుకు.

తటుక్కున గుర్తుకు వచ్చిన వాడిలా అడిగాడు శ్రీనివాస్.

'నువ్వు దేనికిరా వస్తుంట?'

ఒకసారి దృష్టిమళ్ళించి అన్నాడు ప్రభాకరం. 'మనిషికి మనిషి సాయం తప్పకుండా వుండాలి. నువ్వు యింటికి వెళ్ళి ఒక్కడివీ అపరిస్థితుల్ని తట్టుకోలేవు. అందుకే రావాలనిపించింది.'

'నా దురదృష్టం నీనెత్తిన దేనికి యెక్కించుకుంటావు?'

'అర్థంలేదు...ఎవరి ఖర్మలు వాళ్ళవి. మనం ముందు సంగతి చూడాలి. పద పద. త్వరగా మాట్లాడు రిక్షా! ప్రభాకరం తొందరపెట్టాడు.

* * *

శ్రీనివాస్‌కి,

మొగలి పొదలు

బ్రతుకు మరీ యింత దారుణంగా, నిరాశగా వుంటుందని తెలిస్తే బలవంతంగా చచ్చిపోయేదాన్ని. నాలాంటి దౌర్భాగ్యులకు చావు అంత తేలికగా రాదు. మనం దేనికో పుట్టాం. అది యేదో నాకు కావాలి. కానీ నేను మిగిలిపోయాను. కావల్సింది చేజిక్కించుకోకుండానే.

చూడు శ్రీనివాస్! నాకు యిష్టమైన పిల్లడిని వుంచుకుని నీకా నాన్న నన్ను చేసుకోవడం నా నొసటి రాత. ఆ పనిచేశాక ఆయన పశ్చాత్తాపంతో నన్నూ, సరస్వతినీ ఒకటిగా చూడడం న్యాయం అనిపిస్తుందంటావా? ఆయన ఒక్కమాట అనేవారు 'నిన్ను నన్నెత్తి పలకరించేందుకు కూడా భయంగానే వుంటోంది సుభద్రా. నీకు తెలిసి నన్ను అర్థంచేసుకుంటే మంచిదే కానీ నేను యేం చేయను,' యిలా అంటూంటే ఆ మాటలు శూలాలై గుచ్చుకునేవి. నన్ను మిథ్యావాదిని చేశారు, ఆయన. నాకు బ్రతుకు పూలపల్లకీలా వుండాలి. యింతే కోరుకున్నాను. నాకు దొరికిన మార్గం వెతుక్కుని వెడుతున్నాను. వెతికించకు నన్ను. ఆ రాత్రి... తలుచుకుంటే సిగ్గుతో నా తల వొంగిపోతోంది. మన్నించు నన్ను. సరస్వతి కోసం నువ్వు వచ్చేసరికి నేను నీకు అందని దూరంలో వుండాలి. నీ దగ్గర దాచడం యిష్టం లేదు నాకు. రెండు మూడు నెలల్లో నేను జగదీశ్‌ని పెళ్ళిచేసుకో బోతున్నాను నీకు కనిపించకుండా వెళ్ళడమే నాకు బాగుందనిపిస్తోంది.

నాకూ యీ యింటికీ తీరిపోయిన బంధంతో నీకు నేను యేమౌతాను? అందుకే

—సుభద్ర.

'పిన్నీ,' దిక్కులు దద్దరిల్లేలా ఘొల్లుమన్నాడు శ్రీనివాస్. అతని ఆవేదన మంటలా పైపైకి యెగబాకి వాసాలూ, దూలాలూ, నిండిపోయి గోడల్లోంచి పునాదుల్లోకి ప్రవేశించి గోడలన్నిటినీ కూల్చేస్తోంది. ఆశల గోడలు తునాతునకలై పోతున్నాయి నిర్దయగా.

'ఫరవాలేదు. ఆవిడ నీకురాసిన వుత్తరం మొత్తంలోనే వుంది అంతరార్థం. ఆవిడ కోసం నువ్వు యిప్పుడు బాధపడడం నాకు యేమీ బాగులేదు'

'అదికాదు ప్రభాకరం. నీకు అసలు సంగతి తెలీదు'

'యేమిటది?'

'పిన్ని మోసపోయింది. వాడు పిన్నిని వలిపి అనామకురాల్ని చేసి; సర్వనాశనం చేసి వట్టి చేతుల్తో నడిసముద్రంలో వదేసి తను పారిపోయి వస్తాడు.'


'ఛ! వెంటనే అలా అనేయకూడదు. ఆవిడ నమ్మి వెడుతోంది. నువ్వు అనవసరంగా వూహిస్తున్నావు.'

'లేదు ప్రభాకరం నీకు వాడి సంగతి తెలుస్తే అలా అనవు'

'దానికి నువ్వేంచేస్తావు? ఆవిడ చూస్తూ చూస్తూ తనే గోతిలో దిగబడి పోతే యెవరేం చేయగలరు?'

'చూడు శ్రీనివాస్! మీ పిన్ని చాలా అమాయకురాలు. వాళ్ళు యిద్దరూ నీకు రెండు కళ్ళు అనుకో. అలా అని నాకు మాటయిస్తేగాని నా ప్రాణం పోదురా' తండ్రిగొంతు స్పష్టంగా వినిపిస్తోంది యిప్పుడు మరీ దగ్గరగా.

'ఏరా యేది మీపిన్ని యెంతపని చేశావు? నాకు మాటయిచ్చి దాన్ని రెక్కలు తెగిన పక్షిలా వదిలేశావా; అతనిమాటలు శ్రీనివాస్ మెదడుని నమిలి పిప్పి పిప్పి చేస్తున్నాయి. అయోమయంగా వెర్రిగా ఏడుస్తున్న శ్రీనివాస్‌కి చెల్లెలు పోయిందనే సంగతే గుర్తుకు రావడంలేదు. ప్రభాకర



కొడారుస్తున్నాడు: 'యిప్పుడిలా యేడుస్తూంటే నీకు ఒరిగే లాభం యేమీ లేదు. పద మనం పోదాం'

'పిన్నిలేకుండా ఎలా రాను ప్రభాకరం? ఆవిడని వెతికే బాధ్యత నామీద వుంది. చచ్చిపోయిన నాన్న నన్ను అప్రయోజకుడి క్రింద జమకట్టేసి... అసలు పిన్ని సుఖపడుతుందనే నమ్మకం లేదు. ఆవిడని ఎలాగైనా వెతకాలి.'

'నవ్వు వస్తోంది నాకు' ప్రభాకరం నవ్వాడు. 'ఎంత పిచ్చివాడివి నువ్వు. వెళ్ళిపోయిన పిన్నిని నువ్వు పట్టుకోగలననే అనుకుంటున్నావా?'

'అది నా కర్తవ్యం ప్రభాకరం'

'యేమిటో? సరే నీకే అంత పట్టుదలగా వుంటే కాదనేందుకు ఎవరిని నేను. మరి కొన్నాళ్ళు ఆగి వెదుదువుగాని ముందు రాజమండ్రి పద తరువాత వెదుకుదువుగాని'

శ్రీనివాస్‌కి యిప్పుడు జ్ఞాపకం వచ్చింది. ప్రతి అంగుళం మేరా సరస్వతి నవ్వుతూ, తుళ్ళుతూ తిరుగుతున్నట్లే వుంది. ఆపిల్లకి వయసు వచ్చినా తనకి బుద్ధి జ్ఞానం యివ్వలేకపోయాడు. పెళ్ళి చేయలేకపోయాడు. అక్కడికీ ఆపిల్ల మనసు విప్పి తనతో చెప్పింది కూడా.

'నువ్వేలా చేయగలవు శ్రీనివాస్,' అంతరాత్మ అడిగింది.

'ఏం. యెందుకు చేయలేవూ'

నమర్థించిన అంతరాత్మ అతని మీద విరుచుకు పడింది కర్తవ్యం.

'నాకు డబ్బులేదు. పిల్లడిని కొనగలిగే స్తోమత లేదు. నామీద నేను నిలబడలేకపోయాను. ఇలాంటి స్థితిలో నన్నేం చేయమంటావు?'

'డబ్బు. ఎక్కడచూసినా యిదేగోల. నీకు ఆ సంగతి దృఢంగా నాటుకోవాలేగాని నువ్వు యేది చేయలేవు?'

'యేమో నీతో వాదించలేను', శ్రీనివాస్ కళ్ళు మూసుకున్నాడు.

అన్నయ్యా!

శ్రీనివాస్‌కి ఆపిలుపు అందింది. సరస్వతి కాగితం మీద నవ్వుతూ కనిపించింది.

చూడన్నయ్యా నేను ఒక్కదాన్నే వెళ్ళిపోతున్నాననే బాధలేదు. పిన్ని యేమిటో ఆ జగదీశ్‌ని నమ్మి సర్వనాశనం అయిపోయింది. ఇంకా సుడిగుండంలో పడి గిరగిరా తిరుగుతూ అధఃపాతాళానికి వెళ్ళిపోయింది.

ఈమధ్య నేను గమనించకపోలేదు పిన్నికి కాఫీ అంటే పంచప్రాణాలు. ఆ కాఫీ అంటేనే చీదరించుకుంటోంది. అడపాతడపా యెవరూ చూడకుండా వక్కపలుకు బుగ్గన వుంచుకునేది. అదీ మానేసింది. అదో పెద్ద కారణం కాదు అయినా నేను మరీ తెలివిలేని దాన్నికాదు.

మిట్టమధ్యాహ్నం చింత తోపుకు వెళ్ళి గుప్పిళ్ళతో కాయలు తెచ్చుకోవడం గురించి యిరుగు పొరుగులు యెన్నెన్ని వ్యాఖ్యానాలు చేసేవారు. మింగేందుకు మెతుకులేని ఈ బ్రతుకులో, ఈ నిరాశా, నిస్పృహల మధ్య రోగిష్ఠి బ్రతుకు యెందుకిచ్చాడో ఆ భగవంతుడు. ఒరోజు శ్రీహరి నన్ను చేసుకోనన్న రోజునే నా ఆశ క్షీణించిపోయింది బ్రతికి యెవరిని వుద్ధరించాలి? చావలేక యింకా వున్నాను యిన్నాళ్ళా. నేనిక బ్రతకను. నాకు గట్టినమ్మకం ఇలా రాస్తూంటే నాపొళ్ళ గగుర్పొడుస్తోంది. హాయిగా చావుకూడా నాకో గొప్ప చక్కటి వరంలా కనిపిస్తోంది. పిన్ని పాపం. ఎవరి ఖర్మలు వాళ్ళవి నిన్ను చివరిసారి చూస్తానో లేదో రా అన్నయ్యా డబ్బు లేకపోయినా ఆరోగ్యం వుంటే అన్నయ్యా నీ దగ్గరవుండి యెంత సంతోషంగా బ్రతికే దాన్ని... పోన్లే బ్రతుకు అనగానే యేదో ఆశపుట్టి దుఃఖం వస్తోంది. నేను దేనికి యేడవడం? సుఖంగా పోతూంటే. నా కడసారి నమస్కారాలు యివేనేమో బహుశా.

– సరస్వతి

ఆఖరిమాటలు చదువుతూంటే కళ్ళల్లోంచి ధారగా పడ్డాయి కాగితంమీద కన్నీటి చుక్కలు.

'పిన్ని అటువంటి స్థితిలో వెళ్ళిపోయిందా? చూశావా ప్రభాకరం! పిన్ని ఎటువంటి పరిస్థితిలో వెళ్ళిపోయిందో? ఆవిడకు కావలసినవి యిచ్చి ఆదరంగాచూస్తాడంటావా' ప్రభాకరానికి చెప్పేయడంలో ముందు వెనుకలు ఆలోచించలేదు శ్రీనివాస్.

'అంత నమ్మకం లేకపోతే వెళ్ళదు ఆవిడ. ఎందుకలా శంకిస్తావు'

'నిజమే అనవసరంగా అనుమానిస్తున్నట్టున్నాను. వాళ్ళు బాగుండే వుంటారు

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపకోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్ళలు అతికించిన, స్వంత చిరునామాతల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతుల తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజీకల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాకవరు, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీలపైన ఉన్న వ్రాతప్రతులే నవలలక్రింద పరిగణింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపర్చి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమంలో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

మవ్వు అన్నట్టు: నన్ను క్షమించు ప్రభాకరం'

'ఎందుకు' అర్థంకా లేదు ప్రభాకరానికి

'నీతో యేదోచెప్పి తీరా యిక్కడికి వచ్చాక నిన్ను దగాచేసినట్టున్నాను.'

'అదేం లేదు'

ప్రభాకరం మనసు అద్దం లాంటిది. సర్దుకుపోయే తత్వాన్ని అతనికి పుట్టుకతోటే యిచ్చాడు దేవుడు.

రైలు ముందుకు పోతోంది శ్రీనివాస్ మెదడులో వొకేవొక రూపం రంగులు మారుతూ కూర్చుంది చెల్లి, అమ్మ, పిన్ని, కొత్త నేస్తం రాజేశ్వరి.

* * *

'మీరు తండ్రి కాబోతున్నారనే వార్త మీకు యెలావుంది?' జగదీశ్‌ని నిండుగా 'యూవండీ' అంటూంటే మనసు దూది పింజలా సంతోషంలో గాలిలోకి తేలి పోతూంటుంది. అతనివొడిలో తలవుంచుకుని నవ్వింది. సుభద్ర అసలే అందంగా, అపురూపంగా వుండే సుభద్రని యీ సమయంలో మరీ మరీ చూడాలని పిస్తోంది. ఆపెదవిని జగదీశ్ మరి మాట్లాడ నివ్వలేదు! ఈఅందం యెంతటిదో నీకు యెలా చెప్పను? నేను అదృష్టవంతుడిని సుభద్రా!' ఆ కౌగిలిలో కరిగిపోతోంది మంచుగడ్డలా. 'నేను మీదాన్ని. సరస్వతిని భగవంతుడు చిన్న చూపు చూశాడు. నేను శ్రీనివాస్ మొహం చూడలేను. నన్ను యెక్కడికైనా తీసుకు వెళ్లండి. మనం పెళ్లి చేసుకుందాం.'

జగదీశ్ కళ్లు ఎర్రబడ్డాయి. రెండేసి చారలతోటి.

'పెళ్లి...పెళ్లి...పెళ్లి. అది లేకుండా బ్రతకలేమా మనం?'

'అది సంఘానికి సంబంధించిన వ్యవస్థ. మనం పెళ్లి చేసుకోవాలి'

'నన్ను కొంచెం ఆలోచించుకోనివ్వు.'

'యిప్పుడా', ఆశ్చర్యంగా అంది: 'ఇంత జరిగాక యిప్పుడు ఆలోచిస్తారా? నన్ను యెందుకు యిలా చేశారు?'

జగదీశ్ అనునయంగా అన్నాడు: 'మనం హైదరాబాదు వెళ్లిపోదాం. పెళ్లి అవగానే చాలా చిక్కులు వస్తాయి. నాన్న చిల్లిగవ్వ యివ్వరు. ఆస్తిఅంతా యే శరణాలయానికో యిచ్చేస్తారు. మనం అప్పుడు బికారుల్లా ...' చలిజ్వరం వచ్చిన దానిలా

మొగలి పొదలు

వణికిపోయింది సుభద్ర: 'ఒద్దు నాకు గుర్తు చేయకండి. ఆ సంగతి నేను భరించలేను', ఆ రోజులు జ్ఞాపకం తెచ్చుకుంటూంటే కుడితిలో పడ్డ మిడతలా విలవిలలాడిపోతోంది అందమైన సుభద్ర మొహం క్షణంలో నీలిమేఘాలు క్రమ్ముకుని నిర్వేదావస్థలో కొట్టుకు పోతోంది అయినా యేదో చైతన్యం కదిలిస్తూ, వూపేస్తూ సుభద్ర అంతరంగంలోంచి బయలుదేరి మెదడు గుండా వ్యాపించి పిచ్చిదాన్ని చేస్తున్నాయి.


'అన్నంలోకి ఏముంది పిన్నీ', సరస్వతి అడిగింది.

'ఏముంటుంది. ఎర్రి అన్నం వండిందుకే హైరాన పడిపోయేను. ఆ జగదీశ్ యివ్వ బట్టి'

'మళ్లి అతన్ని అడిగావా పిన్నీ'

'ఏం, నాకు కడుపులో కాళ్లు పెట్టి పడుకోవడం సుతరామూ యిష్టంలేదు. నాకు అవసరంలేదు యీ పరువూ ప్రతిష్ఠా నా కడుపు మండుతూంటే నేను నోట్లో వేలేసుకుని కూర్చోలేను నాలుగిళ్లు బిక్షం యెత్తి అయినా...!'

'అన్నిమాట లెందుకు పిన్నీ. లేదు లేదు అనే పదం వొకటికి రెండుసార్లు వింటూంటే నాకు చావాలని పిస్తోంది. అనారోగ్యంతో చచ్చిపోతూ వుంటే యీ పాడు బ్రతుకులో ఆ మాటలు నన్ను



చిత్రవధ చేస్తున్నాయి'

సుభద్రకి కోపం రాలేదు జాలితో నిండిపోయింది ఆవిడ మనసంతా. జలజలా రాలిపోతున్న నీళ్లని చటుక్కున తుడుచుకుంది.

'నీకు యింత అభిమానం వుంటుందని అనుకోలేదు నన్ను యేం చేయమంటావు చెప్పు. అలాగే చేస్తాను'

'మనం యెవరి దయా భిక్షలోనూ వుండద్దు పిన్నీ. ఆ జగదీశ్‌ని నువ్వింక కలుసుకోకు. నీకు మనసులో యేదైనా వుంటే చెప్పు. నేను సహాయం చేసేందుకు ప్రయత్నం చేస్తాను.'

సుభద్ర మొహం నవ్వుని పులుముకుంది.

'ఏం రోగిష్ఠి సరస్వతి యేమీ చేయలేదనా పిన్నీ'

'వుహుఁ', సుభద్ర సిగ్గుతో కుదించుకు పోయింది.

'మరి?'

'జగదీశ్‌తో నేను గడిపిన క్షణాలు యెలా మరచిపోను? నేను పాపిష్ఠిదాన్ని ... నా మనసు చపలత్వానికి లొంగిపోయి నట్టేట కలిసిపోయింది. అయినా తప్పదు. నేను అతనితో వుండిపోవాలి. నాకు జీవితంలో యేమేమో ఆశలు లేవు. ఒకటికి రెండుసార్లు తప్పుచేసి నేను కులటని కాకూడదు' సుభద్ర స్వగతంగా అనుకుంది.

'పొన్లే పిన్నీ. యేమీ: అనను నిన్ను నీకెలా నచ్చితే అలాగే చెయ్యి', సరస్వతి అనేసి నిశ్శబ్దంగా తలగడలోకి మొహం దూర్చి పడుకుంది

యెన్నో వుపవాసాలూ, మరెన్నో గడ్డు రోజులూ దొర్లించిన సుభద్ర ఆ రోజుల్ని జీవితంలో మరచిపోలేదు. వున్నట్టుండి కడుపులో గిరగిరా తిరిగే జగదీశ్ ప్రతిబింబాన్ని తను మిథ్యావాదిని చేయలేకపోతోంది,

'సరే మీయిష్టం మీతోనే వుంచుకోండి నన్ను. చాలు నాకీ జీవితం', జగదీశ్ గుండెలమీద వాలిపోయింది సుభద్ర. ఆ తరువాత రెండు మూడు వారాలకే సరస్వతి కాలగర్భంలో కలిసిపోతే జగదీశ్ హైదరాబాదు బయలుదేరాడు సుభద్రతో.

(ఇంకా ఉంది)

ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

సమయస్ఫూర్తి



తమ గొప్ప తనాన్ని తాము చాటుకోవడం కొందరి అలవాటు. ఇది పురుషుల్లో కంటె స్త్రీలలో ఎక్కువగా కానవస్తుంది. ఇద్దరు స్త్రీలు కూర్చుండినప్పుడు జరిగే సంభాషణలలో ఇది చోటు చేసుకోవడం సర్వసాధారణం. అందులోనూ, తమ భర్తల ప్రస్తావన వచ్చినప్పుడు వారి గొప్పతనాన్ని యేదో విధంగా వెల్లడించడమూ, యెదటి స్త్రీల భర్తలను చులకన చెయ్యడమూ జరగడం కద్దు. ఎదట ఉన్నవారు తెలివైన వారయితే, ఆ పద్ధతిలోనే తగిన జవాబు యివ్వవచ్చును.

ఇది మానవుల్లో మాత్రమే కాదు. దేవతల్లో కూడా కానవస్తున్నది.

ఒకప్పుడు లక్ష్మీదేవీ, పార్వతీదేవీ ఒక చోట చేరడం తటస్థించింది. తన భర్త సకలైశ్వర్య సంపన్నుడని, శివుడు దరిద్రుడనీ లక్ష్మీదేవి వాదన. ప్రసంగ వశంగా శివుని ఆక్షేపించాలనే సంకల్పం కలిగి ఆమె పార్వతిని 'ఆ బిచ్చగాడు ఎక్కడకి వెళ్ళాడమ్మా ?' అని ప్రశ్నించింది తన భర్తను ఈ విధంగా యీసడిస్తే పార్వతి ఊరుకుంటుందా ? ఆమెకు తెలివి తేటలు లేవా ? ఆమె నవ్వుతూ, 'బలిచక్రవర్తి గొప్ప యాగం చేస్తున్నాట్ట ! అక్కడికి వెళ్తే సమృద్ధిగా బిచ్చం దొరుకుతుందని వెళ్ళాడు' అని లక్ష్మీదేవి గుండెకు నాటేగా తగిలేటట్లు జవాబిచ్చింది.

విష్ణువు వామనావతారంలో భిక్షకుడైనట్లు పార్వతి ఎత్తిపొడిచిందని తెలుసుకుని లక్ష్మి 'పోనీలే ! ఈ రోజా అతని నాట్యం ఎక్కడ ?' అని మళ్ళీ ఆక్షేపించింది. శివుడు తాండవం చేస్తాడంటూ. పార్వతికూడ 'ఈ రోజా ! ఈ రోజు బృందావనంలో అని అనుకుంటాను' అని నాటిగా సమాధానమిచ్చింది, శ్రీకృష్ణుని రాసక్రీడను తలపునకు తెస్తూ.


ఆ మీద లక్ష్మీదేవి వూరుకోక 'ఆ మృగశిశువు యెక్కడుందమ్మా ?' అని ప్రశ్నించింది, శివుడు చేతిలో ధరించిన జింకపిల్లను జ్ఞాపకం చేస్తూ. దానికి ఉమాదేవి ఊరుకోలేదు మృగం అనే మాట జింకనే కాకుండా జంతువు లన్నిటినీ బోధిస్తుంది కదా ! అందువల్ల పంది అనే అర్థం తీసుకుని 'ఆ వరాహం ఏ బురదగుంటకు పోయిందో నమ్మా !' అని ఎత్తిపొడిచింది విష్ణుదేవుని వరాహావతారాన్ని తలపునకు తెస్తున్నా.

తన ప్రయత్నాలన్నీ వ్యర్థమై పోయాయని లక్ష్మీదేవి మనస్సులోనే అనుకుంటూ ధైర్యంతో చివరి ప్రయత్నంగా 'ఆ ముసిలియెద్దు ఎక్కడా కానరావడం లేదే ?' అని సగర్వంగా — నందీశ్వరుణ్ణి సూచిస్తూ అన్నది. పార్వతీదేవికి ఆపై యెత్తు తెలుసును. 'అది యిక్కడ ఎలా కనబడుతుందమ్మా ? దాన్ని గొల్లవాడు పొద్దున్నే మేతకు తోలుకొని పోయాడు గదా !' అని పలికి పక్కున నవ్వింది. శ్రీకృష్ణుణ్ణి గొల్లవాడుగా చెప్పినట్లు లక్ష్మి గ్రహించి ముఖం చిన్నబుచ్చుకున్నది. పార్వతి తన్నుమించిన ఘటికురాలని అప్పు డామెకు అర్థమయింది.

మనమే మాటకారులమని అనుకోకూడదు. సమయస్ఫూర్తిగా మాటలాడి, తమ్ము ఆక్షేపించేవారిని పల్టీలు కొట్టించే ప్రతిభావంతులు ఎందరో వుండవచ్చును. ఆ విషయాన్ని తెలియజెయ్యడానికే యిలాంటి సంఘటనలను మనవారు కల్పించి వుంటారు.

ఒకర్ని ఎత్తిపొడవడంవల్ల ఏమీ ప్రయోజనం వుండదనీ, దానివల్ల తమకే అవమానం కలగవచ్చుననీ గ్రహించి భద్రంగా ప్రవర్తించాలనే గుణపాఠం దీనివల్ల బోధపడు తున్నది. ●





అజ్ఞాతవాసం నుంచి విముక్తి కలిగించిన మరణ వాఙ్మూలం

రచన 'యు'

స్కాలర్‌షిప్‌ల సహాయంతో చదువుకొని డాక్టర్ డిగ్రీ తీసుకున్నాడొక బీద విద్యార్థి. డిస్టింక్షన్‌లతో డిగ్రీ తీసుకున్న అతనికి సంఘ సేవ అంటే ఎంతో ఆసక్తి. అందుకే పెద్ద పెద్ద వ్యాపార వేత్తలు పెద్ద జీతాలతో యిస్తామన్న ఉద్యోగాల్ని తిరస్కరించి ఒక లక్షాధికారి టీ ఎస్టేట్‌లో కొద్ది జీతానికి ఉద్యోగంలో చేరాడు.

ఆ డాక్టర్ నిరాడంబరంగా జీవిస్తుండేవాడు. ఎస్టేట్ యజమాని భవంతి పక్కనే ఉన్న చిన్న యింట్లో కాలం గడిపేవాడు. జబ్బులు రావడానికీ, క్షుద్ర దేవతలకీ, దెయ్యాలకీ సంబంధం ఉన్న కొండ జాతుల ప్రజల మూఢ నమ్మకాల్ని రూపు మాపడంలో కృతార్థుడైనాడు. అందుకే ఆ ప్రాంతంలో ప్రజలకి అతనంటే ప్రేమాభిమానా లుండేవి.

ఎస్టేట్ యజమానికి దాదాపుగా యాభై యేళ్లు ఉంటాయి. ఆయన భార్య చనిపోయింది యుక్త వయసులో ఉన్న కుమార్తె, ఆయన ఆ భవంతిలో ఉండేవారు. ఎస్టేట్ యజమాని తన ధ్యాస పునర్వివాహం పైకి మళ్లకుండా ఉండేందుకు తన శక్తి యుక్తుల్ని వేటలోనే వినియోగిస్తూ తరచు యింట్లో ఉండేవాడు కాదు. అందువల్ల డాక్టర్ యజమాని కుమార్తెకీ మధ్య ప్రేమ అంకురించడానికి అవకాశం ఏర్పడింది.

* * *

పట్నంలో ఉండే పాణి, పంకజం అనే బీదపిల్లని పెంచి పెద్ద చేశాడు. పంకజం నాట్యగత్తె. ఇరవై అయిదేళ్ల వయసులో, నిండు యవ్వనంతో పరిపూర్ణమైన అవయవ సౌష్టవంతో ఉన్న ఆమె చలాకీగా అందానికి ప్రతిబింబంలా ఉండేదనటంలో అతిశయోక్తి లేదు. డబ్బుమీద ఆశతో పాణి ఆమెను సినిమాలలో నటించమని ఒత్తిడి చేసేవాడు తనని పెంచి పెద్ద చేసిన అతని ఋణాన్ని వేరేవిధంగా తీర్చుకోలేని ఆమె తన అంతరాత్మకి విరుద్ధంగానే సినిమాల్లో ఎక్స్‌ట్రాగా నటిస్తూండేది

ఒకరోజు అడివిలో దృశ్యాల్ని చిత్రీకరించడానికి వచ్చిన చిత్రీకరణ బృందం పంకజాన్ని గుర్రం మీద కూర్చోబెటారు. అంతే ఆ గుర్రం బెదిరి రాకెట్‌లా అడివిలోకి దూసుకుపోయి ఆ బృందం కనుచూపులో లేకుండా కారడవిలోకి పరిగెత్తింది. పంకజం ప్రాణభీతితో గుర్రం మెడని గటిగా కావలించుకొంది. అలా కొంతదూరం వెళ్లిన తర్వాత ఉన్నట్టుండి ఓ పెద్దపులి ఆ గుర్రంమీదికి లంఘించింది. వేటలో ఎస్టేట్ యజమానికి సాయంగా వచ్చిన డాక్టర్ ఆ పెద్దపులిని తుపాకితో కాల్చేశాడు ఆ మరుక్షణం ఆమె క్రిందపడి మూర్ఛపోయింది. ఆమె ప్రాణాన్ని కాపాడిన యజమానికీ, ఆమెకీ మొదటిచూపులోనే ప్రేమ అంకురించింది. అనంతరం అది వారికి వివాహానికి దారి తీసింది.

టీ ఎస్టేట్ యజమాని భార్య అయిన పంకజం ఆ ఎస్టేట్‌లో వారందరితోపాటు డాక్టర్‌తో కూడా చనువుగా, కలుపుగోలుతనంగా వ్యవహరిస్తుండేది. దానితో ఆమెకీ, డాక్టర్‌కీ ఏదో అక్రమ సంబంధం వున్నదన్న అపవాదు అంకురించింది. అయినా ఎస్టేట్ యజమానికానీ, పంకజంకానీ, యజమాని కుమార్తెగానీ, డాక్టర్‌గానీ ఆ పుకార్లని లెక్క చెయ్యలేదు కానీ దుర్మార్గుడైన పాణి మాత్రం పువ్వులబాటలో సాగిపోతున్న ఆమె జీవితంలో అప్పుడప్పుడు ముల్లులా తారసపడి ఆమె గత జీవితాన్ని గురించి భయపెటి డబ్బు గుంజుతూ ఉండేవాడు.

ఒకానొక సందర్భంగా ఓ రాత్రి ఎస్టేట్ యజమాని యింట్లో 'కథకళి' నృత్య ప్రదర్శనం ఏర్పాటయింది మొదటి వరసలో టీ ఎస్టేట్ యజమాని, అతని భార్య పంకజం, కుమార్తె తదితర ముఖ్యులైన ఆహూతులంతా ఆసీనులైనారు. రెండవ వరసలో ఆహూతులలో ఒకరితో కూడా వచ్చిన పాణి సరిగ్గా పంకజానికి వెనకగా కూర్చొన్నాడు. పాణి పక్కనే డాక్టర్ కూర్చున్నాడు పాణి అక్కడ ప్రత్యక్షం అవడం చూసి పంకజం కలవరపడింది. అర్ధరాత్రి తనని గెస్ట్ హవుస్‌లో కలుసుకోమనే సందేశాన్ని పాణికి అందించడానికి అప్పుడప్పుడు ఆమె వెనక్కి తిరగటం ప్రారంభించింది. తరచు ఆమె అలా వెనుదిరిగి చూడటం పాణి పక్కనే కూర్చొన్న

డాకర్ కోసమేనని ఆమె భర్తకి, యజమాని కుమార్తెకి కాకుండా డాకర్‌కి కూడా అనుమానం కలిగించింది. ఫలితంగా యజమాని కుమార్తె ప్రదర్శన ముగియకముందే లేచి తన గదికి వెళ్లిపోయింది. ఎసేట్ యజమాని తన అనుమానాన్ని నివృత్తి చేసుకోడానికి ప్రదర్శన కాగానే డాకర్‌ని ఆ రాత్రికి గెస్ట్ హవుస్‌లోనే ఉండమని బలవంతం చేశాడు. తన భార్యని కూడా జాగ్రత్తగానే కని పెడ్తూ ఉన్నాడు. పనివాళ్ళు మర్నాటి ఉదయం గెస్ట్ హవుస్‌లో రక్తపు మడుగులు ఉండటం చూసి గోల పెటారు. గెస్ట్ హవుస్‌లోనుంచి మెయిన్ గేటు దాకా ఆ తర్వాత రోడ్డుమీద వరకూ రక్తపు మరకలు కనిపించాయి. అయితే చనిపోయిన మనిషి శవంకానీ, గాయపడినఆవ్యక్తి శరీరంకానీ ఆ ప్రాంతంలో ఎక్కడా కన్పించలేదు. పంకజం తన భర్తని వెల్లడించింది
ఎవరో హత్య చేశారని, శవాన్ని ఎత్తుకుపోయారని

పోలీసువారి పరిశోధనలో ఆ రక్తం మానవ రక్తమని తేలింది. ఆ అత్యాచారంలో వాడిన మారణాయుధంగానీ, మరే విధమైన సాక్ష్యాలుకానీ కనిపించలేదు. కనీసం వేలి ముద్రలుగానీ, కాలి . ర్తులుకానీ ఆ ప్రాంతంలో దొరకలేదు. పోలీసు కుక్క ఆ రక్తపు మరకల్ని అనుసరించి కొంతదూరం దారి తీసిందిగానీ ఆ తర్వాత పసిగట లేకపోయింది. శవం అదృశ్యం కావడంవల్ల ఎవరు ఎవర్ని హత్య చేశారన్నది అజ్ఞాతంగానే ఉండిపోయింది. తెలిసిన సమాచారాన్నిబటి చూస్తే యజమాని బలవంతం మీద ఆ రాత్రి గెస్ట్ హవుస్‌లో ఉన్న డాకర్ కూడా అదృశ్యం అయినాడు అని తేలింది. ఎసేట్ యజమాని కుమార్తె వారిద్దర్నీ ఎవరో హత్య చేసి ఉంటారని అన్నది.

సంచలన పూరితమైన ఆ సంఘటన కాలగమనంలో మాసిపోయి ఆ భవనంలో తిరిగి మామూలు ప్రశాంతత నెలకొంది. పంకజం తనకి సినిమా పరిశ్రమమీద ఆసక్తి ఉన్నట్లు కనపడ్తూ ఎక్కువ కాలం యింటిపటున ఉండేదికాదు. అంతే కాకుండా విలువైన నగలతో, ఖరీదైన వస్త్రధారణలో అనుకోకుండా కలసివచ్చిన సంపదవల్ల ఎప్పుడూ ఆనందంగా కనిపించేంది. మళ్లీ ఆమెమీద పుకార్లు బయలుదేరాయి. ఎసేట్ యజమాని కుమార్తె ఈ చిక్కు సమస్యల్ని ఛేదించడానికి రహస్యంగా 'యు' అనే డిటెక్టివ్‌ని నియమించింది.

'యు' తనమీద అనుమానం రాకుండా నీడలా పంకజాన్ని వెంటాడాడు. పంకజం అనేకసార్లు పెడదారి పటించి తన తిరుగుడంతా ఫిలిం పరిశ్రమకి సంబంధించినది కాకపోయినా యోగవ్యాన్ని ఉద్దేశించి కాదని నిరూపించుకోడానికి 'యు'ని పెడత్రోవ పటించేది. విసుగు చెందక వెంటాడిన 'యు' దూరంగావున్న ఓ అడవిలోని బంగళాలో ఎసేట్ యజమాని, అతని భార్య కలిసి ఉండటం కని పెటాడు వాళ్ళు 'యు'కి దొరికిపోయారు.

* * *

టీ ఎసేటు యజమాని కథనం ప్రకారం ఆనాడు తన భార్య అర్ధరాత్రి సమయంలో గెస్ట్ హవుస్‌లోకి ప్రవేశించడం చూశాడు. ఆమెను బలాత్కారంగా ఎత్తుకుపోవడానికి అంతకుముందే ఒకడు ఆ గెస్ట్ హవుస్‌లోకి ప్రవేశించాడు. అతడామెను బలవంతం చేయబోగా ఆమె విరోధించింది. అదే సమయంలో ఎసేటు యజమాని తన కత్తిని అతని మీదకి విసిరాడు. ఇంకెవరో అతన్ని రక్షించడానికి వస్తూన్నందున అతను తన భవనంలోకి పరిగెత్తాడు.

వెంటనే పంకజం అతన్ని అనుసరించింది. హత్యా నేరం తన మీదెక్కడ పడుతుందోనని పారిపోయి తన భార్య చేత తాను హత్య గావింపబడినట్లుగా చెప్పించాడు. తాను ఎక్కడో ఉంటూ తనకి కావలసిన వాటిని తరచుగా తనను కలుసుకొంటున్న భార్య ద్వారా పొందుతున్నాడు.

*　　*　　*

టీ ఎస్టేటు యజమాని భార్య ఎంత డబ్బు అయినాసరే యిచ్చి పాణి పీడని శాశ్వతంగా వదుల్చుకుందామనుకుంది అందుకే పాణిని ఆ రాత్రి గెస్ట్ హవుస్ దగ్గరికి రమ్మంది. కాని ఆమెకి అందులో

అజ్ఞాతవాసం

తన భర్త బలవంతంవల్ల డాక్టర్ ఉన్నాడని తెలీదు కానీ గెస్ట్‌హవుస్ దగ్గర తన కెదురైంది డాక్టర్ కాదు, పాణీ కాదని స్వరాన్నిబట్టి తెలుసుకుంది. అతన్ని నిరోధించింది ఆ వ్యక్తి కత్తిపోటుకి గురైన తర్వాత భర్తతో సహా బంగళాలోకి పరుగెత్తింది తర్వాత తన భర్త అతనిపై కత్తి విసిరినట్లు తెలుసుకుంది. అతడు మరణించాడనుకుని తన భర్తని ఆ ప్రదేశం నుంచి వెళ్ళిపొమ్మని చెప్పి తాను అతని సూచనల ప్రకారం నడుచుకుంది.

పాణిని గురించి ఆరా తీయటానికి 'యు' చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమయినాయి కానీ ఆనాడు అతను ఎవరికైతే తోడుగా వచ్చాడో ఆ పెద్ద మనిషిని కనిపెట్టటంలో 'యు' కృతకృత్యుడైనాడు. పక్షవాతంతో మరణశయ్యపై ఉన్న ఆ క్రైస్తవుని దగ్గరికి క్రిస్టియన్ మత బోధకుడి వేషంలో వెళ్ళి చాకచక్యంగా నిజాన్ని రాబట్టాడు.

టీ ఎస్టేటు యజమాని భార్యగా మారిన పంకజం అతన్ని ఆకర్షించింది ఆమెని ఎలాగైనా పొందాలనే కాంక్షతో పాణికి బాగా డబ్బు ఆశచూపించి అతన్ని సాధనంగా ఉపయోగించుకొని తన కోర్కెను తీర్చుకోవాలని అనుకున్నాడు ప్రదర్శన జరుగుతున్న సమయంలో పంకజం పాణికి రహస్యంగా సంకేతాన్ని అందించడం అతను గమనించాడు ప్రదర్శన కాగానే వాళ్ళిద్దరూ పంకజంకోసం గెస్ట్‌హవుస్ దగ్గర ఎదురుచూస్తూ ఉన్నారు గెస్ట్ హవుస్‌లో ఉన్న డాక్టర్ ఎవరూ గమనించకుండా ఎప్పుడో బయటికి వెళ్ళిపోయాడు కాబట్టి ఆ క్రిస్టియన్ పాణికి బదులు తానే గెస్ట్‌హవుస్‌లోని లైట్లు అన్నీ ఆరేసి గాఢాంధకారం చేశాడు అతని ధ్యాసంతా పంకజంపైనే ఉంది ఆమె లోనికి రాగానే ఆత్రంగా ఆమెవద్దకు వెళ్ళి బలవంతం చేయబోయాడు కానీ ఆమె నిరోధించింది వెంటనే ఎవరో కత్తి విసిరారు వేటలో వేసుకునే మొద్దు కోటు. వేసుకొనిఉండడంవల్ల ఆకత్తి అతన్ని తీవ్రంగా గాయపరచలేదు. కత్తి విసిరిన వ్యక్తి పంకజంతో సహా పారిపోయాడు కానీ వెంటనే ఆ ప్రదేశానికి మరో వ్యక్తి వచ్చాడు. ఆ క్రిస్టియన్ పొరపాటుగా అతన్ని లక్ష్యం చేసుకొని క్రింద ఉన్న కత్తి తీసుకుని అతన్ని ప్రాణం పోయేదాకా పొడిచాడు. తర్వాత ఎదురయ్యే పరిస్థితులకి భయపడి శవాన్ని, కత్తిని ఎవరూ చూడకుండా తన కారులో వేసుకుని వెళ్ళిపోయాడు తర్వాత తాను హత్య చేసింది పాణినే అని తెలుసుకుని చకితుడై ఆ శవాన్ని, కత్తిని గుట్టు చప్పుడుకాకుండా ఎలాగో మట్టుపెట్టి నామరూపాలు లేకుండా చేశాడు. టీ ఎస్టేట్ యజమాని, డాక్టరు యిద్దరూ కనిపించక పోవడంతో ఆ హత్యకి ఆ క్రిస్టియన్ వ్యక్తికి ఉన్న సంబంధం అజ్ఞాతంగానే ఉండిపోయింది అతని పాపానికి శిక్షగా దేవుడు పక్షవాతాన్ని ప్రసాదించాడు. కాబట్టి అతనిజీవితం తప్పులతో కూడినదైనా సుఖాంతంకాలేదు. విషాదాంతమే అయింది అతను 'యు' ఎదుట పొరపాటునే జరిగిందంతా చెప్పి ఆఖరి శ్వాస వదిలాడు తన వద్ద సిద్ధంగా ఉన్న టేప్ రికార్డర్ సాయంతో 'యు' దాన్ని రికార్డు చేశాడు 'యు' సేకరించిన ఈ మరణ వాంగ్మూలం ఎస్టేటు యజమానిని, డాక్టర్‌ని నిర్దోషులుగా తేల్చింది. వాళ్ళు తమ అజ్ఞాతవాసాన్ని ముగించి బయట పడ్డారు. తర్వాత కొన్ని రోజులకి తన కుమార్తెని డాక్టర్ కిచ్చి పెళ్ళి చేశాడు ఎస్టేటు యజమాని తిరిగి ఎప్పటిలా ఎస్టేటులో ఆనందం వెల్లివిరిసింది. రహస్యాన్ని ఛేదించినందుకు 'యు'ని, భర్తమీదగల ప్రేమానురాగాలకి పంకజాన్ని అందరూ మెచ్చుకున్నారు ●

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

యస్. యస్. కె. పి, చిద్విలి

ఆత్మవిశ్వాసం లేనివారికి అభివృద్ధి ఉంటుందా అక్కా ?

ఎలాఉంటుంది తమ్ముడూ—అడుగులోనే హంస పాదన్నట్లు వేసిన ప్రతిముందడుగూ తప్పేమో అని దిగలాక్కుంటే.

బి. కె. డి. డి, రైల్వే కోడూరు

లలిత కళల్లోకల్లా ఏదిగొప్పది పిన్నిగారూ ?

లలితకళలు— దేనికదే గొప్ప— అమ్మాయీ!

జె. యమ్. డబ్ల్యు, కొత్తగూడెం

నేను బ్రహ్మచారిగా ఉండాలని నా అభిప్రాయం కాని ఒక అమ్మాయి రోజుకు ఇరవైనాలుగు గంటలు నావైపు చూస్తూ ఉంటుంది. నన్ను ఏంచెయ్యమంటారు సెల విస్తారా ?

ఆ రెప్పవాల్చక ఇరవైనాలుగు గంటలూ చూసే అమ్మాయి సాధారణ స్త్రీ అయిఉండదు తమ్ముడూ. బ్రహ్మచర్యం ఎప్పుడైనా చేపట వచ్చు—ముందా అమ్మాయి చేయి స్వీకరించు.

పి. యస్. ఆర్, సింద్రీ

కొంతె ప్రశ్నలకి మీరు సరదాగానే సమాధానం చెప్పాలి ఇరిటేట్ అవడం మీలాంటి ప్రాజ్ఞురాలైన జర్నలిస్టుకి తగని పని .. కధర్షి కొడవటిగంటి చిరునామా ?

అయ్యోరామా, ఇరిటేషన్ ముందూ తరవాత మాయింటి ఆడపిల్లలూ పుటారని మా ముత్తాత అంటాడట. అంతేకాదు మాతాతెంత తక్కువ తిన్నాడనుకున్నారు—'తత్వమిసి తత్వమిసి'అని చిలక్కి పారం చెప్తూనే 'పిల్లికెగెరేస్తా'ననేవాట్ట! ఇక మీరడిగిన కధర్షి చిరునామా—కేరాఫ్ చందమామ!

యం. వి. యల్, రాయకుదురు

పొడుగు ఎదగవలెననిన ఏమి చేయవలెను ? దానికి కారణములు ఏమిటి ?

కాళ్లకి బరువు కట్టుకొని ఏద్వారబంధంనుంచో చెట్టునుంచో వేళ్లాడ్డమే! పొట్లకాయకిరాయి కట్టినట్టు—కాళ్లు పొడుగవకుండా ఎలా ఉంటాయి? ఏమంటావు?

జె. యస్. కె, బరంపురం

మనస్సులో సమస్య లుంటాయి. పెన్ను తెరిచి వ్రాయబోతే ఎక్కడివక్కడ మాయం అవుతాయి. రాద్దామంటే ఒక్కటితోచదు. ఇది ఉత్తరాలు వ్రాసినప్పుడే కాదు. పరీక్షల సమయంలోకూడా అవుతూ ఉంటుంది.

ఉత్తరాలు వ్రాసేటప్పుడు ఏం తోచకపోతే పీడా పోయింది ఇక్కడ క్షేమం, అక్కడ క్షేమమూ అంటూ వ్రాసి వూరుకోవచ్చు పరీక్షల సంగతి కొంచెం చూడండి

యస్. యస్. ఆర్, విశాఖపట్నం

మీ జీవితంలో మరువరాని ఘట్టం చెప్తారా ?

చెప్పేస్తున్నాను. నా కసలు రాయడం రానప్పుడు ఓ పేజీ రాయమన్నప్పటి దుస్థితి—మరచిపోవడం జరుగదు!

యస్. పి. ఆర్, జగిత్యాల

శారదాచట్టము ప్రవేశ పెట్టబడి నప్పటికినీ దేశములో అచ్చటచ్చట ఇంకా బాల్య వివాహాలు నిర్భయంగా జరుగుతూ ఉన్నాయి. దీనికి కారణం చట్టలోపమా ? పరిపాలకుల లోపమా ?

చట్ట లోపంకాదు పరిపాలకుల లోపమూ కాదు చూస్తూ వూరుకునే పౌరులతప్పు 'మనకెందుకొచ్చిన గొడవ' అనే తత్వం పోతే తప్పించి సాంఘిక ప్రయోజనం ఆశించి రూపొందించిన చట్టాలు ఫలవంతంగా అమలులోకి రావు

బి. జి. యమ్. కె, వీరవాసరం

తలకుమించిన భారాన్నిమోసి ఊహకందని దాని కాసిస్తే ఫలితం ?

నీటి మూటలవంటి తీరని కోరికలు!

బి. ఆర్. కె, పత్తిపాడు

డబ్బులేకపోతే ఏం ?

'విఖ్యాత గుణంబులెల్ల తృణకల్పము లొక్క ధనంబులేవడిన్' అన్నాడు భర్తృహరి

యమ్. కె. డి, విజయనగరం

ఎందుకో చెప్పలేనుగాని, ఆమె అంటే నాకు ఏహ్యభావం కల్గుతూంది. పలకరిస్తే పలక బుద్ధివేయదు సరికదా కసరి కొట్టాలని పిస్తుంది...

కారణంలేని కలహమూ, కరుణలేక పోవడమూ దుర్జన లక్షణాలన్నారు. ఆలోచించి చూడండి.

కె. ఆర్, హైదరాబాదు

మేం ఇరువురం వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాం ఇంతలో అతనికి బలవంతంమీద వేరొకమ్మాయితో వివాహం జరిగింది. అతనికేమాత్రం ఇష్టంలేదు. నన్ను ఇప్పటికీ వివాహం చేసుకుంటానని బలవంత పెడుతున్నారు. నాకు ఆ అమ్మాయికి అన్యాయం చేయడం ఇష్టంలేదు...

మీరు ఆ అమ్మాయికి కాదు అన్యాయం చేసేది. మీకే చేసుకుంటున్నారు. భార్యఉండగా వేరొకరిని దైవసాన్నిధ్యంలో పెళ్లిచేసుకున్నా అది "ఉంచుకోవడమే" అవుతుంది అయినా మగవాడు బలవంత పెట్టారని పెళ్లి చేసుకోవడమేమిటి? అది మీరు నమ్మడమేమిటి? పసితనం!

ఎమ్. ఎస్. ఆర్, హైదరాబాదు

అసలు కవిత్వం అంటే ఏమిటి అక్కయ్యా ? నాకు కవిత్వం నేర్చుకోవాలని ఉంది.

కవిత్వం నిర్వచించడం కష్టం తమ్ముడూ, గుడ్డి కళా ఖండం అంటూ సైన్సుపత్రిక నిర్వచించింది భాష తనకు తానే పాడుకోవడం కవిత్వం అని కొందరంటే 'ఆకు కప్పలతో సహా ఊహించిన తోటలు అవి' అంటుంది మారియానిమూర్ ఇంతెందుకు "అమ్మడం కష్టం కనుక అతివిలువైనది" అంటారు సినిక్సు! చెప్పు ఇంకా కవిత్వం నేర్చుకోవాలనే ఉందా?

కె. ఎల్. ఆర్, కాకినాడ

డాక్టర్ల దగ్గరికి వెడితే రొంపకి కూడా పెద్ద పేరిచ్చి అదరకొడతారేం ?

అందుకే కదూ "రేపెలాగా చావుతప్పదని ఈ రోజే చంపేవాడు డాకరు" అంది పంచ్‌పత్రిక.

ఎమ్. బి. హెచ్, రాజమండ్రి

ఉత్తరాలు బాగా రాయడం ఎలాగ ?

ఏముందీ, ఎదుట లేనివారితో చేసే సంభాషణే ఉత్తరం అనుకుని రాసేస్తే సరి!

డి డి. ఎల్, సామర్లకోట

హాబీలు సరదాలు ఉండాలంటారే అవి ఏమిటి అక్కయ్యా ?

బ్రతుకు తెరువని చెప్పుకుందుకు సిగ్గుపడేదీ, కష్టపడి చేసేపనే హాబీ చెల్లెలా!

బి. హెచ్. ఆర్. ఆర్, ఖర్గపూరు

నేను చూస్తుండగా ఎందరో ధనవంతులయ్యారు. నాకెందుకు చేతకాడంలేదు. వాళ్లని చూస్తుంటే ఏదోలా ఉంటుంది...

నిజమే బ్రదర్ మనం బొత్తిగా ఐశ్వర్యాన్ని భరించలేం—అవతలివాళ్లది !

వారఫలం

19-7-1968 శుక్రవారం మొదలు 25-7-1968 గురువారం వరకు

మేషం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.

వృషభం : ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. పాటి వారిలో గౌరవం లభిస్తుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

కర్కాటకం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

సింహం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కన్య : వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. వారంమధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అనుకూల వార్తలను వింటారు.

వృశ్చికం : ఫలితం మాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. పాటివారిలో గౌరవం లభిస్తుంది.

ధనుస్సు : మీకు యిష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసి వస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో ప్రత్యక్షంగా సంచలనం పెరుగుతుంది.

స్త్రీలకు కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం : మీకు ముఖ్యముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

కుంభం : మీరు యింతలోగానే ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు శ్రమ మీద ఫలిస్తాయి. బంధువులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం : వృత్తిలో సాటివారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోయే ప్రమాదం ఉంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

—మహేష్

చర్చ

పెరుగుదల పాక్షికంగా ఉండకూడదు

శ్రీ నాగేశ్వరరావుగారు హేమలతగారి వ్యాసంలో భారతస్త్రీగా ఆమె ఆవేదనను అర్థం చేసుకోవటం చేతకాక కేవలం ఆమెను దుయ్యబట్టడమే తమ ధ్యేయంగా భావించినట్లు కనుపిస్తూంది. "సినిమాలలో వస్త్రధారణ గురించి చెప్పాలంటే అంత అసభ్యమేమీ కనుపించటంలేదు. సన్నివేశాలకీ, సంఘటనలకు తగినట్లుగా వస్త్రాలంకరణ చేయటం తప్పుకాదు"— అంటారు శ్రీ నాగేశ్వరరావు. అయితే సన్నివేశానికి తగినంత మాత్రాన హద్దులు మీరి వీలైనంత తక్కువ బట్టల్లో 'స్త్రీ'ని 'పావు' నగ్నంగా చూపి డబ్బు గుంజుకోవాలనుకోవటం న్యాయమేనా? ఒక స్త్రీని ఒక పురుషుడు బలాత్కరించే సన్నివేశం వుంటే అది ఎంతవరకు ప్రజలకు చూపించాలి?— 'ఆ పురుషుడు ఆ స్త్రీని అనుభవించేడు' అన్న అభిప్రాయం కలిగిస్తే చాలు. అంతేగాని ఆమెను వివస్త్రనుచేసి చూపించనక్కరలేదు నా ఉద్దేశ్యం!!

మన నిత్యజీవితానికి విభిన్నంగా సినిమాలో ఏదో చూడాలని ప్రేక్షకుడు ఆశించటంలో తప్పులేదు కాని తెరమీద చూసిన ఆ వూహాలోకం థియేటరు నుంచి బయటకు రాగానే ప్రేక్షకుడి మనసులో నుంచి దూరమవుతుందనుకోవటం అవివేకం. కనీసం ఆ చిత్రంలో తనకు కొత్తనిపించింది (మంచి కావచ్చు చెడుకావచ్చు) కొంతైనా అనుకరించాలని ప్రేక్షకుడు తహతహలాడతాడనేది నిర్వివాదాంశం

శ్రీ నాగేశ్వరరావుగారికి నేటి నిర్మాతలమీద చాలా సానుభూతి వున్నట్లుంది. సినిమా తీసి తన స్వలాభం కోసం సమాజాన్ని కలుషితం చేసేకంటే 'డబ్బే ప్రధానం'గాగల నిర్మాత మరో వ్యాపారంచేస్తే తను చిప్పా, కర్రాచేత బట్టాల్సిన అవసరమూ వుండదు, మన సంస్కృతిని సమూలంగా నాశనం చేయాల్సిన పరిస్థితీ యేర్పడదు. కేవలం ప్రేమ కథలు తీయనంతమాత్రాన నిర్మాతలు చిప్పా, కర్రా చేతబుచ్చుకుంటారని యెక్కడాలేదు. అయితే "దో ఆంఖేఁ బారాహాథ్", 'రంగులరాట్నం' 'పాప కోసం' 'సుడిగుండాలు' ఇవన్నీ ప్రేమకథలేనా?

'మనదేశంలో ఎంతమంది స్త్రీలు నేతచీరలు ధరిస్తున్నారు?'— అన్నది రావుగారి ప్రశ్న నేను లెక్కపెట్టలేదుగాని చాలామంది ధరిస్తున్నారన్నదే నా ఉద్దేశ్యం' మా చుట్టుపట్ల బండార్లంక, పుల్లేటికుర్రు మొదలైన గ్రామాల్లో తయారైన చేనేత చీరలకు ఎంతో గిరాకీవుంది ఎంతోమంది ఈ చేనేత పరిశ్రమద్వారా లక్షాధికారులవటం నే నెరుగుదును. విదేశాలలో కూడా మన దేశంలో తయారైన చేనేత చీరలకుమంచి 'మార్కెట్టు' వుందని పత్రికలలో చదువుతూనే వుంటాం! ఎవరో పట్నంలో తిరిగే పదిమంది కాలేజీ అమ్మాయిల్నిచూసి చేనేత పరిశ్రమేలేదంటే చిత్రమేమరి!!

'మానవులంతా ఒకటే అనే పరిస్థితి వచ్చేసింది' అంటూ కొన్ని దేశాలపేర్లు వ్రాశారు వీరు. ఆ జాబితాలో చైనావారిని, పాకిస్తాన్ వారిని కూడాచేర్చాల్సింది. బహుశా మరచి పోయుంటారు. లేక చైనా వారిని చేరిస్తే మనంకూడా 'ఆవుమాంసం' 'కప్పమాంసం'తినాల్సొస్తుందన్నభయమేమోమరి!!'

'అమెరికావారు, ఫ్రెంచివారు నగ్న దృశ్యాలతో సినిమాలుతీసి, చూసి ఆనందిస్తున్నారు — నిజమే!. మనంకూడా ఒకరిభార్య నడుము మరొకరు పట్టుకుని నృత్యం చేసేదాకా ఎదిగిపోయిననాడు అలాగే తీద్దాం! అలాగేచూద్దాం!! అందాకా ఆగాలిగామరి!!!

'సినిమా సెన్సారుబోర్డులో అనేకమంది స్త్రీలున్నారు. వారు కళ్ళుమూసుకుని కూర్చోలేదు'— నిజమేమరి. సభ్యత తెలిసిన అంతటి స్త్రీలు ఆగద్దె మీదవుండికూడా యిలాంటి చిత్రాలు విడుదలవుతున్నాయేమిటా అనేదే ఆశ్చర్యం! ఈ విషయమై చర్చించేకంటే 5—7—68 సంచికలోని 21వపేజీలోని కార్టూను చూస్తే కొంతకనువిప్పు కలగొచ్చు. సెన్సారు బోర్డులో ఆడవారితోపాటు మగవారు కూడా వున్నారు — అదీ విషయం!!

మనస్సుకు ఒక విధమైన ఏకాగ్రత కలిగించటం కోసం దేవాలయాలు ఏర్పడ్డాయని నేనింతవరకూ అనుకుంటూండేదాన్ని. కాదు, ఆకర్షణకోసమని యిప్పుడే తెలిసింది మనం సినిమాలు చూసి అవలంబించిన అనుకరణలే దేవాలయాలకు ప్రాకి వాటిని కూడా అపవిత్రం చేసాయని నా భావన!

సమాజం మారుతోంది. ఔనౌ! మానవుడు వికాసాన్ని చెందుతూ కోతియుగం దాటి, రాతి యుగంలోంచి రాకెట్టుయుగంలోకి వచ్చాడు అంతవరకూ బాగానే వుంది బట్టల్లేకుండా తిరుగుతూ చెట్టుతొర్రల్లో తలదాచుకునేవాడు ఆనాటి మానవుడు. నాగరికత అభివృద్ధి చెందాక బట్టకట్టడం నేర్చుకున్నాడు. భవనాల్లో బ్రతుకుతున్నాడు. భవనాల్లో బ్రతుకుతూ కూడా మళ్ళీ బట్టలు విప్పేసి తిరుగుతానంటే ఈ మనిషి మళ్ళీ వెనక్కిగాని వెడుతున్నాడా అనే అనుమానం వస్తూంది నాకు.

సాటిస్త్రీగా హేమలతగారి అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను

మానవుడికి కదిలే స్వభావం, పెరిగే స్వభావం వుంది కాని ఆ పెరుగుదల పాక్షికంగా వున్నప్పుడు అది చెడు పెరుగుదల లాంటిదే!

శ్రీమతి శేషగిరి రామారావ్ (పోతవరం)

* * *

సినిమాలలో అసభ్య వస్త్రాలంకరణ గురించి శ్రీమతి కె హేమలతగారు ఎంతో వాపోతూ వ్రాసిన వ్యాసం చాలా సమంజసంగా వుంది అసలు భారతనారి నిండుగా చీర కట్టుకుని చక్కగా తిలకం దిద్దుకుని తలలో దండిగా పువ్వులు తురుముకుంటే ఎంతో ముగ్ధమోహనంగా వుంటుందంటే అతిశయోక్తి కాదు. నిజాని కందులో వున్న సహజ శృంగారం అర్ధనగ్నంగా వస్త్రాలంకరణ చేసుకోడంలో లేదు. ప్రస్తుతం మన సినిమాల్లో స్త్రీలని అందులో నాట్యకత్తెలను ముప్పాతిక నగ్నంగాను, మిగతా కూడా కనీ కనిపించనట్లుంటే గాని సెక్స్ అప్పీలు యింకా బాగా వుండదేమోనన భ్రాంతిలో గాలికి రెపరెపలాడే ఉల్లిపొర దుస్తులు అందులోంచి పొడుచుకుని వచ్చే కృత్రిమమైన ఒంపులూ మొదలైనవి ప్రవేశపెట్టి సినిమాలలో కొన్ని సన్నివేశాలను ఎంతో జుగుప్సాజనకంగా తయారు చేస్తున్నారు యీనాటి నిర్మాతలు, బాక్సాఫీసు సూత్రాల ప్రకారం. యిందుకు కొంత కారణం విదేశీ చిత్రాలు కూడా. ఎందుకంటే విదేశీ చిత్రాల్లో అక్కడక్కడ గుడ్డ పేలికలు తప్ప మిగతా అంతా నగ్నంగానూ, నెత్తిమీద పెద్ద ఉష్ట్రపక్షి యీకల కిరీటం, వెనక కోడిపుంజు తోకలాగా పెట్టుకుని నాట్యం చేస్తే అది ఒకకళ. అది ఆదేశంలో చెల్లితే చెల్లొచ్చు. అటువంటి సన్నివేశాలు చిత్రంయొక్క ప్రాతిపదిక, అదిచ్చే సందేశం ఎంతో సూటిగానూ, సహజంగానూ వుంటాయి చాలా చిత్రాల్లో. కాని మనవాళ్ళు ఫలానా చిత్రంలో కోడి తోక డాన్సుండటం వల్ల ఆ చిత్రం హిట్టయిందని మన చిత్రాల్లో కూడా అవే ప్రవేశపెట్టి చిత్రం విలువను తగ్గిస్తున్నారు. ఇది ఎంతైనా గర్హనీయం. హేమలతగారు అభిప్రాయపడ్డట్లు యీ అసభ్య వస్త్రాలంకరణ వల్లే డబ్బు ఎక్కువగా వస్తుందని నిర్మాతలు అనుకోడం పొరపాటు. ఏదేశపు వాతావరణాన్ని బట్టి ఆదేశంలో చిత్రాలు తియ్యాలి నిర్మాతలు, సెన్సారు బోర్డువారూ యీ విషయంలో తగిన శ్రద్ధ తీసుకుని నైతిక విలువల్ని కాపాడుతారని ప్రార్థన. నారీ లోకానికి యింకొక విజ్ఞప్తి ఏమిటంటే ప్రస్తుతం సినిమాల్ని చూసైతేనేమి, లేక పురుషుల దృష్టిని ఆకర్షించాలనే సహజమైన కోరిక వల్లయితేనేమి యువతులు ఎబ్బెట్టుగా వస్త్రాలంకరణ చేసుకుంటూ తమ సహజ సౌందర్యాన్ని కోల్పోతున్నారు. యీపరిస్థితి ముఖ్యంగా పట్నవాసాల్లో మరీ విపరీతంగా వుంది. యువతులు యీ విషయాన్నిగుర్తించి సహకరిస్తే ప్రజలు బాగు పడతారు మొత్తానికిహేమలతగారి వ్యాసం కనువిప్పుగా వుంది.

డా. వెం. రా. సుబ్బారావు (నిజామాబాదు)

* * *

“సినిమాలలో అసభ్య వస్త్రాలంకరణ” అన్న వ్యాసంప్రస్తుతముఅక్షరాల జరుగుతున్న విషయం.

నిర్మాతలు, దర్శకులు, సెన్సారువారు అసభ్యకరమైన సన్నివేశాలకు, అలంకరణకు స్థానము లేకుండా చూస్తే, మన సాంప్రదాయాలను, స్త్రీజాతిని గౌరవించిన వారు అవుతారు. దానిపై ప్రభుత్వము కూడ కొంత శ్రద్ధ తీసుకోవడం ఎంత అయిన అవసరము.


ఈ వ్యాస రచయిత్రి అయిన కె. హేమలత గారు, ఒక స్త్రీగా, స్త్రీజాతికి చెందుచున్న అవమానాన్ని కనువిప్పు కలిగేటట్లు విశదపరచేరు.

శ్రీమతి జానుశాస్త్రి (రాజమండ్రి)

నటుడు శోభన్ బాబు



శక్తివంచనలేని కృషి



వృత్తిలో ఆసక్తి

విజ్ఞానశాస్త్రంలో పట్టభద్రుడయిన శోభన్ బాబు 'భక్తశబరి' చిత్రంద్వారా ఆంధ్రప్రేక్షకులకు పరిచితుడయ్యాడు. నవనవలాడే ఓ యువకునిరాక మన నిర్మాతలకు నూతనోత్సాహాన్నిచ్చింది. తొలిచిత్రంలోనే పర్వాలేదనిపించుకున్నాడు. దర్శకులు యితగాడ్ని ఒక చక్కటి కథానాయకుడిగా తీర్చిదిద్దడానికి పూనుకున్నారు. శోభన్ ను శ్రీయుతులు దుక్కిపాటి మధుసూదనరావు, త్రివిక్రమరావు డూండీశ్వరరావులు ప్రోత్సహించి అతనిచే వుత్తమోత్తంగా నటింపచేసి ప్రేక్షకావళికి సన్నిహితుడ్ని గావించారు. ఆతర్వాత శ్రీ పుండరీకాక్షయ్య తాను నిర్మించిన 'కృష్ణావతారం'లో నారద భూమికనిచ్చి అతని నటజీవితంలో మహత్తరమయిన మార్పును తీసుకొచ్చారు. శ్రీ డూండీ శోభన్ ను 'గూఢచారి 303'గా ప్రేక్షకుల హృదయాల్లో ముద్రవేయించారు. శ్రీయుతులు దుక్కిపాటి మధుసూదనరావు, త్రివిక్రమరావులు శోభన్ కు మంచి పాత్రలనిచ్చి ప్రజలకు అతని సత్తాను చూపించారు. శోభన్ బాబు యొక్క నటనాశక్తిని పరీక్షించిన పాత్రలు 'పుణ్యవతి', 'ఆడపడుచు' చిత్రాల్లోని. ఆ పాత్రలను బ్రహ్మాండంగా పోషించి వర్తమాన కథానాయకుల్లో అగ్రగామి అనిపించుకున్నాడు. కష్టతరమయిన త్రాగుబోతు పాత్రను 'పుణ్యవతి'లో సహజంగా పోషించి సెభాషనిపించుకున్నాడు.

విద్య, విజ్ఞానం, వివేకం, విచక్షణాజ్ఞానం, వృత్తిలో మమకారం లాంటి వుత్తమ గుణాల్ని సొత్తుగా పొందగల్గిన శోభన్ బాబు క్రమశిక్షణకు కట్టుబడి, తన బాధ్యతను గుర్తించి, తనకిచ్చిన పాత్రను క్షుణ్ణంగా పరిశీలించి, శక్తివంచన లేకుండా నటిస్తూ యిటు దర్శక, నిర్మాతల ఆదరణను అందుకుంటూ, అటు ముక్కోటి ఆంధ్రుల అభిమాన ఆశీర్వాదాలను పొందుతూ దినదిన ప్రవర్ధమానుడవుతున్నాడు.

'మాట అంటే మాటే' అనెడి వుత్తమ సంప్రదాయాన్ని నాల్గుపాదాల పాటిస్తూ, షూటింగుకు మేకప్‌లో ఒకగంట ముందే హాజరవుతూ, అనవసరమయిన పిచ్చాపాటీలలో పాల్గొనక, తనేమో, తన పనేమో

చూసుకుంటూ 'మంచివాడు,' 'మనవాడు' అనిపించుకున్నాడు.


ఆంధ్రుల అభిమాన కథానాయకులయిన శ్రీయుతులు నాగేశ్వరరావు, రామారావులు అనుసరించిన ఉత్తమమార్గాల్లో తాను కూడ పోవడానికి ప్రయత్నిస్తూ, వారి ద్దరి ఛాయాచిత్రాలను తన మనోఫల కంపై చిత్రించుకుని వారికి ఏక లవ్య శిష్యుడిగా గురుభక్తిని ప్రద ర్శిస్తూ, తానుకూడ వుత్తమలక్షణాలు గల్గిన ఉత్కృష్ట కథానాయకుడనిపించు కునేందుకు సర్వవిధాలా ప్రయత్నిస్తున్నాడు.

ఒకసారి శోభన్‌ను తమ చిత్రంలో నియమించుకుంటే, మరోసారి యింకెవ్వరి వద్దకు పోయేందుకు మనసొప్పని రీతిగా యితడు క్రమబద్ధంగా ప్రవర్తిస్తూ, నిర్మాతలకు లాభకారిగా వుంటున్నాడు. ప్రస్తుతం షుమారు డజనుచిత్రాల్లో వైవిధ్యస్వభావాలుగల్గిన పాత్రలను పోషి స్తున్న శ్రీ శోభన్‌బాబు అతిత్వరలోనే ప్రేక్షకులచే అత్యుత్తమ కథానాయకుడు అనిపించుకుంటాడనే ఆశాభావం పొడ సూపుతుంది

— శ్రీనివాస్



వైవిధ్యంగల పాత్రలలో...



'చల్లనినీడ'లో ప్రభాకరరెడ్డి, జమున.

చిత్రసమీక్ష:

చల్లని నీడ

సామర్థ్యంగల సాంకేతిక పరివారం వుంటే — కథలో ఎంత చిన్న 'ట్విస్టు' వున్నా మంచి చలనచిత్రాన్ని తయారు చెయ్యవచ్చునని జనరంజనీవారి 'చల్లని నీడ' రుజువుచేసింది

సుశీల అనే అమ్మాయి గర్భవతి అవు తుంది ఎవరివల్ల అయిందీ ఆమెకు ఆమెగా చెప్పదు! ప్రేక్షకులు చాల రకా లుగా వూహించుకోడానికి బోల్డన్ని సాక్ష్యా ధారాలు కనిపిస్తాయి ఒక అతి మంచి డాక్టరుగారు ఆమెకు ఆశ్రయం ఇస్తాడు. వాళ్లబ్బాయే ఆమె గర్భం ధరించడానికి కారణమని తెలినప్పుడు; (కథలోపం)ఫారిన్ వెళ్లి తిరిగివచ్చిన ఆ అబ్బాయిగా సుశీ లమ్మాయిగా కలుసుకున్నప్పుడూ; ప్రేక్ష కులు వూపిరి పీల్చుకున్నప్పుడగా కథ సుఖాంతంగా ముగుస్తుంది.

కథలో ఈ 'సస్పెన్సు' ప్రేక్షకుల్ని చివరివరకూ కూర్చోబెడుతుంది. దీనికొక హిందీచిత్రం ఆధారంగా వున్నా, ఆంధ్ర త్వాన్ని తీసుకురావడానికి దర్శకుడు చేసిన కృషి చాలా ప్రశంసనీయంగా వుంది.

చిత్రానికి సంగీతం ప్రత్యేకాకర్షణ. తాతినేని చలపతిరావు సంగీత సారథ్యం రస జ్ఞులని బాగా అలరించేట్టుగా వుంది పాటలేకాకుండా నేపథ్య సంగీతం సహితం శ్రవణానందంగా వుంది

ముఖ్యపాత్రలలో హరనాథ్, గుమ్మడి, అంజలీదేవి, రేలంగి, సూర్యాకాంతం, రాజ్ బాబు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి మొద లైన నటీనటులు ప్రతిభావంతంగా నటించి సుశీల పాత్రకి ప్రాణంపోశారు. జమున ఆ పాత్రని బాగా మెప్పించింది. రాజ్‌బాబు పాత్రకి మరికొంత రూపకల్పన చేసివుంటే అది బాగా రక్తి కట్టివుండేది.

రావికొండలరావు మాటలురాసిన ఈ కుటుంబగాథా సస్పెన్సుచిత్రానికి దర్శకుడు తాతినేని రామారావు జనరంజనీవారి మొదటి చిత్రమే జనరంజకంగా వుందిగనక ఇంకా మంచి చిత్రాలకి ఎదురు చూడవచ్చు నిర్మా తలు డా. కె. వి. సుబ్బయ్య, చలపతి రావుల ఉత్సాహాన్ని 'రాయలు'వారు విడుదల చేశారు.

— సికరాజు

సినిమా

పాతవారితో పాటు కొత్తవారికికూడా అవకాశం.

పదరన్ మూవీటోన్ స్టుడియోలో శ్రీ వెంకట్రామ ఫిలింస్‌వారు నిర్మిస్తున్న ద్వితీయచిత్రం యొక్క ప్రారంభోత్సవానికి రాష్ట్రమంత్రి శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహిస్తూ యిలా అన్నారు. 'సినిమా తీయడమంటే యీ రోజులలో యజ్ఞం చేసినంత పని. రోజురోజు ఖర్చులు పెరుగుతున్నందున అంచనాలు పెరుగుతాయి. అందులో దేశభక్తిని ప్రబోధించే చిత్రాలు తీయడం మరీ కష్టం. అది కష్టమైనప్పటికీ మనం నిర్మాతలను ప్రోత్సహించాల్సిందే. సినిమాలు కేవలం వుల్లాసాన్ని మాత్రమే కల్గచెయ్యడంగా పెట్టుకోక, ప్రజలకు గత చరిత్ర, దేశభక్తిని గూర్చికూడ తెలియ చేయాలని మంత్రి అన్నారు. చిత్ర నిర్మాత శ్రీ గబ్బిట వెంకట్రావు స్వాగతం చెబుతూ స్వతంత్రం వచ్చాక దేశంలో జరుగుతున్న అభ్యుదయ కార్యక్రమాలు, వారి ప్రగతికి వస్తున్న అభ్యంతరాలు, జాతీయ సమైక్యత, దేశరక్షణ కార్యక్రమం తమ చిత్రంలో ప్రధానాంశాలనీ, గ్రామీణ వాతావరణం యెక్కువగా వుంటుందని, తారాగణంలో పాతవారితోపాటు నూతన నటులకు కూడ అవకాశం యివ్వదలచామని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామితో మొదటి షాటు మంత్రి కెమెరా క్లిక్ చెయ్యడంతో ప్రారంభోత్సవం జరిగింది. శ్రీయుతులు అడ్డాల నారాయణరావు, కె. ఎస్. ఎస్. మూర్తి, డి. వి. ఎస్. రావు, వి. గంగాధరరావు ప్రభృతి పుర ప్రముఖులు, నటులు హాజరైనారు. సభానంతరం ఎగ్జిక్యూటివ్ నిర్మాత డాక్టర్ ఎస్. ప్రసాదరావు అతిథులకు కృతజ్ఞత తెలియచేసారు.

* * *

వాహిని స్టుడియో 1 వ ఫ్లోర్‌లో హాస్యనటుడు రమణారెడ్డి ఎన్. టి. ఆర్. చెప్తున్న విషయాన్ని సావధానంగా వినడాన్ని చూచి, నేనూ వెళ్ళా అక్కడికి. రామారావు చెప్పిన విషయాన్ని విని ఆశ్చర్య చకితుడయ్యాను. ఆ విడ్డూరాన్ని మీకూ తెలుసుకోవాలని వుంటుందనుకుంటా. ఇంతవరకు మీకు, నాకు, కాదు ... కాదు ... అందరికి రామారావు ప్రఖ్యాత నటుడని మాత్రమే తెలుసు. కానీ ఆయన ప్రముఖ ఆటగాడు. ఆయనకు తెలిసిన ఆటలేమిటో ఆయన ఎక్కడ తర్ఫీదు పొందారో చెప్తా.

లండన్‌లో లాంగ్‌జంప్; పోలెండులో పోలో, డెన్మార్కులో ఊస్కస్త్రో; టోకియోలో హాకీ, సింగపూర్‌లో సింగింగ్ ; స్వీడన్‌లో స్విమ్మింగ్, హాంగ్‌కాంగ్‌లో పింగ్‌పాంగ్ ; ఢిల్లీలో బిళ్ళాకర్రా, కాబూల్‌లో కబాడీలలో ట్రోఫీలు, మెడల్సు సంపాదించారు. అన్నింటినీ బే ఆఫ్ బెంగాల్‌లో పారేసానని రామారావు, రమణారెడ్డితో చెప్తే 'మరి విదేశాలనుండి దొరసానిని తగిలించుకురాలేక పోయావ్' అంటాడు రమణారెడ్డి. 'ఛీ...ఛీ... మన ఆంధ్రా గర్ల్సు కున్న గ్లామర్ వాళ్ళ కెక్కడిది బాబోయ్' అనడంతో రమణారెడ్డికి చటుక్కున ఒక అయిడియా స్ఫురించి కయింది. 'మనకు కావలసినవాళ్ళకు ఒక అందాల చిన్నదుందిరా ... అది అందరిలాంటిది కాదు. మొగవాడంటె పరమ అసహ్యం. దాన్నియెలా యేలుకుంటావో... ఆఁ అన్నట్టు నీకు సంగీతం వొచ్చా...', అన్నాడు రమణారెడ్డి. 'సంగీతమంటూ తెలియదు గాని మన ఘంటసాల మాష్టారులాగో, మాధవపెద్దిలాగో, పి బి. ఎస్. లాగో అయితే పాడేస్తా' నంటారు రామారావు. 'అది చాలురా అబ్బాయి. పద పద' అంటూ రామారావును ఒక పెద్ద బంగళాకు తీసికెళ్తాడు రమణారెడ్డి. ఆ గడుసు పిల్ల యెవరో తెలుసా! మరెవ్వరో కాదు మీ అభిమానతార భారతియే. ఆమె తల్లిదండ్రులు సూర్యకాంతం, రావికొండలరావులు. 'నిన్నే పెళ్ళాడుతా'లోని ఈ హాస్య ఘట్టాన్ని చిరంజీవి బి. వి. శ్రీనివాస్ వేణు ఛాయాగ్రహణ సహాయంతో సహజంగా వుండేలా చిత్రించాడు.

* * *



'మట్టిరికాలు'లో రమాప్రభ.



'నిన్నే పెళ్ళాడుతా'లో రామారావు, భారతి.

షిఫ్ట్ కాగానే సూర్యకాంతం, భారతి ఒక సోఫాలో కూర్చుని యేవో గుస గుసలు ప్రారంభించారు. వాళ్ళ కెదురుగా నేను, విఠలాచార్యా కూర్చున్నాము. 'ఏదేమిటమ్మా... మీరూ మీరూ, సరసాలాడుకుంటున్నారే. మమ్మల్ని వదిలేసి' అని ఒక విట్టు విసిరాడు ఆచార్య. 'విశేషాలేమీ లేవు నాన్నగారూ... ఈ అమ్మాయి (భారతి)కి యేమీ తెలియదట. పాపం... అన్నం తినడం కూడ చేతకాదట. ఇల్లు కట్టుకుంది గదా... పోర్టికో యెలా వుండాలో చెప్తున్నా' నన్నది సూర్యకాంతం.

నాలుగు రోజులు

నాలుగు నిమిషాలు

మేము మాట్లాడుతూ ఉండగానే విజయలలిత వచ్చింది. 'ఏమమ్మా... నీకు 11 గంటలదాకా షాటురాదు; వెళ్ళి కాస్త రెస్టు తీసుకో' అన్నారు విఠలాచార్య. 'అమ్మయ్య' అంది విజయలలిత... 'ఏమిటండీ చాలా అలసినట్టుగా కనిపిస్తున్నారే' అని ప్రశ్నించాను. 'అవునండీ నిన్నటిదాకా జగపతి కాల్ షీటుకు హాజరయి ఇవాళ రోజా పుదయమే వచ్చా. వెంటనే మేకప్ వేసుకుని పుదయం 9 గంటలకంతా సెట్టుకు వచ్చేసా. మరి నామీద జాలివుట్టే విఠలాచార్యగారు రెండు గంటల విశ్రాంతిని ప్రసాదించారు' అంటూ వెళ్ళబోయింది 'హైద్రాబాదు విశేషాలేమిటి?' అని అడిగాను. 'ఏమున్నాయి. నాలుగు రోజులు నాలుగు నిమిషాల్లాగా గడిపేశాం. నాగేశ్వరరావుగారు వుంటే చెప్పాలా... సెట్టంతా ఒకే జోక్సు, విట్సు, నేను వ్యాంప్ వేషాన్ని వేస్తున్నా జగపతిలో' అంటూ ఏర్ కండిషండ్ రూముకు దారి తీసింది విజయలలిత.

* * *

ఫస్టుఫ్లోర్‌నుండి రెండవ ఫ్లోర్‌లోకి అడుగుపెట్టాను. అది అన్నై ఫిలింస్ క్లయిమాక్సు సీక్వెన్సు. జెమినీ గణేష్, ఎ. వి. ఎం. రాజన్, షావుకారు జానకి, వెన్నిరై ఆడై నిర్మల, నాగేష్‌లాంటి ప్రముఖ నటీనటులు ఆ రోజు షూటింగులో పాల్గొన్నారు. ఈ చిత్రానికి 'చక్రం' అని పేరు పెట్టామని దర్శకులు కాశీలింగం వెల్లడించారు. మొన్ననే మద్రాసుకు సమీపాన పది రోజుల ఔట్‌డోర్‌ను చిత్రీకరించామనికూడ వివరించారు.

* * *

ఎ. వి. ఎం. రాజన్ నటించిన తొలి చిత్రం 'నానుం ఒరుపెన్'. అతడు నటించిన వుత్తమచిత్రం 'కర్పూరం'. ఈ చిత్రంలో అతని నటనకు మద్రాసు ఫిలిం ఫ్యాన్సు ఉత్తమనటుడి బహుమానాన్ని అందచేసారు. ఏ పాత్రనయినా అద్భుతంగా పోషించగలనని 'పందియం' చిత్రంద్వారా నిరూపించుకున్నాడు. ఇతడు మంచి స్టేజి నటుడు కూడా. ఇతడు నటిస్తున్న 'పాల్ కుడం' నాటకాన్ని తెలుగు, హిందీభాషల్లో నిర్మించే హక్కులను మన రామానాయుడు కొన్నారు.


* * *

రామానాయుడంటే జ్ఞాపకం వచ్చింది. కొన్ని వారాలక్రితం 'దేశంకోసం' అనేడి ప్రబోధాత్మక చిత్రాన్ని నిర్మించదల్చినట్లు 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' పాఠకులకు తెలియచేసాముగదా! ఇప్పుడు నాయుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. దానికి మారుగా శ్రీ రామారావు నటించే ఒక సమస్యాత్మక సాంఘికాన్ని, బి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వంలో నిర్మించడానికి నిశ్చయించారు. ఈ చిత్రంలో రామారావు



'బాంధవ్యాలు'లో
సావిత్రి, ధూళిపాళ.

పరిచయం:



కూర్పులో నేర్పరి మార్తాండ్.

ఒక చిత్రం పూర్తి కావడానికి కేవలం కథ, తారాగణం, సంగీతం, నృత్యం వుంటే చాలదు. దర్శకుడు తీసిన షాట్లను క్రమంగా కూర్చి, ఒక పద్ధతిలో పేర్చి చిత్రానికి ఒక సమగ్రరూపం తెచ్చే శాఖనే ఎడిటింగుశాఖ అంటారు. ఈ శాఖలో పనిచేసే వ్యక్తికి ఓర్పు, సమయస్ఫూర్తి, నిదానం చాలా అవసరం. వినుగు అన్న పదానికి దూరంగా వుంటేనే యీ బాధ్యత సరైన పంథాలో నిర్వహింపబడుతుంది. మనకున్న కొద్దిమంది ఎడిటర్లలో మార్తాండ్ ఒకరు.

1948 లో బి. ఎ. ఎన్.లో ఎడిటింగ్ అప్రెంటిస్‌గా చేరి, ఆ శాఖలో తర్ఫీదు నంది రాజా— పేద చిత్రాన్ని మొట్టమొదటిసారిగా ఎడిట్ చేసి, నిర్మాత, దర్శకునిచే సెభాషనిపించుకున్న మార్తాండ్‌కు పై మదహరించిన లక్షణాలన్నీ పుట్టుకతోనే వచ్చాయి. అందుకే కర్తవ్య నిర్వహణలో ముందంజ వేస్తూన్న, మార్తాండ్ క్రమశిక్షణాబద్ధుడు, గట్టి పనివాడు అనిపించుకుంటున్నాడు.

1962 లో వివాహితుడయ్యాడు. ముగ్గురు పిల్లలకు తండ్రిగా, తన బాధ్యతలను నెరవేరుస్తూ, 'గృహమే గదా స్వర్గసీమ' అన్న పదానికి సాక్షీభూతుడుగా విలసిల్లే మార్తాండ్ ప్రస్తుతం విజయ, సురేష్ కంబైన్స్ చిత్రాలకు, మాధవి పిక్చర్సుకు ఎడిటరుగా పనిచేస్తున్నాడు.

ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా వుండగలదు ఇదిగాక మరొక జానపదాన్ని సెప్టెంబరులో ప్రారంభించదల్చి, జి విశ్వనాథాన్ని దర్శకుడిగా నియమించానన్నారు నాయుడు. జానపద చిత్రంలో శోభన్‌బాబు, కృష్ణ, రాజశ్రీ, విజయనిర్మల వుంటారనికూడ చెప్పారు జానపదానికి వేణు సంగీత దర్శకుడయితే, సాంఘికానికి మహదేవన్ సంగీతసారధి అన్నారు నాయుడు.

సెట్టుకి దిగివచ్చిన శ్రీశైలం ప్రాజెక్టు

అది 'బంగారు పంజరం' సెట్టు. దర్శకులు శ్రీ బి ఎన్. రెడ్డి దీర్ఘంగా యేదో ఆలోచిస్తూ తన తమ్ముడు శ్రీ కొండారెడ్డితో కెమారాను యే యాంగిల్‌లో వుంచాలో వివరిస్తూ, నాయకుడు శోభన్‌కు యెలా ఆ షాట్‌లో నటించాలోనని చెప్పి చూపించారు. సెట్టులో నన్ను ఆకర్షించినదల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఎక్కడి శ్రీశైలం? యిక్కడికి ఎలా వచ్చింది?.. ఇలా రప్పించిన ఆర్టు డైరెక్టరు ఎ. కె. శేఖర్ కృషి అభినందించదగినది.

బి. ఎన్ రెడ్డిని కలసినప్పుడల్లా పాత విషయాలెన్నో తెలుస్తుంటాయి. మొన్న సెట్టులో ఆయన చెప్పిన విషయాన్ని మీకు తెలియజేస్తాను. 'వందేమాతరం' విడుదలయిన రోజులు. రెడ్డి అప్పుడే కాలేజినుండి చిత్రరంగానికి ప్రవేశించారు. 'వందేమాతరం'కు దర్శకత్వం నిర్వహించారు. విడుదల అయినప్పుడు ఆయన

మచిలీపట్నంకు వెళ్లారట. ఆయనకు చెప్పకుండానే అక్కడ సన్మానసభ యేర్పాటయిందట. ప్రముఖ పత్రికా రచయిత శ్రీ ముట్నూరి కృష్ణారావు బి ఎన్. ను అభినందిస్తూ మాట్లాడారట సభ కాగానే 'అదేమిటి పంతులుగారూ, నన్ను అప్పుడే అలా పొగిడేశారే' అని అడిగారట. 'నిన్ను కాదు నాయనా నేను పొగడింది భవిష్యత్తులో నీవు మంచి చిత్రాలను నిర్మిస్తావనే నమ్మకం నాకు నీపై కల్గింది అందుకే నా మనస్సు అలా నాచే మాట్లాడించింది' అని అన్నారని చెప్తూ ఆ మహానుభావుని ఆశీస్సులే తనచే ఉత్తమ చిత్రాలనునిర్మింపచేసినట్లు చెప్పి ముగించారురెడ్డిగారు.

యూనిట్‌లో ఒకే ఒక తెలుగువ్యక్తి

స్టుడియోనుండి యింటికేసి వస్తుంటే, ప్రసాద్ ఆర్ట్సు అధినేత 'రావయ్యా, మా ఆఫీసుకు' అని పిల్చుకెళ్ళాడు వాళ్ల ఆఫీసులో ఒక్క తెలుగువ్యక్తి మాత్రమే కన్పడ్డాడు. యూనిట్ అంతా తమిళులే. వీళ్ళు నిర్మించే చిత్రానికి 'సత్తెకాలపు సత్తెయ్య' అని పేరు పెట్టారట. టైటిల్ రోల్‌ను చలం ధరిస్తున్నాడు, ఇప్పటికి 12 రీళ్లు తయారయిందట. రాజశ్రీ, శోభన్ నాయకీ, నాయకులయితే ఎస్వరలక్ష్మి, గుమ్మడి, రావికొండలరావు, విజయలలిత యితర ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. కె. బాలచందర్ డైరెక్షన్‌లో షెడ్యూలు ప్రకారం పనిజరిగిపోతున్నది 'చిత్రం యెప్పుడు విడుదలౌతుందో యిప్పట్లో చెప్పలేను అన్నాడు' ప్రసాద్.

మీకు తెలుసా?

హాస్య నటుడు శ్రీ రాజబాబుకు జూలై 2న మగశిశువు జన్మించాడు.

ప్రముఖ హాస్యనటుడు శ్రీ పద్మనాభం షూటింగు ముగించుకొని యే జాముకువచ్చినా, స్నానం చెయ్యకుండా భోంచెయ్యరు

ప్రఖ్యాత నటి శ్రీమతి సూర్యకాంతం కు మాతృభాష తెలుగే అయినా కన్నడంలోకూడ మంచి ప్రవేశంవుంది

కుమారి విజయలలిత రోజుకు 20 గంటలు యేదేని షూటింగుల్లో పాల్గొంటూ వుంటుంది

ఫిలింఫేర్ ఉత్తమ సహాయనటి అవార్డు నందుకున్న శ్రీమతి జమునా రమణారావు బొంబాయిలో జరిగిన ఆ ఫంక్షన్‌కు ఊటినుండి కోయంబత్తూరు కెళ్లి, అక్కడనుండి సరిగ్గా సమయానికి బొంబాయి చేరుకున్నారు

ప్రముఖ క్యారెక్టరు నటుడు శ్రీ ఎస్. వి రంగారావు తమ్ముడయిన శ్రీ జగ్గారావు మాంబళంలో ఒక హోటల్‌కు అధినేతయ్యారు

వర్ధమాన కథానాయిక కుమారి వాణిశ్రీ యిటీవల ఉదారంగు ప్లిమత్ కారుకొన్నది.

పద్మశ్రీ నాగేశ్వరరావు ధరించే అందమయిన కళ్లజోడుయొక్క ఫ్రేంను ఆయనే అలా చేయించుకున్నారు



విజయవాడలో 23—6—68న అలంకార్ థియేటర్‌లో మధుపిక్చర్సువారి 'మంచి కుటుంబం' శతదినోత్సవ సందర్భంలో కుడి నుంచి, నవయుగ పార్ట్‌నర్ శ్రీనివాసరావు, ఆచార్య ఆత్రేయ, నిర్మాత సి. మల్లిఖార్జునరావు, వి. మధుసూధనరావు, అక్కినేని నాగేశ్వరరావు, విజయనిర్మల, గీతాంజలి, ప్లేబాక్ సుశీల, షావుకారు జానకి. (ఫొటో : ఎం. ఎ. మోహనరావు, విజయవాడ)

జనరంజని ఫిలింస్ వారి

చల్లని నీడ



సంగీతం చలపతిరావు
మాటలు. రావికొండలరావు
పాటలు. దాశరథి, నారాయణరెడ్డి
ఛాయ ఎం కె రాజు
కళ గోఖలే కూర్పు కృష్ణస్వామి
నృత్యాలు చిన్ని-సంపత్
మేకప్ జీపీ కుమార్
సహాదర్శకుడు కె వి రావు
స్టిల్స్ భూషణ్
పబ్లిసిటీ డిజైన్స్ స్టూడియో కేతా
ప్రెస్ పబ్లిసిటీ కల్పన ఎంటర్‌ప్రైజస్
ప్రొడక్షన్ కంట్రోలర్ కోటేశ్వరరావు
స్టూడియో వాహినీ

దర్శకత్వం
తాతినేని రామారావు
నిర్మాణం
డా. కె.వి. సుబ్బయ్య-చలపతిరావు

విడుదల ఆంధ్ర-రాయల
రాయలసీమ జయలక్ష్మి తెలంగాణా ఉషా

సినిమా డైరీ

● ఎస్. పి. ఎస్. ఫిలింస్‌కు సంబంధించిన కొన్ని అవుట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణను దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్ విజయగార్డెన్స్‌లో జరిపారు. కాంచన, రామారావు నాయకీ, నాయకులుగా నటించే యీ చిత్రానికి నిర్మాత శ్రీ జగన్నాథరావు "కలిసివచ్చిన అదృష్టం" అని పేరు పెట్టారు.

● ప్రతిమా ఫిలింస్ యిన్‌డోర్ వర్కు విజయస్టుడియోలో శ్రీ ఎస్. డి. లాల్ నిర్దేశకత్వంలో వారంరోజులపాటు జరిగింది. ఈ షెడ్యూలులో ముఖ్యనటుడు శ్రీ రామారావుగాక షీలా, శాంతకుమారి, ధూళిపాళ, రాజనాల పాల్గొన్నారు. ఈ చిత్రంలో టి. వి. రాజు కమ్మని పాటలను విన్పిస్తున్నారు.

● పద్మశ్రీ "వింతకాపురం"లో పద్మనాభంను పరిచయం చేసే సన్నివేశాలను దర్శకులు శ్రీ అబ్బి శారదాస్టూడియో సమీపంలో చిత్రీకరించారు. కాంచన, కృష్ణ ముఖ్యపాత్రలను ధరిస్తున్న యీ చిత్రంలో ప్రభాకరరెడ్డిని సరికొత్త భూమికలో చూడగలరు.

● సుగంధి పిక్చర్స్ "గ్రామదేవతలు" షూటింగు శ్రీ పి. ఎస్. రావ్ దర్శకత్వంలో గోల్డెన్ స్టుడియోలో సత్వరంగా సాగిపోతూంది. ఈ చిత్రంలో రాజసులోచన, జగ్గయ్య నాయకీ, నాయకులు.

● శ్రీ ఎస్. భావనారాయణ నిర్మిస్తున్న జానపద చిత్రంలో శ్రీ టి. ఎల్. కాంతారావు విభిన్న ఆకృతుల్లో కన్పడతారు. రాకుమార్తెలుగా రాజశ్రీ, జయంతి నటిస్తున్న యీ చిత్రంలో శ్రీ ఎ ఎ. రాజా అనే నూతన సంగీతదర్శకుడు పరిచయమవుతున్నాడు.

● ఆఫ్రో—ఏసియాన్ ఫిలింఫెస్టివల్‌లో పాల్గొనవలసిందిగా శ్రీయుతులు రాజకపూర్, కె. ఎ. అబ్బాస్‌లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపబడ్డాయి. తాష్కెంట్‌లో జరిగే యీ చిత్రోత్సవంలో 66 దేశాలు పాల్గొంటాయి.

● ప్రముఖ హిందీ నటుడు సునీల్‌దత్ చక్రవర్తి చిత్ర సంస్థ నిర్మించిన చిత్రం "సుడిగుండాలు"ను బొంబాయిలో చూచి నిర్మాతలను ప్రశంసించి, వారి ధ్యేయాన్ని కొనియాడారు.

● కల్పనాలోక్ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం "సిల్‌కమల్"లో వహీదారహ్మాన్ విభిన్న పాత్రలను ధరించిందని, యీ చిత్రంలో ఆమెచేసిన పాశ్చాత్య, భారతీయ నృత్యాలు ప్రేక్షకుల్ని ఆకర్షిస్తాయని తెలుస్తూంది.

● ప్రపంచంలో అధిక సంఖ్యలో చిత్రాలను నిర్మించిన దేశాల్లో భారతదేశానికి ద్వితీయ స్థానం లభించింది.

● గుజరాత్ రాష్ట్రంలోని బరోడాలో ఆధునాతన పరికరాలతో ఒక స్టూడియోను నిర్మించడానికి కొందరు నిర్మాతలు పూనుకున్నారు.

● బ్రిటిష్ హాస్యనటుడు టోనీహాన్‌కాక్ నిద్రమాత్రలు యెక్కువగా పుచ్చుకోవడంవల్ల సిడ్నీలోని తన స్వగృహంలో మరణించారట.

● ప్రముఖ నిర్మాత, దర్శకుడు శ్రీధర్ తన ప్రిస్టేజ్ పిక్చరయిన "సివందమన్" ఈస్టుమన్ కలర్‌చిత్రంలోని కొన్ని ముఖ్యసన్నివేశాలను విదేశాల్లో చిత్రీకరించదల్చుకొని, జూలైలో ఆయా ప్రదేశాలకు వెళ్లి లొకేషన్ చూడడానికి నిశ్చయించారు.

● చిత్రమహల్ సాంఘిక చిత్రం నాయిక బి సరోజాదేవిపై చిత్రీకరించేపాటను కన్నదాసన్ వ్రాశారు. దానిని పి. సుశీల పాడగా, సంగీతదర్శకుడు ఎం. ఎస్ విశ్వనాథన్ శారదా రికార్డింగ్ థియేటర్లో సౌండు యింజనీరు శ్రీ రంగస్వామిచేత రికార్డు చేయించాడు. యిందులో రవిచందర్ మొదటిసారిగా సరోజాదేవితో నటిస్తున్నాడు. దాదామిరాసీ డైరెక్టు చేస్తున్నారు.

● ప్రసాద్ ప్రొడక్షన్స్ ఈస్టుమన్‌కలర్‌లో నిర్మించిన రాజా—ఔర్—రంక్ షూటింగు పూర్తయింది. ఈ చిత్రానికి కె పి ఆత్మా దర్శకులు. లక్ష్మీకాంత్—ప్యారేలాల్ సంగీత సారథులు. తెలుగులో రాజా—పేదగా మన ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నదే యీ చిత్రం.

● ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ కె. ఎస్ గోపాలకృష్ణన్ తన స్వంత స్టూడియోకు "కర్పగం" అని పేరుపెట్టి నిర్మాణాన్ని ప్రారంభించారు. మరికొన్ని వారాల్లో స్టూడియో నిర్మాణం పూర్తవుతుంది. తాను నిర్మిస్తున్న "ఉయిరా—మానమా" షూటింగును అక్కడే జరుపుతారట.

● తెలుగు "పూలరంగడు"లో సుశీల, మోహన్‌రాజులు పాడినపాటను తమిళంలో ఎల్. ఆర్. ఈశ్వరీ, పి. బి శ్రీనివాస్‌లు పాడారు. ఈ చిత్రాన్ని వీనస్‌సంస్థ ఈస్టుమన్‌కలర్‌లో నిర్మిస్తున్నారు. ముఖ్యపాత్రలను జయలలిత, విజయనిర్మల, గీతాంజలి, ఎం. జి ఆర్. పోషిస్తున్నారు.

● వెన్నిస్‌లో జరుగనున్న అంతర్జాతీయ చిత్రోత్సవంలో ఫిలింస్ డివిజన్ నిర్మించిన "అక్బర్" చిత్రాన్ని ప్రదర్శించడానికి భారతప్రభుత్వం అంగీకరించింది.

● జెమినీసంస్థ నిర్మించిన "తీన్‌బహూరాణియా" కలర్ చిత్రం రాజశ్రీ పిక్చర్స్‌ద్వారా జూన్ 28న బొంబాయిలో విడుదలయింది.



'పోస్టుమెన్ రాజు'లో జయలలిత, షీల.

పిలునిబట్టి విడుదల

ప్రసాద్ ఆర్ట్సు ఆఫీసునుండి నేరుగా మాధవి పిక్చర్స్‌కి వెళ్లాను. నన్ను చూడగానే హాస్యనటుడు కె. వి. చలం లోపలికి తీసికెళ్లి నిర్మాత శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులుకు పరిచయం చేసారు. 'ఏమిటండీ! మీ చిత్రం యెంతవరకు తయారైంది?' అని ప్రశ్నించాను. 'ఈ నెల అంతే జూలై షెడ్యూలు పూర్తయిందంటే సగం అయినట్లే. నవంబరుకు పిక్చర్ రెడీ అవుతుంది. లక్ష్మీ పంపిణీదారులు 'బంగారు గాజులు', 'కుంకుమ భరిణ' చిత్రాలను విడుదల చెయ్యాల్సి వుంది. కాబట్టి వాళ్ల పిలుపునుబట్టి మా చిత్రం విడుదలౌతుంది' అన్నారు. అక్కడే వున్న ఆల్బంపైపుకి నాచూపు మళ్లింది. ఆల్బంను తిరగేసాను. అందులో జగ్గయ్య గెటప్‌నుచూచి నిర్ఘాంతపోయాను. అద్భుతంగా డెవాయిట్‌లా వున్నాడు అలాగే జమున, నాగేశ్వరరావుల కాంబినేషన్ కూడా ముచ్చటగా వుంది. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, జగ్గయ్య, జమున, రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రమాప్రభ, కె. వి. చలం మరియు నాగభూషణం పోషిస్తున్నారు. సంగీతాన్ని పెండ్యాల నాగేశ్వరరావు సమకూర్చుతున్నారు. సంభాషణలు సంది. కొమరాను

వెంకటరత్నం నిర్వహించే ఆహా చిత్రాన్ని కె. ఎస్. ప్రకాశరావు డైరెక్టు చేస్తున్నారు.

'ఇంగ్లీష్—తెలుగు కలగాపులగం'

'నేను అమెరికా రిటర్న్‌డ్' అన్నాడు కె. వి. చలం. 'నాకు యింతవరకు చెప్పలేదే' అన్నాను. 'నిజంగా కాదండీ. మాధవి పిక్చర్‌లో నేను ఆ పాత్రను ధరిస్తున్నాను. ఈ పాత్రను దర్శకులు ప్రకాశరావుగారు రూపొందించిన విధం, ఆ పాత్రను నాచే పోషించే విధానం తప్పక ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొనగలదనుకుంటున్నా. ఇందులో ఇంగ్లీషు—తెలుగు కలగాపులగంగా ఉన్న సంభాషణలు జనాన్ని కడుపుబ్బనవ్విస్తాయి'

* *

మాధవి సంస్థనుండి నాకాళ్ళు పి. ఏ. 'కి దారితీశాయి. బయట వరండాలో జనరల్ మేనేజర్ పి. సుబ్బారావు ఆఫీసు టపాను చదువుతూ, మరొక వ్యక్తితో జూన్‌లో విడుదలయిన చిత్రాలను గురించి ప్రస్తావిస్తూ నన్ను చూచి కుర్చీని



'రాజయోగంలో' గీతాంజలి

చూపించారు. చూ చూలుగ పైజమాలో వుండే సుబ్బారావుకు పంచె కట్టు మరింత శోభను చేకూర్చింది. 'ఏ. వి. సుబ్బారావు గారున్నారా', అని ప్రశ్నించాను. 'లేరండీ, రెండు రోజుల్లో వస్తారు. జావర్ సీతారామన్ కథను తెరకెక్కించే ప్రయత్నాలు చేస్తున్నాం. కె. ప్రత్యగాత్మ డైరెక్టు చేస్తారు' అన్నారు. 'మరి పరిశ్రమలో పలుకుబడి, హోదా, అనుభవం అన్నీ వున్న మీరు చిత్రనిర్మాణానికి పూనుకోలేదా' అని అడిగాను. 'ఎందుకు లేదండీ, త్రివేణి పేరిట తాతినేని రామారావు దర్శకత్వంలో నాగేశ్వరరావు నాయకుడిగ నవంబరులో సారథి స్టుడియోలో షూటింగు ప్రారంభించే యేర్పాట్లు చేస్తున్నా' నన్నారు.

* * *

ప్రసాద్ ఆర్టు పిక్చరుకు సుబ్బారావు చేస్తున్న సేవ అనితర సాధ్యమయినది. పి. ఎ. పి. సంస్థను, సంస్థ అధినేతను అందరూ ప్రశంసించే విధంగా కర్తవ్య నిర్వహణలో సహనాన్ని, క్రమశిక్షణను పాటిస్తూ సంస్థకు గౌరవప్రతిష్ఠల్ని తీసుకొచ్చారనడంలో అతిశయోక్తి లేదు.

నవంబర్‌లోగా చిన్న పెట్టుబడితో చిత్రం ప్రారంభం

పి. ఎ. పి. నుండి విజయభట్‌కు వెడితాను. అధినేతల్లో ఒకరయిన ఏకాంబరేశ్వరరావు సాదరంగా లోనికి దారితీసారు. లోపల విజయభట్ పార్ట్నర్ భట్ కథని తిరగేస్తూ, 'నవంబరులో పెట్టుకు వెళ్ళాలనుకుంటున్నాం' అన్నారు నాతో. 'పద్మరాజు వ్రాసిన కథకు తాతినేని రామారావు రూపకల్పన చేస్తారండీ. ముఖ్యపాత్రను నాగేశ్వరరావు పోషిస్తానని మాట యిచ్చారు. నాయికగా వాణిశ్రీని పెట్టాలనుకుంటున్నాం, సంగీతాన్ని కోదండపాణి అక్టోబరులో ప్రారంభిస్తారు. నవంబరులోగా మరొక స్మాల్‌బడ్జెటు పిక్చరును తీయాలనుకుంటున్నాం' అన్నారు. 'అన్నట్టు మరిచా కస్పడంలో 'అల్లా ఒకింటి కోడలే'ను నిర్మించాం. మీరు చూస్తారా?' అని అడిగారు.

* * *

విజయభట్‌నుండి గోపాలకృష్ణ పిక్చర్స్ కెళ్ళాను. అక్కడ నిర్మాత శ్రీ గోపాలకృష్ణ, దర్శకులు శ్రీ హేమాంబధరరావు యేదో పనిలో నిమగ్నులై వుండి కూడా నన్ను చూచి 'రండి, రండి' అని నిర్మాణ చిత్రం తాలూకు వివరాల్ని వెల్లడించారు. వీరి మొదటి చిత్రం యొక్క ప్రారంభ పూజ జూన్ 21న ప్రసాద్ స్టుడియోలో పూర్ణ శ్రీ కామరాజు స్విచ్ ఆన్ చెయ్యడంతో ప్రారంభమయింది. 21 నుండి 24 వరకు జరిగిన షెడ్యూలులో పద్మశ్రీ రామారావు భూలిపాళ, టి. జి. కమలాదేవి, వేలి

పద్మిని పాల్గొన్నారు. రెండవ షెడ్యూలు జూలైలో జరుగుతుంది. నాయిక జయలలిత ఆగస్టునుండి కాల్‌షీట్లు యిచ్చిందట. ప్రధాన పాత్రలను శ్రీ రామారావు, పద్మనాభం, నాగభూషణం, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రావికొండలరావు, కాకరాల, జయలలిత, టి. జి. కమలాదేవి, రమాప్రభ ధరించే యీ చిత్రం యొక్క మాటలను శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ...

సినిషహా

సంగీతాన్ని శ్రీ టి. వి. రాజు నిర్వహిస్తున్నారు.

* * *

పరిశ్రమలోని అన్ని శాఖల్లో అనుభవజ్ఞుడయిన శ్రీ ఎ. పూర్ణచంద్రరావంటే మీకు తెలుసుననుకుంటా! ఆయన కొత్తేమీ కాదు, గౌరి ప్రొడక్షన్స్ యొక్క నిర్మాణ



'బంగారు సంకెళ్లు'లో జమున.

ప్రహణ బాధ్యతలను సక్రమ పద్ధతిలో నిర్వర్తిస్తూ ఆ సంస్థకు సముచితస్థానాన్ని తెచ్చిపెట్టిన వ్యక్తి. తన అనుభవ సారాన్ని వృధా చెయ్యకుండా నవభారతచిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి జి. విశ్వనాథం నిర్దేశకత్వంలో రాజశ్రీ, కాంతారావు నాయకీ, నాయకులుగా నటిస్తున్న జానపద చిత్రాన్ని గోల్డెన్ స్టుడియోలో శరవేగంగా తయారు చేస్తున్నారు. ఈ చిత్రంలో గుమ్మడి ధరిస్తున్న పాత్ర ఆయన నట జీవితానికి సరికొత్తది. విజయలలిత, రామకృష్ణల శృంగార సన్నివేశాలు మీ హృదయాల్లో చక్కిలిగింతలు పెట్టేస్తాయి. సెప్టెంబరు 6న పూర్ణా పిక్చర్సుద్వారా విడుదల కానున్న యీ చిత్రానికి సత్యం సంగీత దర్శకుడు, వేణు ఛాయాగ్రాహకుడు కృష్ణకిశోర్ సహకారదర్శకుడు.—శ్రీనివాస్.

ఆటలు

వృత్తి, విలాసం, మదరాసు అవకాశం



కొంతకాలం కింద వృత్తి క్రీడాకారులు కొన్ని పోటీలలో పాల్గొనే విషయమయి ఎన్నో పేచీలు ఉండేవి. ఈ పేచీల వల్ల వింబుల్డన్ వంటి పోటీలలో బాగా ఆడేవారిసంఖ్య క్రమంగా తగ్గిపోతూ వచ్చింది. దీనికితోడు వృత్తి క్రీడాకారులకి తక్కువ పోటీలలో నుంచి ఆదాయాలు వస్తూ ఉండేవి. సంవత్సరం పొడుగునా ఆటగాళ్లు ఏదో ఒక పోటీలో పాల్గొనాలంటే ఇబ్బందిగా ఉండేది. అందుచేత ఆడేవారు ఎన్నో రకాల 'ఎత్తులు' వేస్తూ ఉండేవారు. వృత్తి క్రీడాకారులని పోటీలలో పాల్గొననివ్వని చోట్ల నిబంధనలకి అనుకూలంగా ఉండే ఎత్తులు వేస్తూ ఉండేవారు.

ఇప్పుడు ఇది చాలా మట్టుకు అనవసరం. వృత్తి క్రీడాకారులు వింబుల్డన్‌లో స్వేచ్ఛగా ఆడగలుగుతున్నారు.

ఇంతదాకా బాగానే ఉంది. ఆటగాళ్లని అడ్డుపెట్టే నిబంధనలు లేవు. కాని, ఇకమీదట పోటీలలో క్రీడాకారుల సంఖ్య పెరిగిపోతుంది కదా! వీరందరికీ లాంఛనాలు సమర్పించుకోవాలి కదా! ఈ ఖర్చులని భరించే వారెవరు? వాటికి తగినంతగా టిక్కెట్లు అమ్మటం వీలవుతుందా?

ఈ ప్రశ్నల సంగతి అలా ఉంచండి. కొందరు మరొక వివాదాన్ని లేవతీస్తున్నారు. వృత్తి క్రీడాకారులు క్రమం తప్పకుండా ఏడాది పొడుగునా ఆడుతూ ఉంటారుకదా, 'అప్పుడప్పుడు' ఆడే 'విలాస క్రీడాకారులు' వారి ముందు నిలవగలరా, అని వారి ప్రశ్న. నిజం చెప్పాలంటే విలాస క్రీడాకారులు తమ పేరును చక్కగానే నిలబెట్టుకుంటున్నారు.

ఈసారి వింబుల్డన్‌లో పెద్ద పెద్ద వృత్తి క్రీడాకారులెందరో విలాస క్రీడాకారులవద్ద అపజయం పొందారు.

అయితే, 'చివరికి మిగిలిన' వారు మాత్రం వృత్తి క్రీడాకారులేనని అంగీకరించాలి. దీనికి కారణం కొంత 'సీడింగ్'లో లేకపోలేదు. వృత్తి ఆటగాళ్లు తమ వివిధ విజయాలవల్ల మంచిస్థానాలని సంపాదించుకున్నారు. ఏమయితేనేమి, ఇద్దరు ఆస్ట్రేలియన్ వృత్తి క్రీడాకారులు లేవర్, రోషేలు, ఇద్దరు అమెరికన్ విలాసక్రీడాకారులు ఆష్, గ్రెబ్నర్‌లని ఓడించి ఫయినల్స్‌కి వచ్చారు. అంటే, విలాసం ఆటగాళ్లు బాగా యుద్ధంచేశారనేకదా అర్థం! (రోస్‌వాల్ రోషితో ఓడిపోయాడు. న్యూకాంబ్‌ని ఆష్ ఓడించాడు. న్యూకాంబ్ గత సంవత్సరం ఛాంపియన్.)

వచ్చే సంవత్సరం మదరాసులో జరుగబోయే టెన్నిస్ పోటీలో వృత్తి క్రీడాకారులూ, విలాస క్రీడాకారులూ కూడా ఆడవచ్చు. మంచిమంచి ఆటగాళ్లు ఆడుతూఉంటే చూచే అవకాశం దక్షిణాదివారికి కలగపోతున్నదన్నమాట!

[ఈ వ్యాసం వింబుల్డన్ చివరి ఫలితాలు వెలువడకముందు రాసినది.]

— కె. ఎస్. నరసింహన్

పుస్తకాలు

బంధమూ—అనుబంధమూ

(నవల, రచయిత శ్రీ పి. వి కృష్ణమూర్తి ఎమెస్కో పాకెట్‌బుక్ ప్రతులకు ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్. వెల రూ 2—00. పేజీలు 200.)

బంధం సుశీలతో ఏర్పడింది అనుబంధం శ్రీలేఖతో కలిగింది. దయకు ఆలవాలం అయిన దయానిధి కొంత నిర్దయ చూపటంవల్ల నవల విషాదాంతం అయింది.

సుశీలకూ, దయానిధికీ పెళ్ళి జరగవలసింది కాదు. ఆమె చేసిన తప్పు పసివాడి రూపంలో గర్భస్థం కాకపోతే, ఆమె దయానిధి భార్య అయ్యేది కాదు అతనామెను క్షమించ లేకపోయాడు క్షమించమని ఆమె యాచించలేదు. తను చేసిన పని దయకు తగిందికాదనే నమ్మకం అయినా ఉండవచ్చు. దయానిధిని క్షమించమని యాచించటం అర్థం కాదని అయినా అనుకొని వుండవచ్చు. లేదా, తను చేసింది అనుచితం కాదని అయినా అనుకొని వుండవచ్చు! అందుకే స్త్రీ అర్థం కాదంటారు. సుశీల, మరి, స్త్రీ!

శ్రీలేఖ, వేశ్య కూతురే అయినా ఆభిజాత్యం కల నర్తకి! దయానిధిని పూర్తిగా, మనస్ఫూర్తిగా ప్రేమించింది. ప్రేమించిన వ్యక్తికి సర్వాత్మనా సమర్పించుకొంది. కష్టాలు పడింది. పాఠకుల సానుభూతి దోచుకుంది.

దయానిధికి నిజమైన భార్య ఎవరు? తాళి కట్టిన భార్య సుశీల! దాంపత్య బంధం కలిగిన భార్య శ్రీలేఖ శ్రీలేఖ మెళ్ళో మంగళసూత్రం కట్టలేదు దయానిధి. సుశీలతో దాంపత్య జీవితం ఒక్క క్షణం కూడా అనుభవించలే దతను

ఎవరయినా శ్రీలేఖ దయానిధి భార్య అని అంగీకరిస్తారు. అయితే కోర్టు అంగీకరించదు శ్రీలేఖ నటనా సామర్థ్యం ఆర్జించిన డబ్బుకు వారసురాలయింది సుశీల! దీన్ని విధివైపరీత్యం అనకతప్పదు! శ్రీలేఖ పిచ్చి దయిపోయింది.

దయానిధి ఒకవిధంగా పిరికివాడు. తప్పటడుగు వేసిన భార్యను, కాదంటే మేనమామ కూతుర్ను క్షమించ లేకపోయాడు. క్షమిస్తే అతనికి కష్టం లేదు శ్రీలేఖకు మంచిగా నచ్చజెప్పి పెళ్ళి చేసుకో లేకపోయాడు. పోనీ తన జీవితం అంతా విపులంగా చెప్పలేకపోయాడు. పోనీ, శ్రీలేఖ డబ్బు ఆమె పేరిట భద్రం చేయలేకపోయాడు. కనీసం, జాయింట్ ఎకౌంట్ అయినా కాకుండా తన పేరిట దాచుకొన్నాడు. తెలుసుకోకుండా ఆమెను దోచుకొన్నాడు

ఎంత హృదయం అర్పించగలిగిందయినా, ఎంత ఆభిజాత్యం కలది అయినా, స్వభావం వేశ్య స్వభావం కనుక శ్రీలేఖ ప్రవర్తించిన తీరు పాఠకులకు ఊహాత్మకంగాఉంటుంది కానీ, వాస్తవికంగా వుండదు.

రచయిత దాంపత్యం విషయంలో తేడా చెప్పా అనుకొని చేసిన ప్రయత్నం కొంతవరకు కృతకృత్యత కలిగి వున్నా, పూర్తిగా నెరవేరిందనీ, పరిపూర్ణంగా సాధింపబడిందనీ చెప్పే అవకాశం లేదు. శ్రీలేఖ వేశ్యకాక పోయినట్లయితే ప్రతిపాదనలో బలం వుండేది.

దయానిధి మదనపల్లి శానిటోరియంలో ఉన్నప్పుడు శ్రీలేఖ ఒంటరిగా మద్రాసులో ఉన్నప్పుడు చిత్రవిచిత్రమలో వచ్చిన కుటిలమైన మార్పులు, బాలచంద్రన్ ధోరణి, అప్పైన వచ్చిన పరిణామాలూ, కథాగమనంలో పతాకస్థాయి, పాఠకులకు బాధను కలిగిస్తాయి. ఉత్సుకతతో ఊగిపోతారు.

గోపాలరావు వంటి మిత్రులు లోకంలో అరుదు. నవలలలో సహజమే! అంత మంచి మనుష్యులు లోకంలో వుంటే ఎంతమంది సినిమా పిచ్చివాళ్ళు బాగుపడి వుండేవాళ్ళో!

భావన్నారాయణ కారణంగా శ్రీలేఖ శేషజీవితంలో రాబోయి, ఆగిపోయిన మార్పు నవలకు మంచి ముగింపు!

ఈ రచయితకు కవితా ధోరణి వుంది. కొన్ని చక్కని వాక్యాలు సన్నివేశాలు కవితాత్మకంగా ఉన్నాయి కానీ వాస్తవంగా లేవు

నవలలో చెప్పదలచిన, ప్రతిష్ఠింప ప్రయత్నించిన సత్యం సంపూర్ణంగా స్థాపితం కాలేదు గానీ, పాఠకుల ఉత్సాహానికి మేతగా కాలక్షేపంగా చదువుకోవటానికి నవల బాగా వుంటుంది.

—మనోరాణి

అశ్రువాహిని (నవల)

రచన కిషన్ చందర్, ఎం ఏ. అనువాదం: శ్రీ పోలు శేషగిరిరావు. క్రౌన్ అక్టేవో 148 పేజీలు. వెల రు 2—50 మేలు ప్రతి రు ౩—౦౦. ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

'ఈ కోటలో రాత్రిపూట ఎవరూ నిద్రపోరు. ఇక్కడ భూతాలున్నాయని అందరూ చెప్పుకుంటారు—' నౌకరు శంకర్ చెప్పిన ఈ మాటలకి లాలీ భయపడలేదు. జంకలేదు, గొంకలేదు. నిబ్బరంతో రాత్రిళ్ళు అక్కడే పడుకున్నాడు. అక్కడి భూతం గురించి పరిశోధనసాగించాడు, సాధించాడు. పైగా— ఆ భూతంతో స్నేహం కలిపాడు. లాలించాడు, లాలన పొందాడు. ప్రేమించాడు, ప్రేమింపబడ్డాడు. సేవించాడు, సేవను అందుకున్నాడు.

వచ్చిన పని పూర్తి కాకపోయినా, వచ్చిపోయిన శేవంతిని గురించి పరిశోధన సమాప్తికి వచ్చింది. పూరి ముఖం పట్టాడు లాలీ.

'ఆగు, వెళ్ళటానికి వీల్లే' దన్నది (శేవంతి) వెనక్కి తిరిగి.

'ఎందుకు?' అన్నాడు లాలీ.

'నా గర్భంలో నీ బిడ్డ ఉన్నాడు.'

దయ్యంతో మనిషికి సంబంధమా!!—

అవును. ఇదే ఈ కథకు బంధం. కథ కంచి కెళ్ళినా శేవంతి మనల్ని వదలదు.

అమాయికంగా అగపడే పల్లీయుల లోతు మనసుల్ని కళ్ళకి కట్టినట్టు చిత్రించే అద్భుతమయిన నవల ఇది.

చదివినంతసేపూ, మనకి అపరిచితమైన బీదర్‌వాహ్ లోయల్లో విహరిస్తాం. శేవంతి వెంట తెచ్చుకు వచ్చిన సుగంధాల్లో తేలిపోతాం. భయానక వాతావరణంలో సోలిపోతాం. కాని భయంతో పారిపోం, పారిపోలేం.

అదే ఈ నవలలో అనుబంధం!—

—శివకుమారి



పశ్చిమ జర్మనీలోని డాంటే స్టేడియంలో 'చాటన్' గద్దని ఎగరవేశారు దానికి శిక్షణయిచ్చే వ్యక్తి చేతుల పైనుంచాని తన 2 20 మీటర్ల రెక్కలతో యిచ్చిన ప్రదర్శనని వేలాది ప్రజలు చూచారు. ఈ గద్దని 500 డాలర్లకికూడా కొంటూ ఉంటారు.



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

ఓవల్‌టీను లో పుష్టికరమైన మాంసకృత్తులు, విటమినులు, ఫాస్ఫటైడులు, తాజా మీగడపాలు, ఇంకా పక్వమైన బార్లీనుంచి తయారు చేసిన మాల్టు ఉన్నాయి.

నిజానికి ఆరోగ్యం, దారుఢ్యం, శక్తి
పెంపొందాలంటే మీకివే కావాలి



ఓవల్‌టీన్‌లో ఆరోగ్యం, దారుఢ్యం, శక్తి వృద్ధి చేసే ముఖ్య వస్తువులన్నీ చేరి ఉన్నాయి మీరు పాలలో ఓవల్‌టీన్ వేసినపుడు చక్కని రుచిని మించి దానిలో ఆరోగ్యం, దారుఢ్యం, శక్తి గూడా చేర్చుతున్నారు

మధురమైన

ఓవల్‌టీను

తాగండి

ప్రతిరోజు ప్రతిరోజు ప్రతిరోజు



ASP/J1/22/Tel

ఓవల్‌టీన్ ఇండియాలో జగత్‌జిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తయారుచేస్తున్నారు. ఎ. వాన్‌డర్ లిమిటెడ్, లండన్ వారి లైసెన్సు క్రింద. సోల్ డిస్ట్రిబ్యూటర్లు : వోల్టాస్ లిమిటెడ్

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

తలనొప్పా?

పోగొట్టుటకు ఒకే ఒక సారిడన్ చాలును

'రోష్'



అది మిమ్మలిని నవోత్సాహముతో వుంచుతుంది!

అదే సారిడన్ యొక్క ప్రత్యేకత

నొప్పికి మీరు వేసుకోవలసినది సారిడన్ నొప్పిని త్వరలో పోగొట్టుటకు సారిడన్ వలె యితర మార్గాలు వుండవచ్చు. కాని నొప్పితోపాటు కలిగే నరముల ఒత్తిడిని కూడ పోగొట్టి హాయి నవోత్సాహములను కలిగించుటకై ఒక ప్రత్యేక ఫార్ములా ప్రకారము తయారు చేయబడినది ఒక్క సారిడన్ మాత్రమే అందువలన ఒకే ఒక సారిడన్‌తో నొప్పి మటుమాయమై, మీరు సరిగ్గా ఆలోచించ గలుగుతారు. . మీకు పనియందు ఆసక్తి కలుగుతుంది . మీరు మళ్ళీ చిరునవ్వుతో వుండగలుగుతారు! అంతే కాదు, సారిడన్ యిచ్చే నివారణ స్థిరమైనది. సారిడన్‌ను ఎల్లప్పుడు మీ దగ్గర సిద్ధంగా వుంచుకోండి!

సారిడన్ వేసుకోండి

'రోష్'



పంటినొప్పి, ఒంటినొప్పి, బహిష్టునొప్పి, వీటికి కూడ సారిడన్ దివ్యమైనది. పిల్లలకు ¼ నుండి ½ బిళ్లవరకు మాత్రమే చాలును

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు వాల్టాస్ లిమిటెడ్